ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 14-5-41 బుధవారము MADRAS, WEDNESDAY MAY 14, 1941 ★ No. 43

కావలెను

భారతసేనలో చేరుటకు పనివారు వెంటనే కావలయును. తగినవారికి మంచిజీతము యివ్వబడును.

యీ క్రింద తెలిపిన పనులు తెలిసినవారు ప్రత్యేకముగా కావలయును. ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లు, కాంక్రీట్లు, కమ్మరివారు, రాళ్లు పనిచేయువారు, వడ్రంగులు, తాపీపనివారు, పెయింటర్లు, స్క్రూపుజీవులు చేయువారు, అంపకాకీలు, రేకుపనిచేయువారు, సీసపు పనిచేయువారు, బూట్లుచేయువారు, దర్జీలు, స్టీం, గ్యాస్ మరియు ఆయిల్ ఇంజన్ డ్రైవర్లు.

అభ్యర్థులు స్వయముగాగాని లేక పోస్టు ద్వారాగాని మీ దాపునున్న యీ క్రింద తెల్పిన ఆఫీసులకు దరఖాస్తులు పంపుకొనవలెను. సదరు పనులుగాని మరతులు, పద్ధతులుగాని అనంట తెలుపబడును.

అసిస్టెంట్ టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరు, పుదుపేటలైన్సు, మదరాసు.

అసిస్టెంట్ టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరు, బెంగుళూరు.

మీ నల్లని చర్మమును తెలుపు జేసికొనుడు

ఫ్లోరోజోన్ (ముఖమును తెలుపు జేయును) ఆధునిక, శాస్త్రీయమైన అద్భుత పరిశోధన. ప్రతివారు అందమును సంపాదించుకొనవచ్చును. "ఫ్లోరోజోన్" తాత్కాలిక రంగునిచ్చు క్రీం కాదు. స్నో లేక పౌడరు కాదు - నలుపురంగును రూపుమాపి చర్మమునకు శాశ్వతమైన తెలుపురంగును చేకూర్చు శాస్త్రీయమైన ఒజోన్ లోషను. ప్రత్యేకముగా ఒజోన్‌తో కలుపబడిన ఫ్లోరోజోన్ చురుకుగాను, అమోఘముగాను పనిజేయును. అది ముఖమునగల మొటిమలను పోగొట్టి అందము నిచ్చును. ఫ్లోరోజోన్ కొద్దికాలము వాడినచో నల్లని వారుపైతము తెల్లబడుగురు.

ఖరీదు రూ. 3/8-. వి. పి. ఛార్జీలు వేరు.

ఏజంట్లు కావలెను.

FLOROZONE DEPOT,
P. O. Box 875, (I. P.) Bombay.

ది ఫ్లోరో కెమికల్ ఇండస్ట్రీవారి ప్రాడక్టు.

ఎఫర్‌సాల్

బుసబుస పొంగు ఫ్రూట్ సాలిన్
రక్తమును పరిశుభ్రపరచును.
ఆకలిని యెక్కువ చేయును.
శరీరతేజస్సును పుష్కలముగా నుంచును.
అభ్యాసము కానిది.

BENGAL CHEMICAL
Calcutta, - Bombay.

మద్రాసు ఏజంట్లు:—
యస్. దేశాయి గాండర్ & కో,
41, బందరువీధి.

చెవుడు

అద్భుతమైన శ్రోత్రశాస్త్రపరిశోధన

చెవులో రీముకారుట, పోటు, మంట, ధ్వని, దురద, పురుపిటికాయలు, చెవులో గుయిమనుధ్వనిమాట పరిగాపినబడకుండుట జ్వరమువలనగాని, యితరత్రగాని యేర్పడిన చెవుడు మున్నగునవి మా బధిరతహరక తైలమువలన పూర్తిగ నివారణ కాగలవు. గుణము కన్పించనిచో సొమ్ము వాపసు. ఖరీదు రు 2.

ఆరోగ్యసదన్, దుర్గాదేవి వీధి,
బొంబాయి 4

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్
ఆర్డినరీ ఒరిజినల్ టెస్టమెంటరీ అండ్ ఇన్ టెస్టేట్ జూరిస్ డిక్షన్.
ఒ. పి. నెం. 238 ఆఫ్ 1940.

ఇన్ టెస్టేట్‌గా చనిపోయిన గవర్నమెంటు పెన్షనర్ కె. పద్మనాభులునాయుడు, ఆస్తుల విషయములో

పిటీషనర్లు:—(1) కె. రామారావు నాయుడు, (2) కె. లక్ష్మణరావునాయుడు, (3) కె. కృష్ణారావునాయుడు.

1940 సం॥ మార్చి 4-వ తేదీన మద్రాసులో చనిపోయిన కె. పద్మనాభులు నాయుడు ఆస్తికి, రావలసిన బాకీలకు అతని వారసులును, కుమారులు, మనుమడు నగు కె. రామారావు నాయుడు, కె. లక్ష్మణరావు నాయుడు, కె. కృష్ణారావు నాయుడు గార్లు కలెక్టరు ఆఫ్ అక్కిని స్ట్రీటును మంజూరు చేయుటకుగాను శ్రీ చక్రవర్తిగారి మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరునందు, ఒక అప్లికేషను దాఖలుచేయబడినదని యిందుమూలముగా తెలుపడమైనది.

ఆస్తి మొత్తము విలువ రు. 23890-2-4 లని ప్రమాణపూర్వకముగ తెలియచేయబడినది.

1941 సం॥ మే 5-వ తేదీ మద్రాసు. } హెచ్. నీలకంఠన్, పిటీషనుదారుల తరపు అడ్వకేటు.

వసంతకుసుమాకరము
రసాయనము, స్త్రీపేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారంతులము 1-కి రు. 2/-

ఎవరైనా నరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి



ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన హజారీలాల్ చావ్లాగారు పరాక్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7. 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ క్రొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు అసలైన బంగారం కేవలం మా వద్దనే దొరుకుతుంది.

AMERICAN TRADING CO., (A. P. M.) JULLUNDUR CITY.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ది బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు

గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బాంబేమ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
378, చైనాబజారురోడ్, మదరాసు.



రొక్కము బహుమతి రు. 1,550

సిద్ధ వశీకరణ యంత్రము

ప్రేమించిన స్త్రీగాని, పురుషుడుగాని మీపట్ల ఎంత నిర్లక్ష్యభావముతో నుండినను ఈ యంత్రమును ధరించిన మనస్ఫూర్తిగా ప్రేమించును. ఖరీదు బంగారముకేసు రు. 6-8-0 వెండిది రు. 2-12-0, రాగిది రు. 1-15-0. (రు 5/-లకు 3)

లక్ష్మీయంత్రము. ధనము కావలసినవారు దీనిని ధరింపవచ్చును. గ్రహదోషములను తొలగించిఅదృష్టము చేకూర్చును. వ్యాపారమున లాభము, లాటరీలోగెలుపు, శత్రువుల కపజయము, దావాలలోను, పరీక్షలలోను విజయము కలిగించును. ఉద్యోగము ఏర్పాటగును. సంతానము కోరువారు మగవారొకటి, ఆడవారొకటి ధరింపవలెను.

ఖరీదు రాగికేసు రు 1-15-0, (మూడు రు. 5) వెండిది రు. 2-12-0, గోల్డ్ కేసురు. 6-8-0, ప్రతిదానికి పోస్టేజి అదనము. రెండు ఒకేసారి కొనిన పోస్టేజి ఉచితము. గమనింపు:— (1) గుణములేదని బుజువుచేయువారికి రు. 1550 బహుమతి. గుణములేకుండిన డబ్బు వాపసు. (2) ఈ యంత్రములను ధరించుటకు ఎట్టితంతు అవసరములేదు. ఎట్టి కఠినని యమములులేవు. జాబులు ఇంగ్లీషులోవ్రాయుడు.

SHREE SWAMI SATNARAYANA JEOTISH ASHRAM,
(A. P.) HOSHIARPUR N. W. R.

కావలెను

కర్నూలుజిల్లాబోర్డు హైస్కూళ్లయందు కెమిస్ట్రీ ప్యాసుఅయిన యల్. టి. టీచర్లు కావలసియున్నది. నాన్ బ్రాహ్మిన్ క్రిస్టియన్ కమ్యూనిటివారలు వుండవలయును. జీతము రు. 65-5/2-100 దరఖాస్తులు ఈ నెల 20-వ తారీకున గాని దానిలోగాగాని మా ఆఫీసుకు అందవలయును.

జిల్లాబోర్డు ఆఫీసు, కర్నూలు, తేదీ 10-5-41. } (Sd.) పి. లక్ష్మిరెడ్డి, వైసు ప్రెసిడెంటు.

శ్రేష్ఠమైన
కాఫీ, కాఫీపొడరు, టీ & నువ్వులనూనె.
వివరములకు వ్రాయుడు:—
పతి కాఫీవర్క్సు, గుంతకల్

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

సీజన్ డిపాజిట్లు

సం॥కు 3½%

వడ్డీ చొప్పున 3 లగాయతు 4 నెలలకు తీసుకొనబడును.

ఇతర వివరములు
హెడ్ ఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని వ్రాసిన తెలుసుకొనగలరు.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

16-5-41 శుక్రవారం

మొదలు

మాడర్న్ థియేటర్సువారి
గొప్ప పౌరాణిక తమిళటాకీ

అహల్య

AHALYA

పాత్రధారులు:
కె. తవమణి దేవి,
యస్. డి. సుబ్బయ్య, వగైరా.

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు వార్తా ఫిల్ము చూపబడును.

త్వరలో విడుదల! త్వరలో విడుదల!!

ప్రాచీన భారతవీరుల, వీరాంగనల పౌరుష ప్రతాపాలను చవిచూపి
మనలోని వేడి రక్తాన్నుబుక చేసే
వాణీ పిక్చర్సు వారి స్మరణీయ చారిత్రక చిత్రం

చంద్రహాస

బుకింగు వివరాలకు:—

వాణీ పిక్చర్సు
11, ఎడ్వర్డు ఎలియట్సు రోడ్, మైలాపూరు, మదరాసు.



లివరైట్సుకంపెనీ
తెలుకు పుగోదావరి. ట్రిప్లికేన్ మద్రాసు. తిప్పాసులం తిరుచునాపల్లి.

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణమ్ము
టీకాతాత్పర్యసహితవ్యాఖ్య
మందరము.
రచయిత
ఆంధ్రవాల్మీకి శ్రీ వానిలికొలను సుబ్బారావుగారు

బాల కాండ క్రాలికోటైంపు		6-8-0
అయోధ్యకాండ	,,	7-8-0
అరణ్యకాండ	,,	4-0-0
కిష్కింధకాండ	,,	3-8-0
సుందరకాండ	,,	4-0-0
యుద్ధ కాండ	,,	5-0-0
ఉత్తర కాండ	,,	4-0-0

వేంకట్రామ అండ్ కో.,
బుక్‌సెల్లర్సు & పబ్లిషర్సు కాళేశ్వరరావుమార్కెటు-బెజవాడ.

లిస్సన్ బ్రిటిష్ మేక్ రేడియో



కుల్లార్డు వాల్వులును, స్పేర్ పార్టులును, ఫిటక్ చేయబడినది. ఉత్పత్తిదారులచే ప్రతియొక్క సామానుకును ఒక సంవత్సరం వరకు గారంటీ యివ్వబడును. తక్కువ ఖర్చుతో ప్రపంచవ్యవహారములను ఉన్నచోటనే సులభముగ తెలిసికొనవచ్చును.

5 Valves A.C.D.C. Rs.250 బ్రిటిష్ మేక్ 5 Vol. A. C. D. C. రేడియో 18 to 68, 95, 570 మీటర్ వరకు గలది.

రేడియో సంబంధమైన స్పేర్ సామానులును, గ్రామఫోన్ సామానులును టాకీసుగను, చిల్లరగను దొరకును.

వివరములకు వ్రాయుడు:—
ది జె-ఓ-ఫోన్ కంపెనీ,
3/8 బ్రాడ్వే, జి. టి. మద్రాసు.
(ఫోన్: 3727.) మరియు రేడియోమార్టు ట్రంకురోడ్-నెల్లూరులోను దొరకును.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

జన్మ నిగ్రహం

స్త్రీ పురుషులు అమెరికా రబ్బరు తొడుగులు వాడుదు. సుఖజీవ్యములు అంటువు. గర్భంకాదు. సౌఖ్యానికి లోటులేదు. స్త్రీ లకు రు. 1/8/- పురుషులకు 6 పెట్టె రు 2/-
Dr. A. కనకరాజు, చికాకోల్.

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును, సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకుచందిని అత్తరుసీసా రు 0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. (8)

అమ్మకానికి పుస్తకములు

ఆత్మకథ గ్రంథకర్త: మహాత్మాగాంధి వెల రూ 1-12-0 నేటి కాలమునకు యుగపురుషుడుగా పరిగణింప బడుచున్న గాంధీమహాత్ముని యొక్క సమగ్రమైన జీవితచరిత్రఇది. శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు దీనినిసరళమై మృదుమధురమైనశైలిలో ఆంధ్రీకరించి యున్నారు. రెండు సంపుటములు.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

ఆంధ్రదేశ వార్తలు

బాపట్ల

మే 12:—బాపట్లలో శ్రీ భావనారాయణస్వామివారి తిరునాళ్ల తొమ్మిదిరోజుల నుంచి అతివైభవముగ జరుగుచు నిన్న ఆఖరి రోజున రథోత్సవము జరుపబడినది. నిన్న పౌర్ణమినాడు రథోత్సవమునకు మిక్కిలి జనసమ్మర్దముగ నున్నప్పటికి తొందరలు లేక ఉత్సవము సాగిపోయెను. (స్వ. వి.)

గుంటూరు

మే 12:—

గుంటూరుజిల్లా మెడికలు ఆఫీసరుగారు శ్రీయుత మేజరు డబ్ల్యు హోపరు ఐ. యం. యస్ గారు మరియొక ఉద్యోగమునకు వెళ్లుచున్న సందర్భమున నిన్నటి సాయంకాలమున గుంటూరు గవర్నమెంటు ఆస్పత్రి ఉద్యోగ సిబ్బందివారు అల్పాహార విందు సంగిరి. (స్వ. వి.)

మీనవిల్లూరు

మే 12:— పశ్చిమగోదావరిజిల్లా మీనవిల్లూరుగ్రామంలో అమ్మవారి కొలుపుల సందర్భమున జంతుబలియిచ్చుట ఆచారమై యుండెను. కాని శ్రీకోమూరి రామరాయ వర్మగారి ప్రచారముఫలితముగ జంతుబలి ఆపివేయబడెను. 11 వ తేదిని పుష్పసలయలతో అమ్మవారికి పూజచేయబడెను. (జ. వి.)

నారాయణవరం

మే 12:—7-5-41 తేదీ సాయంకాలం సర్కిల్ ఇన్స్పెక్టరును, పోలీసు సబ్ ఇన్స్పెక్టరును "విప్లవయుగము" అను గ్రంథము శ్రీహనుమద్గ్రంథాలయము నందున్నదను భావముతో సబ్ కలెక్టర్ వారి వద్దనుండి వారంటు తీసుకొని సోదాచేయుటకు వచ్చిరి. గ్రామమునసబ్ వూరి పెద్దలయెదుట గ్రంథాలయమును శోధించి సదరు పుస్తకము లేనందున వెడలిపోయిరి.

శ్రీకాకుళం

మే 12:—నిన్న శ్రీకాకుళం టవున్‌లో ఉత్తర విశాఖజిల్లా రోవర్సు సంఘమువారి యాజమాన్యమున శ్రీకాకుళం మ్యునిసిపల్ హైస్కూలులో పౌరు యిండియన్ రోవర్సు చిత్రవస్తుప్రదర్శనము జరిగెను. స్కౌటు పతాకమును మదరాసు ఆస్పిటంటు స్కౌటు కమిషనరు శ్రీయుత రాజారావుగారు ఎగురవేసిరి. సబ్ కలెక్టరుగారు అధ్యక్షత వహించిరి.

కోయిలకుంట్ల

మే 12:—కోయిలకుంట్ల గ్రామంలో 11-5-41 వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు బోర్డు హైస్కూలులోని శ్రీగాంధీహాలులో రాజశ్రీ శింగారెడ్డి పెద్దతిమ్మారెడ్డిగారి అధ్యక్షతక్రింద శ్రీ గౌతమబుద్ధుని జన్మదినోత్సవం జరుపబడెను. ఆసభలో రాజశ్రీ బోర్డు హైస్కూలు హెడ్‌మాష్టరుగారైన ఎ. వరదను బి. ఎ. ఎల్. టి గారు గౌతమబుద్ధుని జీవిత చరిత్రను సంగ్రహముగా తెలిపిరి. (స్వ. వి.)

పొన్నూరు

మే 12:-భావనారాయణ స్వామివారి వుత్సవములు జయప్రదంగా జరిగినవి. నిన్నటి రోజు రథోత్సవంతో ఆఖరు.

పొన్నూరు పంచాయితీబోర్డు వారు వూరంతటా పంపులుదింపించి నీటి యిబ్బంది లేకుండా జేశారు. పెద్దవారు జాగ్రత్తగా అంతటా తిరిగి పనిచేస్తున్నారు.

దేవాలయం మేనేజరుగారు హరికథలు, సంగీత సభలు, భరతనాట్యం మున్నగువినోదాలను రోజు కొక్కటిగా ఏర్పాటు జేశారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

మే 11:— తాడేపల్లిగ్రామ పంచాయతీ బోర్డువారు ఆలపాటి లక్ష్మన్నగారు అధ్యక్షులుగాను, గన్నమనేని మాణిక్యంగారు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకోబడిరి.

* * *

నిన్న బాదంపూడిగ్రామంలో దేవాలయంలోని శత్రుకోపము దొంగిలించుకుపోయారు. (స్వ. వి.)

ధర్మవరము

మే 12:—హిందూపుర వాస్తవ్యులైన శ్రీ పి. హెచ్. జగదీశచంద్రరాయల వారు సుమారు బదుసెలలనుండి అనంతపుర జిల్లాలో మండలములలో గ్రామాభ్యుదయప్రచారము సల్పుచు హరపనహళ్లి హడగలి, హరిహరము, డావనగిరి తాలూకాలందు (మైసూరు రాష్ట్రము) గ్రామసౌభాగ్యమును గూర్చి యుపన్యసించి మున్న బళ్లారిహరిజనవాడలో హరిజనోద్ధరణమును గూర్చి యుపన్యసించి అనంతపురమునుండి నిన్న నిచటికి వచ్చి యీదినము పెనుగొండమార్గమున హిందూపురము వెళ్లిరి. (స్వ. వి.)

తూ॥ గో॥ జిల్లాలో సత్యాగ్రహము

జిల్లాకాంగ్రెసు ఏజెంటు నివేదిక

ఆంధ్రజిల్లాల సత్యాగ్రహ వార్తలు

కాకినాడ, మే12:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుని కి తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘపు ఏజంటు కె. దయానందరాజుగారు 29-11-40 తే నుండి 5-5-41 తే జరిగిన సత్యాగ్రహ విషయములను తెలియబరచుచు అందులు నిరంగరుల నుదహరించిరి.

గాంధీగారు అంగీకరించిన 417 పేర్లలో 243 సత్యాగ్రహముచేసిరి. వారిలో 126 మంది డిఫెన్సు రూల్సుక్రింద కారాగార శిక్ష పొందిరి. ఒకరు రిమెండులో నుండిరి. ఒకసారి సత్యాగ్రహముచేసిన తర్వాత జిల్లాలో చురుకుగా పనిచేయుచున్నవారు 118 మంది. రోజున కొక్క గ్రామము చొప్పున ప్రతి తాలూకాలో 15 రోజులు సత్యాగ్రహులు ప్రచారముచేయు కార్యక్రమ మేర్పరుపబడెను. ఆవిధముగా రామచంద్రపురం, అమలాపురం తాలూకాలు పూర్తియైనవి. 6-5-41 నుండి కొత్తపేటలో ప్రచారముప్రారంభమయ్యెను.

జిల్లాగ్రామాల మొత్తం సూ 23118. పర్యటనముచేయుచుండిన సత్యాగ్రహులు తిరిగిన గ్రామముల సంఖ్య 663. సత్యాగ్రహం చేసినవారిలో 1 మహమ్మదీయుడు, 4 హరిజనులు, 2 స్త్రీలు, 2 క్రైస్తవులు. 6-5-41 జైలులోనుండిన వారిసంఖ్య 88. నిర్మాణ కార్యములలోనున్న సత్యాగ్రహులు 114. స్థానికసంస్థల సభ్యులు సత్యాగ్రహమునకు తయారై నిలుపబడినవారు 18.

కొత్తపేట తాలూకాలో అరెస్టులు

రాజవరం, మే 12:—

కొత్తపేట తాలూకాలో ప్రచారము సాగించుచున్న సత్యాగ్రహులు 1. తోలేటి వెంకట, కైలాసరావుగారు, 2. పొత్తూరి నరసింహరాజుగారు, 3. ఆకేళ్ల సూర్యనారాయణగారు, 4. వుండ్రు సుబ్బారావుగారు, 5. సంక్రాంతి వెంకటసుబ్బారావుగారు, 6. గోవిందరాజుల జగన్నాథంగార్లు. గోపాలపురం గ్రామంలో గతరాత్రి 11 గం. లకు అరెస్టుచేయబడి ఆత్రేయపురం ట్రేషనకు తీసుకొనిరాబడిరి. వీరిమీద డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆర్డరుక్రింద కేసుపెట్టబడునని తెలియుచున్నది. 6-5-41 తేదీ లగాయితు వీరు ఈ తాలూకాలో ప్రచారము ప్రారంభించినారు. (స్వ. వి.)

అమలాపురం తాలూకా

మోదేపల్లి, మే 13:—

6 వ తేదీ అమలాపురం సబ్ జైలునుండి విడుదల కాబడిన రామచంద్రపురం తాలూకా సోమేశ్వరము కాపురస్థులు శ్రీ నాగదేవర వెంకట్రావుగారు 11-5-41 వ తేదీని తిరిగి పుల్లేటిపర్రు గ్రామమందు సత్యాగ్రహముచేయగా అరెస్టు కాబడలేదు. 26-3-1941 తేదీన సత్యాగ్రహము చేసిన రాజమండ్రి కాపురస్థులు గ్రంథి నరసింహముగారున్ను, నాగదేవర వెంకట్రావుగారున్ను రామచంద్రపురం, అమలాపురం తాలూకాలు ప్రచారము ముగించి రాజోలు తాలూకాలో ప్రచారము చేయుచున్నారు. (జ. వి.)

విశాఖపట్నంజిల్లా

ఎలమంచిలి సత్యాగ్రహికి శిక్ష

ఎలమంచిలి, మే 13:—

ఈనెల 10 తేదీని దిమిల గ్రామములో సత్యాగ్రహముచేయగా అరెస్టు గావింపబడిన శ్రీ మిస్సల వీరవెంకటసత్యనారాయణగారు నిన్నటిదినము నర్సీపట్నం సబ్‌కలెక్టరుగారి వద్దకు తీసికొని రాబడిరి. సత్యాగ్రహికి 6 నెలలు కఠినశిక్షయు 100 లు జరిమానా, అది చెల్లింపనిచో మరి 3 నెలలు కఠినశిక్ష విధింపబడెను. బి. క్లాసు యివ్వబడినది. నిన్న సాయంత్రం బళ్లారి అల్లిపూరు జయిలునకు తీసికొని వెళ్లిరి. (స్వ. వి.)

చోడవరం సత్యాగ్రహి విడుదల

చోడవరం, మే 12: —

చోడవరం పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కోలమూడి వెంకటసుబ్బయ్య చౌదరిగారు తమశిక్షాకాలమును రాజమండ్రి జైయిలులో గడిపి, విడుదలయై నేటిదినం ఇచటికి వచ్చి చేరిరి.

గుంటూరుజిల్లా

బాపట్లతాలూకాలో ప్రచారము

బాపట్ల, మే 13:—

గుంటూరు కాపురస్థులు శ్రీ మతి మునగపాటి రామపున్నమ్మగారు ఈతాలూకాలో 15 దినములనుండి ప్రచారము సలుపుచున్నారు.

కొల్లమినాడు బాపట్లలో జరిగిన శ్రీభావనారాయణస్వామివారి రథోత్సవ సందర్భమున శ్రీసత్యాగ్రహిఅయిన శ్రీమతి మునగపాటి రామపున్నమ్మగారు ఈ తాలూకా సత్యాగ్రహులు శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు, శ్రీ స్థానం పార్థసారథిగారు, శ్రీ వక్కలగడ్డ సత్యనారాయణగారు, శ్రీ మల్లాది గోపీనాథశాస్త్రిగారు, శ్రీ నాళం రామచంద్రరావుగారు, శ్రీ చెరువు సుబ్బారావుగారు, జనాబ్ షేక్ నబీసాహెబ్‌గార్లతో "యుద్ధ ప్రతికూల ప్రచారము" చేసిరి. (స్వ. వి.)

కడప జిల్లా

కడప, మే 13:—

చెన్నూరులో అరెస్టుచేయబడిన సత్యాగ్రహులు శ్రీ వై. అదినారాయణరెడ్డి బి. ఎ. వై. ఈశ్వరరెడ్డి బి. ఎ. పి. ఆర్. సంజీవరెడ్డి, యం. సుబ్బారెడ్డి, జె. జయరామప్ప, జి. తిరుపాలశెట్టిగార్లు ఈ దినము కడప సబుడివిజనల్ మేజస్ట్రేటుగారియెదుట హాజరుపరుపబడిరి. మాజిస్ట్రేటుగారు మరివారము రోజులు రిమాండు పొడిగించిరి. సత్యాగ్రహులెల్లరిని మరల కమలాపురము సబుజైలునకు తీసుకొని పోయిరి.

శ్రీ పి. రామచంద్రరావు పులివెందుల తాలూకా కోరసుంట్లపల్లెలో 12-5-41 ఉదయం 8-30 గంటలకు సత్యాగ్రహం చేసిరి.

శ్రీ కేతు వెంకటరెడ్డిగారు, రంగశాయిపురం రాష్ట్రకాంగ్రెసు సంఘసభ్యులు కడప గవర్నమెంటు ఆస్పత్రిలో చికిత్సపొందుచున్నారు. దేహస్థితి బాగానేయున్నది. గాని వారికి ప్రస్తుతము ఆహారము పాలుమాత్రే యిస్తున్నారు. (స్వ. వి.)

పశ్చిమగోదావరిజిల్లా

భీమవరం సత్యాగ్రహి విడుదల

మే 13:—

జనవరి 22 వ తేదీన వీరవాసరంలో సత్యాగ్రహంచేయగా అరెస్టుకాబడి శిక్షవిధించబడిన శ్రీ నల్లపరాజు తిరుపతిరాజుగారు, రాయనెల్లూరు సెంట్రల్ జైలునుండి యీనెల 10 వ తేదీన వారి శిక్షానంతరం విడుదలైనారు. (స్వ. వి.)

సత్యాగ్రహి విడుదల

తాడేపల్లి గూడెం, మే 12:—

ఫిబ్రవరి నెలలో పెంటపాడులో సత్యాగ్రహం చేయగా 4 మాసాల శిక్షకు 400 లు జరిమానా, (బి) క్లాసు పొందిన పసల సత్యనారాయణగారు గత వారాంతంలో విడుదలై వచ్చారు. శిక్షాకాలమధ్యలో వీరిని 'ఏ' క్లాసుకు ఇనటి సబుజైలులోనే మార్చిరి. (స్వ. వి.)

హరి దక్షిణామూర్తిగారి అరెస్టు

తాడేపల్లి గూడెం, మే 10:—పాలకొల్లు వాస్తవ్యులగు హరిదక్షిణామూర్తిగారు పెనుగొండవద్ద అనుమానింపబడగా వారిచేతి సంచీ స్పెనలుబ్రాంచి పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు సోదాచూడగా అందులో సైక్లోస్టయిలు తీసిన కమ్యూనిష్టు పార్టీవారి కరపత్రాలు యుద్ధ ప్రతికూలోద్యమమునకు సంబంధించిన వుండుటచే దక్షిణామూర్తిగారు నిన్న 39(6) రూలు ఇండియా రక్షణచట్టంక్రింద అరెస్టయినారు. (స్వ. వి.)

చింతలపాటి వెంకటరాజుగారి కేసు

తాడేపల్లి గూడెం, మే 13:—నేడిచట సబుడివిజనలు మేజస్ట్రేటు దర్భా సుబ్బరాయ శాస్త్రిగారు ఆఫీసులో ఇండియా రక్షణచట్టంక్రింద అరెస్టయిన చింతలపాటి వెంకటరాజుగారి కేసు విచారణకు మే 22 వీరవాసరంకు వాయిదావేశారు.

వెంకటరాజుగారి కొక అరెస్టుకాని సత్యాగ్రహి. కమ్యునిష్టు కరపత్రాలు వారికి లభించ వాటిపై వీరు మరికొన్ని యుద్ధ వ్యతిరేక ప్రచారపదాలు వ్రాశారట స్వదస్తూరి సంతకాలతో. (స్వ. వి.)

బెజవాడ ప్రజామండలివారి ప్రచారము

గోపాలశాస్త్రిగారి ప్రకటన

బెజవాడ, మే 10:—

శ్రీ అ. గోపాలశాస్త్రిగారి క్రిందిప్రకటన గావించుచున్నారు:—

3-4-31 తేదీన బెజవాడ అన్నాజీ పార్కులో జరిగిన ప్రజామండలివారిసభలో "ప్రజామండలివారు తమ ప్రచారము మానుకొనెదమన్నారు. అని నేను చెప్పగా శ్రీ వైద్యరాజు దంటు సుబ్బావధానిగారు వారు నిజముగా సంధికోరి మీతో చెప్పిరేని తమ గ్రంథములు" కవికంఠోక్తి, ధర్మధ్వజము, ప్రచారము చేయుటకాని తిరిగి ముద్రించుటకాని తమ కిష్టములేదని చెప్పిరి. "అని చెప్పితిని."

కాని ఆమాటలు అట్టే ప్రచురింపక వితేరిని శ్రీ అవధానిగారు తమ గ్రంథములను నశింపజేయుట కొప్పుకొన్నారనియు, ఆ సంగతి వారమునసములలోపల వ్రాయియిస్తరనియు నేను చెప్పినట్లుగా పత్రికలలో ప్రకటించినారు. ఇది పొరపాటు.

ప్రజామండలిలో ముఖ్యులగు శ్రీ అన్నవరపు సుబ్బరాయపుస్తగారి కోరికపై నేనీ ప్రస్తావ గావించుకొన్నాను. కాని వారు నాతో జెప్పినమాటలో నిలువనంగున ఇందులో నా ప్రస్తావ మానుకొన్నాను.

ముదునూరులో కూలీలవిందు

వర్గవివక్షత పాటింపక 270 మంది పాల్గొనుట

కులభేదాలను పాటింపకూడదను తీర్మానం

ముదునూరు, మే 12:—

కృష్ణాజిల్లా ముదునూరు గ్రామంలో వయోజన విద్యాలయాన్ని నిర్వహించుచున్న శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు కార్మికులలో ఐకమత్యం వృద్ధిచేయుటకై తీవ్రమనస్కృషి సలుపుచున్నారు. వీరు 11 వ తేది రాత్రి ముదునూరుగ్రామంలో కార్మికులకు ఒకపెద్ద విందుజరిపిరి. నామమాత్రంగ విందుకు ఒకణా టిక్కెట్టు పెట్టబడెను. ముదునూరుగ్రామపు కూలీలే గాక చుట్టుప్రక్కలనున్న గ్రామములనుండి పెక్కుమంది కార్మికులు వచ్చి అణాటిక్కెటుకొని విందునందుపాల్గొనిరి. 230 మంది పురుషులు 40 మంది స్త్రీలు విందులో పాల్గొనిరి.

కోనాడ సూర్యప్రకాశరావుగారు (కృష్ణాజిల్లా వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులు) జి. బాపనయ్యగారు, డి. తాతయ్యగారు (కార్యదర్శులు) అన్నే అంజయ్యగారు (ముదునూరు విద్యాలయ ఆర్గనైజరు) చెరుకూరు నాగభూషణమ్మగారు (తెనాలి మహిళాసంఘాధ్యక్షురాలు) మొదలైనవారు యీ విందులో పాల్గొన్నారు. వర్గమతకుల భేదములను పాటింపక అందరు కలసి ఒకటే పంక్తిని భోజనములు చేసిరి.

భోజనానంతరం పలువురు ఈమతభేదాలు అంతమొందవలెనని ఉపన్యసించిరి. ప్రతిమనుష్యుడు తన ప్రత్యేక కులమును మరచి అందరు మానవకులమునకు చేరినవారని ప్రవర్తింపవలెననియు, ప్రభుత్వమువారు అన్ని వ్యవహారాలలో కులమతభేదములను అడుగుట మాని వాటికి ప్రాముఖ్యమివ్వకూడదనికోరుచు తీర్మానములు గావింపబడెను. (జ. వి.)

చేనేత విచారణకమిటి ప్రశ్నావళి

ఆం॥ రా॥ చేనేత పారిశ్రామిక సంఘ కార్యదర్శి

పేరాల, మే 12:—

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పెండెం వెంకట్రాములుగారు క్రిందివిధముగా తెలియజేయుచున్నారు:—

కేంద్రప్రభుత్వమువారి పక్షమున భారతగారి అధ్యక్షతను "చేనేత విషయవిచారణ" కమిటివారు వెలువరించిన ప్రశ్నావళికి జూను ప్రథమవారమునందు ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘముపక్షమున నివేదికను సమర్పింప ప్రయత్నము జరుగుచున్నదిగనక సలహాల నొసంగుదారు వ్రాతమూలకముగా నాపేర పేరాల కార్యాలయమునకు ఈనెల 22 తేదిలోపల పంపవలసినదిగా కోరుచున్నాను.

దివితాలూకా రైతుసంఘము

చల్లపల్లి, మే 12:—

ది 10-5-1941 వ తేదీ కోనేరు సత్యనారాయణగారి అధ్యక్షతను చల్లపల్లిలో తాలూకారయితుసంఘ ఆఫీసులో నూతన సాధారణ సంఘసభ్యుల సమావేశం జరిగినది.

నూతన కార్యనిర్వహణ వర్గమునకు నీ దినవారు ఏకగ్రీవముగా యెన్నుకొబడిరి.

అధ్యక్షుడు:- కోనేరు సత్యనారాయణగార్లు.

ప్రథమ కార్యదర్శి:- సుత్తికొండ కోదండరామయ్యగారు.

ద్వితీయ కార్యదర్శి:- సనకాబుచ్చికోటయ్యగారు.

కార్యనిర్వాహకవర్గం

మాలెంపాటి బాలభాస్కరరావు, కాకర్ల చంద్రశేఖరరావు, పేకాటి రంగారెడ్డి, కంసంశెట్టి గోపాలరావు, తుడ్వుగంటి పరమేశ్వరరావు, వోగిరాల సుబ్బరాయశర్మగార్లు. (జ. వి.)

దివితాలూకా వ్యవసాయ కూలీ సంఘం

చల్లపల్లి, మే 12:—

10-5-41 తే ఉదయం చల్లపల్లిలో దివితాలూకా వ్యవసాయ కూలీ సంఘ ప్రథమ సాధారణ సమావేశము జరిగినది. ఆర్గనైజరునివేదిక ఆమోదింపబడిన పిమ్మట ముందు సంవత్సరమునకు ఈదినువారు కార్యనిర్వాహక వర్గమునకు యెన్నుకొనబడిరి.

అధ్యక్షుడు:— గరికిపాటి వెంకటరత్నంగారు, ఉపాధ్యక్షులు:—అల్లిపత్తి అన్నపూర్ణయ్యగారు, కార్యదర్శి:—నందిపాముల మాబిస్తుగారు, సహాయ కార్యదర్శి:—మత్తి హనుమంతరావుగారు, కార్యవర్గ సభ్యులు:- 1. బూరేపల్లి చినకోటయ్యగారు, 2. కొక్కిలిగడ్డ సుబ్బయ్యగారు, 3. నిర్ల జేకదత్త

సారము తీయబడినది—

అందుచే మితవ్యయము చేకూర్చునది

శ్రేష్ఠమైన టూత్ పేస్టువాడుడు. డబ్బు మితముగా ఖర్చుపెట్టదలచిన పక్షమున మీరు కొలినాస్ Kolynos "డ్రయ్ బ్రష్" పద్ధతిని అచరింపవచ్చును. బ్రష్‌పై అరఅంగుళము కొలినాస్ Kolynos పేస్టును తీసుకొనుడు. రుచికి బాగుగా నుండి ఎంతత్వరగా నురుగు ఏర్పడి, వివిధ సందులలోనికి వ్యాపించి, పాచినంతను ఏరీతిగా తొలగించునో చూడుడు. దంతములపై నుండు మచ్చలు, రంగు వెంటనే తొలగిపోవును.

అద్భుత గుణమొసగు కొలినాస్ Kolynos "డ్రయ్ బ్రష్" పద్ధతిని వెంటనే ప్రారంభింపుడు. ఎంత పరిశుభ్రముగాను, ఎంత ప్రకాశవంతముగా మీ దంతము లుండునో వాడుకలో కొలినాస్ Kolynos వలన ఖర్చు ఎటుల కలిసివచ్చునో చూడుడు.

పోడిమికి పెద్ద ట్యూబును కొనుడు

కొలినాస్ Kolynos లో జంతువుల క్రొవ్వు లేదు. తయారుచేయునప్పుడు అది మానవ హస్తముతో స్పృశింపబడదు.

325

KOLYNOS
the economical
DENTAL CREAM

7 o'clock

7 ఓ' క్లాక్ పాపులర్ రేజర్ సెట్టు

మీ క్షౌరములమీద డబ్బు ఆదాచేయుడు మీకు సుఖమైన క్షౌరము చేసుకొనుడు! ఒక 7 ఓ' క్లాక్ రేజరు సెట్టును కొనిపించుడు. నవీనముగా పోతపోయబడిన రేజరు, స్పెషల్ గార్డు, జారని హాండిలు, మరియు రెండు అంచులు వాడిగల రెండు బ్లాడెడ్, 7 ఓ' క్లాక్ బ్లేడ్లు—ఒక హైజనిక్ పోత కేసులో అమర్చబడియుండును.



ఖరీదు అణాలు 12/-

.R.S.2.

పసుమర్తి వీరభద్రస్వామి అనారోగ్యం

వెంటనే విడుదలచేయడం అవసరం

విజయనగరం పౌరసభ తీర్మానము

విజయనగరము, మే 11:—

శ్రీయుత పసుమర్తి వీరభద్రస్వామి బి. ఏ., ఎమ్. ఎల్. సి. గారు తరుచునా పల్లెజెయిలులో పక్షవాతముచేత బాధపడుచూ చాలా అనారోగ్యముగా నున్నందున వారిని వెంటనే విడుదల చేయవలసినదిగా మద్రాసుప్రభుత్వమువారిని కోరుటకు యీరోజు సాయంత్రం 5-30గంటలకు స్వరాజ్య మైదానములో పురప్రముఖులు బహిరంగసభ చేసిరి. సభకు శ్రీ కొత్త కృష్ణారావు బి. ఏ. బి. యల్. గారు అధ్యక్షతవహించిరి. శ్రీ రావిగంటి కామాజీ బి. యి. బి. యల్. గారు, పి. జె. జగన్నాథరాజుగారు, మరికొందరు ఉపన్యసించిరి.

శ్రీ వీరభద్రస్వామిగారిని విడుదల చేయవలయునని ప్రభుత్వమువారిని కోరుచు ఒక తీర్మానం గావింపబడెను. (జ. వి.)

ప్రొఫెసరు పి. రామశర్మగారు

పద్లాకిమిడి ఆస్థానవిద్వాంసులుగ నియమింపబడిరి

బెజవాడ, మే 13:—

సుప్రసిద్ధ ఆంధ్ర వీణా విద్వాన్ శ్రీ. ప్రొఫెసరు పి. రామశర్మగారిని శ్రీ పద్లాకిమిడి మహారాజుగారు తమఆస్థాన విద్వాంసులుగ నేర్పాటుచేయుచు ఉత్తరువుల నంపినారు.

శ్రీ ప్రొఫెసరు శర్మగారు రెండు సంవత్సరములక్రిందటనే మైసూరు సంస్థానమునకు మహారాజావారి జన్మోత్సవములకు ఆహ్వానించబడి సన్మానించబడిరి. ఆసమయమునే శ్రీ పద్లాకిమిడిమహారాజులుంగారు శ్రీ శర్మగారి పాండిత్యమును గ్రహించి తమ ఆస్థాన విద్వాంసునిగ నుండ గోరిరి. పద్లాకిమిడి ఆస్థానవిద్వాంసులుగ నేర్పాటుచేయబడినను శ్రీ శర్మగారిమకాం బెజవాడలోనే వుండును. (స్వ. వి.)

ఏలూరు శ్రీ సాహిత్యమండలి

పెనుగొండలో గోష్ఠి

ఏలూరు, మే 12:—

ఏలూరు శ్రీ సాహిత్యమండలివారు తాము లోగడ తీర్మానించుకొనిన ప్రకారం, పశ్చిమగోదావరి మండలమున యాత్రసల్పుచు సాహిత్యప్రచారము చేయుటకును, మండలి తరపున ప్రచురింపబోవు వైశ్యోపాస పత్రికకు విరాళములు సేకరించుటకును ఎనమండుగురు సభ్యులుగల ఉపసంఘముతో బయలుదేరి పెనుగొండ గ్రామములో తొలిమారు సాహిత్యగోష్ఠి సలిపిరి.

పెనుగొండ గ్రామపంచాయితీబోర్డు ఆఫీసులో నిన్న సాయంకాలము 4 గంటలకు సభ ప్రారంభింపబడెను. శ్రీ సోమంచి లింగయ్య బి. ఏ. బి. యల్. గారు 'ఆంధ్రసాహిత్యమ'ను విషయమును గూర్చియు, శ్రీ బి. వి. సింగరాచార్యులుగారు "సాహిత్య ప్రయోజనము నవ్యాంధ్ర సాహిత్యము" అను విషయమును గూర్చియును ఉపన్యసించిరి. అనంతరము శ్రీ కొడాలి చంద్రమౌళీశ్వరరావుగారు శ్రీ శేషులగు వారి సోదరులు శ్రీ కొడాలి సుబ్బారావుగారి హుపిక్షేత్రమునుండి "కనకాభిషేకము అను ఖండకావ్యమును, శ్రీ జాషువాకవి 'ఫిడ్డెపిలోని కొన్ని రసఘట్టములను చదివి వినిపించిరి. తరువాత శ్రీ బి. శ్రీనివాసాచార్యులు గారువారి "కచ-దేవయాని" అనుఖండ కృతినీ, శ్రీ పయిడిపాటి సుబ్బరామశాస్త్రిగారు తమ "నాడు-నేడు" మొదలైన ఖండకృతులనూ, శ్రీ కవిశేఖర గరికిపాటిమల్లాప్రధానులు గారు తాము లెనిగించిన "అమరుకకావ్యము"లోని పద్యములనూ జైలులో తామురచించిన "భారతాంబికా శతకము"లోని పద్యరత్నములను శ్రవ్యపేయముగ చదివి వినిపించిరి. మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ సత్తి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కాళిదాసాది సంస్కృతకవుల కవితాప్రాశస్త్యమును గూర్చి సోదాహరణముగ నుపన్యసించిరి.

సభ కధ్యక్షత వహించిన విద్వాంసులు శ్రీ పెనుగొండ గ్రామకరణం గారు మాటాడుచు సాహిత్యమండలి సభ్యులెల్ల నొకరికంటె నొకరు సదవత్తరముగ నుపన్యసించియు కావ్యపఠన మొనర్చియు పెనుగొండ పౌరుల రసాంబోధి నోలలాడించిరనిరి.

అనంతరము మండలి కార్యదర్శులు శ్రీ కాంట్రేసుల రామచంద్రరావుగారు సాహిత్యమండలి ఆశయములను విపులీకరించి, మండలి వారి నెంతో ఆదరించి ఆతిథ్యమొసగిన విద్వాంసులు, సాహిత్యపోషకులు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారికిని, అధ్యక్షులకును సభికులకును అభివందనములు సమర్పించిరి.

సాహిత్యమండలివారికి, శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు రు 50-0-0 లు విరాళ మొసంగిరి. (స్వ. వి.)

చిక్కిపోయి, బలహీనమై, కృంగిపోయి, నరముల పటుత్వము

తగ్గినప్పుడేమి చేయవలెను...

ఏల మీరు చిక్కి, కృంగిచి బలహీనులైయుండెదరు? ఎందుకనగా, మీ దేహములో అతి ముఖ్యములైన ఖనిజములు వైటమినులు తక్కువనుటచేత. ఈ తక్కువైన వాటిని సేకరించుకొనిన మీ శరీరము నరల బాగుపడును. ఆరోగ్యమును బలమును ఇంత సులభముగా బడయుట వేనవేలు ఆశ్చర్యనిమ్నలై రి.

వైకెల్పు (Vikelp) అత్యవసరము లైన యీ ఖనిజములు, వైటమినుల నొసంగును. పసిఫిక్ మహాసముద్రములో లభించిన యీ ఓషధి సహజ స్వరూపములో ఇనుము, ఫాస్ఫరసు, కాల్షియము, గంధకము మున్నగు తొమ్మిది ముఖ్యఖనిజములను, ఫుడ్ ఆయొడినును కల్గియున్నది. అది వైటమినులను అందును ముఖ్యముగా వైటమిను 'బి' ని సమకూర్చును. శక్తివంతము ఆరోగ్యవంతము నైన జీవితమున కత్యంతవశ్యకములైన వస్తువులన్నియు చేరి వైకెల్పు (Vikelp) రూపమున మీవద్ద కొచ్చుచున్నవి. వైకెల్పు (Vikelp) తో మీ శరీరము నారోగ్యవంతము గావించుకొనుట నేడే ప్రారంభించుడు. తప్పక సంతృప్తి ఫలితముల గమనించుదు. మీరు క్రమంగా బలవంతులగుదురు. నరములు పటుత్వము నొందును, ఉత్సాహము, బలము, శక్తి, తేజము ఇవన్నీ పొందగలరు. జీవితమే నూతనముగా గోచరించును.

ఉచితము: "నూతనశక్తి, విశాపమును పొందు పెట్లు" అను 50 పేజీల పుస్తకమును వైవ్రాయుము, ముల్లర్ అండ్ ఫిప్సు (ఇండియా) లిమిటెడ్. Dept 5304. L. 15 సుందరామ చెట్టివీధి, మద్రాసు. (Vikelp)

ఆంధ్ర విశ్వవిద్యాలయం

పరీక్షా ఫలితాలు

గత మార్చి, ఏప్రిలులో జరిగిన ఈ క్రింది పరీక్షలలో దిగువ పేర్కొనబడిన విద్యార్థుల సంఖ్యలవారు ఉత్తీర్ణులైరి.

బి. ఏ. డిగ్రీ పరీక్ష

2 వ భాగం రెండోభాష

1 వ తరగతి:— 55 384 385 393 394 397 and 537.

2 వ తరగతి:— 2 8 78 82 164 183 184 311 380 398 402 410 417 517 and 584.

3 వ తరగతి:— 3 4 5 7 9 11 13 14 16 19 20 21 22 23 25 26 27 29 30 31 32 34 35 36 37 50 51 52 53 56 57 58 60 63 64 65 66 67 70 71 72 73 74 75 76 77 79 80 81 83 84 85 91 92 99 100 102 103 125 126 127 128 129 131 132 133 134 135 136 137 138 139 151 152 154 156 157 161 166 167 169 172 173 174 178 179 180 182 185 188 191 193 195 197 199 200 201 202 204 206 207 208 210 211 212 213 214 216 217 219 220 221 222 224 225 226 228 232 234 238 240 242 243 244 248 252 264 265 266 301 304 306 307 308 309 312 313 314 315 316 317 318 319 320 321 322 323 324 325 330 332 333 334 335 336 337 341 342 343 344 345 346 348 349 350 351 366 381 382 383 386 392 395 396 415 416 419 418 420 424 425 427 428 431 432 433 434 437 438 439 446 447 452 469 471 473 474 475 476 477 478 479 482 484 486 487 488 489 490 492 493 497 498 501 502 503 507 509 516 518 519 520 521 522 523 524 525 526 527 529 530 531 535 541 560 563 564 565 569 570 571 572 మరియు 582.

3 వ భాగం అభిమానశాఖలు

గ్రూపు 1 లెక్కలు

1 వ తరగతి:— 2 5 8 137 138 315 మరియు 323.

2 వ తరగతి:— 22 129 134 139 312 324 325 382 385 386 మరియు 474.

3 వ తరగతి:— 3 7 9 14 21 23 26 30 31 34 37 38 39 133 135 136 141 147 148 149 311 314 316 318 319 320 326 381 384 387 473 477 478 479 560 561 మరియు 567.

గ్రూపు 2 (ఏ) భౌతికశాస్త్రం (ప్రధానం) లెక్కలు లేక రసాయనశాస్త్రం (అప్రధానం)

1 వ తరగతి:—161

2 వ తరగతి:—151 152 157 164

3 వ తరగతి:—154 155 156 485

గ్రూపు 2 (బి) రసాయనశాస్త్ర (ప్రధాన) భౌతికశాస్త్రం (అప్రధానం)

1 వ తరగతి:—486

2 వ తరగతి:—494 495

3 వ తరగతి:—488 491 492 497 499 502 504 505 507 509 510.

గ్రూపు 3 (ఏ) తత్వశాస్త్రం

1 వ తరగతి:—51.

2 వ తరగతి:—53 169 179 182.

3 వ తరగతి:—50 54 166 167 170 171 172 174 177 178 180 181 183 184 185.

గ్రూపు 3 (బి) తత్వశాస్త్రం

3 వ తరగతి:—187 568.

గ్రూపు 4 చరిత్ర ఆర్థిక శాస్త్రములు (చరిత్ర ప్రధానం)

2-వ తరగతి:- 55 195 and 197.

3-వ తరగతి:- 56 57 58 59 60 63 64 189 190 191 193 196 516 and 569.

గ్రూపు 6 ఇంగ్లీషుతోకూడిన భాషలు తెలుగు లేక వేరేభాష

2-వ తరగతి:- 446 and 537.

3-వ తరగతి:- 255 258 259 362 447 and 539.

ఇంగ్లీషు

2-వ తరగతి 244 మాత్రమే.

3-వ తరగతి:- 98 99 100 101 102 103 104 238 242 245 247 248 250 251 252 253 535 536 and 538.

మరా:— గ్రూపు 6 సంస్కృతము పూర్వ భారతీయ చరిత్రశాఖఫలితాలు తరువాత ప్రకటింపబడును

ఉరుదు - భారతీయచరిత్ర ఎవరూ ఉత్తీర్ణులుకాలేదు

బి. యస్. సి పరీక్ష

1-వ భాగం ఇంగ్లీషు

3 23 25 26 27 29 30 31 34 38 40 41 42 43 44 45 47 48 59 60 61 64 66 67 73 74 77 78 79 80 83 84 116 118 120 121 122 123 124 125 126 127 128 129 131 132 133 134 138 140 145 148 149 150 152 153 155 159 175 176 177 178 183 184 185 186 187 188 189 190 191 and 196.

తూర్పుగోదావరిజిల్లాసంఘం

(స్వకీయవిలేఖిని)

కాకినాడ, మే 12:—

నిన్న సాయంకాలము తూర్పు గోదావరి జిల్లా సంఘ సాధారణ సభ శ్రీ నాళం రామలింగయ్యగారి సభాధ్యక్షతన క్రింద కొనబడిన హోలునందు జరిగెను. కార్యదర్శుల నివేదిక ఆమోదింపబడెను. ఈ సంఘముయొక్క అదాయవ్యయములు 1940 సం॥కు రూ॥ 347-3-3 పట్టికను, ఈ సంఘమునకు జెందిన శ్రీ కె. ఆర్. వి. కృష్ణరాయ పై బ్రీపట్టిక రూ॥ 1078-1-2 లును, ఆమోదింపబడెను.

ఈ సంఘముయొక్క ప్రధానాధ్యక్షులు కీ॥ శే॥ శ్రీ న్యాయపతి సుబ్బారావు పంతులుగారు, ప్రధాన కార్యదర్శి రావుసాహేబు వేవరకొండ సుబ్రహ్మణ్యంగారు, 20 సం॥లు యీ సంఘమునకు క్లర్కుగానుండిన శ్రీ వి. వి. సూర్యనారాయణగారు విగతజీవులై నందులకు నివేదికయందు సంఘమువారి విచారమును తెలిపిరి.

ఈ క్రింది సభ్యులుగల కార్యనిర్వాహక వర్గ మెన్నుకొనబడెను:—శ్రీ. మల్లిఫూడి పల్లంరాజు (అధ్యక్షులు), లక్కరాజు సుబ్బారావు (ఉపాధ్యక్షులు), కిళాంబి రాఘవాచార్యులు, దుర్గిరాల సూర్యప్రకాశరావు (కార్యదర్శులు), నాళం రామలింగయ్య, చావలి రామసోమయాజులు, పారుపూడి సత్యనారాయణ, సత్యబోలు లక్ష్మీనారాయణరావు, మాంధాత వెంకట్రావు, కమ్మ బుచ్చయ్య, మండిపాక రంగయ్య నాయుడు, నరసింహదేవర సత్యనారాయణ, ప్రతివాది భయంకర పార్థసారథి ఎం. వి. వి. కె. రంగాచారి, జుజ్జవరపు వీరన్న, మగ్గ పుణిశాస్త్రిగార్లు.

ప్రస్తుత సంధిగ్ధస్థితిని తొలగించి ప్రజాప్రభుత్వమును ఎన్నిక ప్రతినిధులతో పునరుద్ధరించుటకు ప్రభుత్వమువారి నీ సంఘమువారు హెచ్చరించుచున్నారు అను తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

టౌన్‌హాలు కమిటీ, లైబ్రరీ కమిటీ, ఎన్నుకొనబడెను. (స్వ. వి.)

---

2 వ భాగం అభిమానశాఖలు

1 వ తరగతి:—11 18 51 మరియు 54.

2 వ తరగతి:— 13 14 15 16 17 55 85 86 99 మరియు 163.

3 వ తరగతి:—1 3 5 6 7 8 10 12 52 53 56 89 91 93 94 95 98 100 102 103 104 109 164 మరియు 173.

2 (ఏ) భాగం (ప్రధానవిషయం) ఉత్తీర్ణులు 19 21 22 58 87 96 97 108 111 113 115 మరియు 159.

2 (బి) భాగం ఉత్తీర్ణులు 20 57 90 మరియు 171.

బి. ఏ. (ఆనర్సు) పరీక్ష

1 వ భాగం

1 6 7 8 9 11 12 14 18 23 25 26 28 మరియు 32.

ఇంగ్లీషులో ఉత్తీర్ణులు 3 5 16 27 33 36 మరియు 37.

తర్జుమాలోలేక తత్సంబంధ విషయములు ఉత్తీర్ణులు 2 10 15 17 20 21 24 29 మరియు 31.

బి. యస్. సి. (ఆనర్సు) పరీక్ష

భౌతికశాస్త్రము లేక రసాయన శాస్త్రము (ప్రధానం)

1-వ భాగము

54 55 56 57 59 60 61 62 65 66 67 మరియు 68.

2 (ఏ) భాగము ఇంగ్లీషు 58 ఒకటి.

2 (బి) భాగం (తర్జుమా) 63 64 69 73 మరియు 74.

2-వ భాగం అభిమాన శాఖలు

రసాయనశాస్త్రం (ప్రధానం)

మొదటి తరగతి:—94 95 మరియు 97.

లెక్కలు (అప్రధానం)

75 84 85 86 87 88 89 90 91 99 102 103 104 105 మరియు 107.

భౌతికశాస్త్రం (అప్రధానం)

98 100 101 102 103 104 105 మరియు 106.

రసాయనశాస్త్రం (అప్రధానం)

81 82 84 88 మరియు 91.

కెమికల్ టెక్నాలజీ (ప్రధాన)

1-వ భాగం

లెక్కలు

109 110 111 112 113 and 114.

భౌతికశాస్త్రం

115 116 117 118 121 122 124 and 125.

రసాయనశాస్త్రం

115 116 117 118 120 124 and 125.

డిస్‌క్రిప్టివు ఇంజనీరింగు

115 116 117 118 119 120 121 123 124 and 125.

యం. యస్. సి. పరీక్ష

రసాయనశాస్త్రం

1-వ తరగతి: 138 and 139.

2-వ తరగతి: 140 only.

నిరక్షరాశ్యతను నిర్మూలించుట

(ఆ)

పంజాబులో ప్రయత్నములు

పంజాబు ప్రభుత్వ నివేదిక

లాహోరు, మే 9:—

1939-40 సం॥లో పంజాబునందు కలిగిన విద్యాభివృద్ధి తెలుపు నివేదికయందు రాష్ట్రమంతట నిరక్షరాశ్యతను నిర్మూలించుటకు గానింపబడిన ప్రయత్నములు వివరింపబడినవి నివేదిక సంవత్సరమున విద్యాభ్యాసము గానించుచుండిన పెద్దవారి సంఖ్య 106, 473, వ్రాయను చదువను నేర్చుకొనిన వారి సంఖ్య 50, 779 ఈ సంవత్సరమున ఉద్యమము రాష్ట్రములో బాగావ్యాపించెను. ప్రతివాడు మరియొకనికి వ్రాయను చదువను నేర్పవలెనని ప్రచారము చేయబడెను.

నిరక్షరాశ్యతను నిర్మూలించుటకు ప్రభుత్వమువారు 5 సంవత్సరముల కార్యప్రధాన మేర్పరచిరి. దీనిలో 1939-40 సంవత్సరము మొదటి యేడు ఈసంవత్సరమున యిందుకై ప్రభుత్వమువారు 22,800 రూపాయలు మంజూరు చేసిరి. 308,000 వాచక పుస్తకములు, ఈవాచక పుస్తకములైన తరువాత విద్యార్థులు చదువదగిన పుస్తకములు 56,600 ఎడ్యుకేషను డిపార్టుమెంటువారిచే కొనబడెను.

ప్రాథమికపు పెద్దవారి బడులు మూలకము గాను, పెద్దవారికి చదువుచెప్ప కేంద్రముల ద్వారా నిరక్షరాశ్యతను నిర్మూలించు ప్రయత్నము జరిగెను. పెద్దవారికి విద్యచెప్ప పాఠశాలలు 50 నుండి 201 కి పెరిగెను. వానిలో చదువుకొనువారి సంఖ్య 924 నుండి 6,075 కు పెరిగెను. ప్రతివారు మరియొకనికి చదువు చెప్పవలెను సద్ధతిపై నడుపబడిన పెద్దవారి కేంద్రములు జిల్లా డివిజనల్, తహసీలు, గ్రామనిరక్షరాశ్య నిర్మూలనసమితులద్వారా నడుపబడెను. వాలంటీర్ల ప్రీతిపూర్వకమగు సహాయముతో ఈపని కొనసాగింపబడెను.

ఈ ఉద్యమము రాష్ట్రస్త్రీలలో వ్యాపించుచుండుట ప్రోత్సాహకరముగా నున్నది. ముల్తాను సర్కిలులో స్త్రీలకు 124 కేంద్రములు కలవు. వీనిలో 1,565 మంది స్త్రీలు చదువుకొనుచున్నారు. రావల్‌పిండి సర్కిలులో 700 కేంద్రములు, లాహోరు సర్కిలులో 2,836 కేంద్రములు కలవు.

ఇండియాలో యుద్ధఖైదీలలో జర్మను లెవరూ లేరు

ఇండియాలో యూరోపియను యుద్ధఖైదీలు 84000 మంది వున్నారు

సిమ్లా, మే 13—

ఇండియాలో యిప్పుడు యూరోపియను యుద్ధఖైదీలు 84000 మంది వున్నారు. బ్రిటను దొరతనంవారే వీరినందరిని యిండియాకు పంపారు. వీరిలో జర్మనీదేశీయులెవరూలేరు. ఇప్పుడు మళ్లీ 27000 మంది సైనికులున్నూ, 3000 మంది ఆఫీసరులున్నూ మొత్తం 30000 మంది వచ్చారు. ఇండియాలో కొంతమంది జర్మనులను యింటరును చేశారు. గాని వీరెవరు యుద్ధఖైదీలు కారు.

ఇండియాలోవున్న ఇటలీదేశపు ఖైదీలలో 20 మంది జనరల్సు, ఒకడు అడ్మిరలు, ఇంకొక అడ్మిరలు త్వరలోనే యిండియాకు వస్తాడు. యుద్ధఖైదీల నిమిత్తం అయ్యేఖర్చు సంతా బ్రిటను దొరతనంవారే భరిస్తారు.

ఒక్కొక్క శిబిరంలో 3000 మందిని వుంచుతున్నారు. ఒక్కొక్క శిబిరంలో 8 మంది కార్యనిర్వాహకోద్యోగులున్నూ, 5 మంది ద్విభాషులున్నూ 66 మంది యితరులున్నూ వున్నారు. ప్రతి శిబిరంలోను 5 భాగాలు. ఈ భాగాలకు మధ్య తీగదడులు. ఒక భాగంలోనుంచి యింకొక భాగంలోనికి దారిలేదు. ఖయిదీలలో సైనికోద్యోగులను ప్రత్యేకభాగాలలో వుంచారు. 12000 మంది గల నాలుగు శిబిరాలు కలసి పక్కగ్రూపు అనబడును. ఒక గ్రూపుకు ఒక కమాండరు వున్నాడు. అతని కింద కొందరు వుద్యోగులున్నారు. ఒక గ్రూపుకు రెండు పదాతిదళాలు కావలిగా వున్నాయి.

ఇప్పుడు ఇండియాలో 7 గ్రూపు శిబిరాలున్నాయి. రామఘరులో 1, బెంగుళూరుకు బయట 2, భోపాలులో 2, ఢేరాదూనులో 1, పంజాబులో కాంగ్రావారీలో 1, ప్రతి గ్రూపుశిబిరానికి పక్క ఆసుపత్రివుంది. దానిలో 500 మందికి చికిత్సచేయడానికి యేర్పాటులున్నాయి. యుద్ధఖైదీలకు సౌకర్యాలు యింటర్నేషనలు కన్వెన్షనుప్రకారం సమకూర్చబడుతున్నాయి. వీరిని ఖైదీలుగాపట్టుకున్న దేశంవారు తమసేనల లోనివారికి యెటువంటిఆహారమును యిస్తారో అటువంటి ఆహారమునే యుద్ధఖైదీలకుకూడా యియ్యవలెను. (ఆ. ప్రె.)

మైసూరు సంస్థానంలో చెరసాలలసంస్కరణము

ఖైదులో వెట్టకుండా ఉండడం ఉత్తమం

కొరడాదెబ్బలను ఏకాంతవాసమును రద్దుచేయవలెనని వుపసంఘంవారు సూచించుట

ఉరిశిక్ష రద్దుచేయాలి

బెంగుళూరు, మే 13:—

మైసూరుసంస్థానంలో చెరసాలల సంస్కరణమునుగురించి విచారణచేయడానికి దొరతనంవారిచేత నియమించబడిన సంఘం వారు తమ నివేదికను దొరతనంవారికి పంపారు. ఆ నివేదికలో యీ దిగువ సూచనలను చేశారు. "ఖయిదీలను కొరడాలతో కొట్టగూడదు. ఖయిదీలలో యెవరిని వంటరిగా వకకొట్టులో వుంచగూడదు. మనుష్యులను ఖైదులో పెట్టడం మంచిపద్ధతికాదు. ఇంతకంటే మంచిపద్ధతికనబడినట్టయితే దీనిని రద్దుచేయవలెను. నేరం చేసినవాడు యువకుడుగావున్నా అదివరకెన్నడూ నేరంచెయ్యనివాడు మొదటిసారి నేరంచేసినా ఆలాటిఅపరాధులకు వీలైనంతవరకు ఖైదు శిక్షవిధించగూడదు. ప్రజలను ఖైదులో పెట్టకుండావుండడమే ముఖ్యమైన సంస్కరణం. ఒకనికి జుల్మానావేసినపుడు వాడు దానిని వాయిదాలమీద చెల్లించుటకు అవకాశంయియ్యవలెను. వకవాయిదా చెల్లించనంతమాత్రంచేత వానిని ఖైదుకుపంపగూడదు. చెల్లించకపోవడానికి కారణమును తెలుపడానికి వానికవకాశ మియ్యవలెను. చెల్లించడానికి మళ్ళీ గడువుకూడా యియ్యవలెను. మరి శిక్షను వేయనేకూడదు. దానిని రద్దుచేయడానికి వీలులేకపోతే మిక్కిలి దారుణమైన నేరాలను చేసినవారికి మాత్రమే వురిశిక్షను వేయవలెను. పన్నుగడలతో కూడిన హత్యలను అతిక్రూరమైన హత్యలను చేసినవారికి మాత్రమే వురిశిక్షవేయవలెను. హత్యనేరంచేసినవారికి సామాన్యంగా యావజ్జీవశిక్షను కాని హెచ్చుసంవత్సరాల శిక్షను గాని వేస్తేచాలును. వురిశిక్షనువేసే న్యాయాధిపతులు దానికి తగినంత బలమైన కారణాలనుతమ తీర్పులలో స్పష్టంగా వ్రాయవలెను. యావజ్జీవశిక్ష 15 యేళ్లు నిర్ణయించవలెను. ఆఖరుకు 20 యేళ్లకంటె హెచ్చుగా వుండగూడదు."

ఈ సంఘమును దొరతనంవారు 6-3-1940 వ తేదీని నియమించారు. ఈ సంఘంవారు యేకగ్రీవంగా నివేదికనువ్రాసి 8-4-41 వ తేదీని దొరతనంవారికి పంపారు. దీనికి దివానుబహాదరు కె. ఎస్. చంద్రశేఖరయ్యరుగారు అధ్యక్షుడు. ఈ నివేదిక 400 కాగితాల (షీట్సు) మీద దగ్గిర దగ్గిరగా అచ్చువేశారు. దీనిని దొరతనంవా రీవాళ ప్రకటించారు. (అ. ప్రె)

సైకోఫిజికలురీజనరేషను

ఇనిస్టిట్యూటు బొంబాయిలో యేర్పరుచుట

సర్దారు పృథ్విసింగుగారి ప్రకటన

బొంబాయి, మే 13:—

"బొంబాయిలో వకపేటయైనమునిదులలో సాధ్యమైనంత త్వరలోనే సైకోఫిజికలు రీజనరేషను యినిస్టిట్యూటు యేర్పరచబడును. ముందుగా 100 మందిని స్త్రీలను పురుషులనుకూడా దీనిలో చేర్చుకుంటారు. అన్నివర్ణాలవారిని అన్నిమతాలవారినికూడా చేర్చుకుంటారు. ఒకవిద్యార్థికి వక నెలకు 30రూపాయలు వ్యయమవుతుంది. శారీరకశాస్త్రం, సాంఘికశాస్త్రం, రాజకీయాలు, ఆర్థికాలు, గ్రామశిల్పవృద్ధి, నీతిశాస్త్రం, పౌరసత్యం మొదలైనవి విద్యార్థులకు నేర్పబడును. గాంధి మహాత్ముని ఆశయాల ప్రకారం ప్రజలందరు నడుచుకుంటే దేశానికి చాలాలాభం కలుగుతుందిగాని అందుకు తగిన మానసిక శారీరకబలం ఇప్పుడు ప్రజలలోచాలామందికి లేదు. ఈయినిస్టిట్యూటులో విద్య నభ్యసించడంవల్ల యీరెండు శక్తులుకూడా కలుగుతాయి. ప్రతి సంవత్సరము 100 మందికి ట్రెయినింగు యియ్యబడును వాటిలో తరువాతవారు గ్రామాలలో యిటువంటి యినిస్టిట్యూటులను యేర్పాటు చేస్తారు. మొదటి సంవత్సరానికి 50000 రూపాయలు కావలెను. బొంబాయిలో వక ధార్మికుడు వుదారభావంతో 12000 రూపాయలను యిచ్చాడు. మరి 12000రూపాయలనిస్తామని మరికొందరు వాగ్దానం చేశారు." అని సర్దారు పృథ్విసింగుగారు ప్రకటించారు. (అ. ప్రె)



కుటుంబమంతకును — పడుచువారికి ముదుసలులకు — ఆరోగ్యమునకు బలమునకు సజీవత్వమునకు శ్రేష్టమైన పానీయము

ప్రతివారు "ఓవల్‌టిన్" ప్రేమింతురు—ముదుసలులు, తల్లిదండ్రులు పిల్లలు దాని రుచికి ఆనందింతురు. అది చాలా మంచిది. ఎందువల్ల నవగా "ఓవల్‌టిన్"లో ప్రకృతి సిద్ధముగా శరీరమును పోషించు, ఆరోగ్యమును కాపాడు బలమునిచ్చు పదార్థములుండుటచే పిల్లలను, పెద్దలను ఒకేవిధముగా పోషించును. మీ కుటుంబమునకు, ప్రతిదినము "ఓవల్‌టిన్" యిచ్చి వారెంత ఆరోగ్యముగాను సుఖముగాను నుందురో చూడుడు. "ఓవల్‌టిన్" మిమ్ములను జబ్బుల నుంచి కాపాడును. అది శరీరమునకు బలమును చేకూర్చి, వ్యాధులను అడ్డగించును.

"ఓవల్‌టిన్" శ్రేష్టమైన, ప్రకృతిసిద్ధమైన ఆహారము. శుభ్రమైన నానబోసిన బార్లీతోను శ్రేష్టమైన ఆవుపాలతోను ఇంకా స్వతస్సిద్ధముగా విలువగల విటమిన్లు గల ఆహారపదార్థములతోను తయారుచేయబడినది. "ఓవల్‌టిన్"నే త్రాగుడు. ఇతర పానీయములను పుచ్చుకొనకుడు.

"ఓవల్‌టిన్" బలిష్టమును, రుచిగల పానీయము. శీఘ్రవేడిగా నైనను, చల్లార్చి యైనను పుచ్చుకొనవచ్చును. అంతేకాక దానిని తయారుచేయుట అతి సులభము తయారుచేయుటకు పూర్తి వివరములు టిన్నులో కలవు.

"ఓవల్‌టిన్" బిస్కట్లు: రుచికరమయినవి. త్వరగా జీర్ణమగును "ఓవల్‌టిన్" బిస్కట్లు శ్రేష్టమయినవి. మీరు కొనగలవి. ప్రత్యేక విలువనిచ్చు "ఓవల్‌టిన్" టిన్లలో కలిసినది. 4 ఔన్సులు 8 ఔన్సుల ప్యాకెట్లు మరియు ఒకపౌను డబ్బాలు గాను అమ్మబడును.

"ఓవల్‌టిన్"

"OVALTINE" రుచిగల పౌష్టికమగు ఆహార పానీయము

అన్ని స్టోర్లలోను, కెమిస్టులవద్దను దొరకును.

డిస్ట్రిబ్యూటర్లు:—గ్రహామ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. కెయిత్ సెస్ హౌస్, 310/311 లింగిచెట్టివీధి, మద్రాసు, మరియు కలకత్తా, బొంబాయి, కరాచి, రంగూన్.

OV/53/40

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారం తులము 1-కి రు. 2/-

ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి 10,000 లు బహుమతి



ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. ప్రియుతులైన హూలారీలాల్ చావ్లాగారు పశాకోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'స్యాంపిల్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. స్యాంపిల్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి నాకు సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెరగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలను దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-0-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 5-8-0, 6 తు॥ రు 10-0-0, 10 తు॥ రు 15-0-0. పంపినది పసందుకాకపోతే మీరు వాపసుచేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము హారిస్ క్రొత్తబంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు. అసలైన బంగారం కేవలం మావద్దనే దొరుకుతుంది.

MESSRS. AMERICAN P. COMPANY,
Post Box No. 27 (A.P.O.) AMRITSAR, PUNJAB.

తిరుచినాపల్లిజిల్లా పత్రికా రచయితల సమావేశము

తిరుచినాపల్లి, మే 13:—

పై సమావేశము జూను 21, 22 న తేదీలందు జరుపుటకు జిల్లా రచయితల సంఘము నిశ్చయించినది. సమావేశముతోపాటు పత్రికల ప్రదర్శనము కూడా జరుపబడును. (ఒ. వి.)

విమానదాడి రక్షణ సన్నాహాలు

మనరాసు, మే 13:—

విమానదాడి రక్షణ సన్నాహాలుగూర్చి ప్రభుత్వము యీ క్రింది ప్రకటన జేస్తున్నది.

విమానదాడి రక్షణశిక్షణలుగా పనిచేయుటకు వ్యక్తులు ఎక్కువగా చేరుచున్నారు. నాడ్డెసలకు వలయు పరికరాలు యివ్వబడుచున్నది. కంట్రోలు గదినిర్మాణంపూర్తి కావచ్చినది. హెచ్చరిక కూతలువేయు మరి 4 యంత్రాలు స్థాపింపబడుచున్నవి. మంటలు చల్లార్చే మనుష్యులు చేర్చుకోబడుచున్నారు. ప్రత్యేక మెడికలు ఆఫీసరు ప్రథమ చికిత్సావిషయాలు గఱపుచున్నాడు.

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ వైశాఖ బ॥ పంచమి
1941 సం॥ మే 15 గురువారం
సూ॥ పం రా 12-42 భూపా సా 4-41
వర్జ్యం రా 11-12 మొ 12-46 కు.
బ॥ షష్ఠి మే 16 శుక్రవారం
సూ॥ వ రా 12-9ఉ సా 3-43 వర్జ్యం
రా 7-48 మొ 9-19 కు.



ఆంధ్రపత్రిక
1941 సం॥ మే 14-వ తేది
బుధవారము

జెయిల్ల సంస్కరణము

భారతదేశమున రాష్ట్రములందును, సంస్థానములందును జెయిల్ల పరిపాలనము లోపభూయిష్ఠముగనున్నదనియు, అందెన్నియో సంస్కరణములు జరుగవలసియున్నవనియు నభిప్రాయము వ్యాపించియున్నది. ఆధునిక నాగరకభావములు వ్యాప్తమగుకొలదియు నేరములకు విధించు శిక్షల విషయమునను భావములు మారుటసహజము. ఒకప్పుడు తలకు తలను, పంటికిపన్నును పరిహారముగ శిక్ష విధించినను శిక్షాస్మృతి కాలానుగుణముగ మారినది. అయినను ఉరిశిక్షను రద్దుచేయవలెననుభావము సర్వత్ర వ్యాపించియున్నది. అట్లే కొరడాదెబ్బలు కొట్టుటయు, ఒంటరిగా గదులలో కారాగారములందు బడవేసియుంచుటయు గర్హింపబడుచున్నవి. ఈ సందర్భమున మైసూరు ప్రభుత్వము సంస్థానమునందలి జెయిల్ల పరిపాలనమును గురించి విచారించుటకు నియమించిన కమిటీ నివేదికయందలి సలహాల జూచినయెడల నవి కారాగారశిక్షను విధించుటలో నుద్దేశమును గమనించి చేయబడినవని స్పష్టముగ దెలియగలదు.

ఒక నేరమును జేయునపుడు నేరస్థుని మనోవ్యవస్థ యెటులుండునో, అతనానేరము జేయుటకెట్టి కారణములు పురికొల్పెనో గమనించినయెడల నేరము జేసిన పరిస్థితి సహజముగనే గాన్పించును. కాని సంఘశ్రేయమును గాపాడు ప్రభుత్వము అట్టి నేరస్థులను సంఘమునుంచి కొంతకాలము ప్రత్యేకముగ నుంచి వారి మనోభావములందును జీవితమునందును మార్పుగల్గునటుల జేయుట విధియై యున్నది. ఆదృష్టితో జూచినయెడల కారాగారవాసము అందుల కేమాత్రమైనను దోడ్పడుచున్నదని చెప్పజాలము. అందు మానవకారుణ్యభావము కేవలము నశించిపోవుచున్నది. అందుచేతనే గావచ్చును మైసూరుకమిటీ జెయిల్ల సంస్కరణమునందు ముఖ్యముగ కారాగారములకు నేరస్థులను పంపకుండ చేసిన మిగుల నుపయుక్తముగ నుండునని సూచించిరి. ఎంతో తప్పని సరియైనయెడలనే కారాగారశిక్షను విధించవలెననివారి ఉద్దేశము. కారాగారశిక్ష సాధారణముగ దుష్టప్రక్రియయనియు, మరియొక విధానమున్నయెడల దానిని మానివేయవలెననియు వారి సూచన. ఈ సూచనయందలి అంతరార్థమును గ్రహించినయెడల కారాగారశాఖకు జేయు ఖర్చు నెంతో తగ్గించుకొనవచ్చును. నేరస్థులయందు సంస్కారము గలుగుటకా ధనమును వ్యయము జేయుట కితరమార్గముల నాలోచింపవచ్చును. శిక్షను విధించుటలో నేరస్థుల చిత్తవృత్తిలో మార్పు గలుగజేయుటకే పరమావధిగ బెట్టుకొన్నయెడల ఈ కమిటీ చేసిన సూచనల ప్రకారము కారాగారములందు వారిని కట్టి బడవేసియుంచనక్కరలేదు.

కొరడాదెబ్బలు కొట్టుటను, యేకాంతపుగుహలోబడవేసియుంచుటను రద్దుజేయవలసినదని ఈ కమిటీవారు యేకగ్రీవముగా సలహానిచ్చిరి. ఉరిశిక్షను రద్దుచేయవలెననియు వీరి అభిప్రాయము. ఈ సూచనలు మానవకారుణ్యభావప్రేరితము లనుటకు సందేహములేదు. శిక్ష విధించవలసిన దేగాని అందును కేవలము పగసాధించునట్టిభావముతోగాకుండ సంస్కరణభావముతో సంచరించవలెను. కొరడాదెబ్బలు కొట్టినందువల్లను నిర్మానుష్యముగ నేకాంతముగనుండు గుహలో బడవేసినందువల్లను నేరస్థునియందు సంస్కారము గల్గునని తలంపజాలము. హత్యనేరము జేసినట్లు నిర్ధారణయైనయెడల సాధారణముగ యావజ్జీవశిక్షనో (అనగా 20 యేండ్లు) లేక కొన్ని సంవత్సరముల శిక్షనోవిధించుచు హత్య జేయుటలోగలదుష్టత్వము నాహంతకునికి బోధించుట కేర్పాటు జేసి అతని నడతను మార్చుటకు ప్రయత్నించుట యుక్తము. ఉరిశిక్షావిధానమునే యుంచేయెడల దానిని సకృత్తుగా నెంతో దుష్టమగు కేసులలో నర్తింపజేయవలెననియీ కమిటీవారు దెల్పుచున్నారు. కాని, దానిని సంపూర్ణముగ లేకుండజేయుటే ఉత్తమము జరిమానాల విధించినపుడు వానిని చెల్లించుటకు వ్యవధి నీయవలెననియు, దభాలవారిగా చెల్లించుటకును యేర్పాటుజేయవలెననియు, చెల్లించకున్న నెందుకు చెల్లించలేదో సమాధానము దీసుకొన్నతరువాతనే జెయిలుకు పంపవలెననియు యీ కమిటీవారు సలహా నిచ్చుచున్నారు. ఇదియు న్యాయధర్మమార్గానుసరణమునే నిరూపించుచున్నది. ఈ సలహాలను ప్రభుత్వమువారంగీకరించి ఆచరణలో బెట్టినయెడల జెయిల్ల జీవితమునందును మార్పు గల్గుననుటకు సందేహములేదు. ఈ సూచనలు మైసూరు సంస్థానమున కుద్దేశింపబడినను యితర సంస్థానములును, రాష్ట్రప్రభుత్వములును వీనియొక్క ఆచరణయోగ్యతను గురించి పరిశీలింపదగును.

అమెరికా కర్తవ్యము

రూజ్వెల్టు అధ్యక్షుడు నేడు గావింపదలచిన ప్రసంగమునందు, ప్రస్తుత సంగ్రామమున సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వము యెంతవరకు పాల్గొనునదియు ప్రకటింపబడునని పలువురు తలంచిరి. స్వయముగ వెంటనే యుద్ధమున దిగకపోయినను, బ్రిటనుకు ఆయుధసామగ్రినిదెచ్చి అందజేయుటకు అమెరికను యుద్ధనౌకల తైనాతీ యొసగుననియైన ప్రకటనను గావించునని భావించిరి. కర్నలునాక్సు స్టిమ్సను మొదలగు ప్రభుత్వనాయకు లందరును, ప్రజలయందు కనుకూలమగు ప్రచారము నిదివరకే గావించియుండిరి. కాని, రూజ్వెల్టు అధ్యక్షుడు తుది క్షణమున నా యుపన్యాసమును వాయిదా వేసుకొనెను.

ఈ మార్పునకు కారణము రాజకీయములేగాని ఇతరములై యుండజాలవు. బ్రిటిషు సప్లయినౌకలకు అమెరికను యుద్ధనౌకల తైనాతీ యొసగు ప్రకటనను గావించినవెంటనే జర్మను జలాంతర్గాములు అమెరికను నౌకలను గూడ ముంచివేయుటకు ప్రయత్నించుట సహజము. అందుచే యునైటెడుస్టేట్సు గూడ స్వయముగ యుద్ధమునకు దిగుటకు సిద్ధమగువరకును, అట్టి ప్రకటనను వెల్లడించుట యుచితముగాదు. అందుకు యునైటెడుస్టేట్సునం దవసరమగు సన్నాహములన్నియు ఇంకను పూర్తిగాకపోవుటయే రూజ్వెల్టుగారి యుపన్యాసము వాయిదాపడుటకు కారణమై యుండవలెను.

కాని యునైటెడుస్టేట్సు సాధ్యమైనంత త్వరలోనే తన నిర్ణయమును ప్రకటించునని చెప్పవచ్చును. అమెరికను నౌకాశాఖ మంత్రియగు కర్నలు నాక్సుగారు ఈ విషయమై నిరాలశ్యముగ నిశ్చయించుకొనవలసియున్నదని హెచ్చరించిరి. నాక్సుగారి యుద్దేశమున, అమెరికా సంయుక్తరాష్ట్రములకు ప్రస్తుతము మూడు మార్గములు మాత్రమే కలవు. "అందొకటి సైన్యముల నంపి నియంతలను నిరోధింప ప్రయత్నించుట. రెండవది, ఇతర ప్రపంచముతో తమకు సంబంధము లేదని యూరకొనుట. మూడవది. నియంతలకు లొంగిపోవుట." తుది రెండు మార్గములును, స్వాతంత్ర్య ప్రియులగువారెవ్వరును అంగీకరింపజాలరు. అందుచే యిక నియంతల నెదుర్చుట కంటె వారికి మార్గాంతర మెద్దియు లేదు.

హాలీఫాక్సుప్రభువు చెప్పినట్లు, బ్రిటనుకు నౌకలసహాయ మత్యవసరము. అట్లాంటికు మహాసముద్రమున నెలకు సుమారు 5 లక్షల టన్నుల పరిమాణము గల నౌకలు మునిగిపోవుచున్నవి. ఈ విధముగనైనచో, కాలక్రమమున బ్రిటను శక్తి క్షీణించిపోవును. ప్రస్తుతము బ్రిటనుకు సామగ్రుల దెచ్చుకొనుటకును యుద్ధరంగములలో శత్రువుల వెదకి పట్టుకొనుటకునుగూడ ఒక్క బ్రిటిషు నౌకాదళమే పనిచేయవలసియున్నది. యెంతటి బలవత్తరమగు నౌకాదళమునకైనను ఇది సుసాధ్యముగాదు. అమెరికను నౌకాదళములు గూడ తోడైనయెడల అక్సిసురాజ్యముల నోడించుట సులభము. రూజ్వెల్టు అధ్యక్షుడందు కనుకూల తరుణముకొరకు ఎదురు చూచుచున్నాడు.

అక్షరాస్యత

నిరక్షరత్వముపోయిఅక్షరాస్యుల సంఖ్య యెక్కువైనపుడు దేశము సర్వవిధములను అభివృద్ధి గాంచును. గత దశాబ్దములోకన్న యీ దశాబ్దములో నీసంఖ్య కొలది మాత్రమెక్కువైనట్లు జనాభాలెక్కలబట్టి గాన్పించినను, యిది ఒక సమాలోచనతో జరుగవలెను. ఈ విషయమున పంజాబురాష్ట్రము ఆవిధముగ పనిజేయుచున్నటుల 1939-40 నివేదికనుబట్టి గాన్పించుచున్నది. వయోజన విద్యాభివృద్ధి నొక పంచవర్ష ప్రణాళికతోపనిజేయుటకు నారాష్ట్రప్రభుత్వము 22,800 రూపాయల గ్రాంటునిచ్చి, ఆ రాష్ట్రమునందలి లిపులన్నింటిలోను 308,000 బాలశిక్షల కాపీలను, 56,600 యితర పుస్తకములను కొని ప్రోత్సహించెను. వయోజనవిద్యాలయములను, కేంద్రములను స్థాపించిరి. అట్టివి 50 నుండి 201 కి పెరిగెను. "ప్రతివారు ఒకరికి బోధించవలెను." అను పద్ధతి నీకేంద్రములందు పని జరుగుచున్నది. ఇట్టి అక్షరాస్యప్రబోధక సమితులు ప్రతి జిల్లాలోను, తాలూకాలోను గ్రామములోను పనిచేయుచున్నవి. ఈ ఉద్యమము స్త్రీలలో వ్యాపించుటయు శుభప్రదము. ఈ రాష్ట్రమునం దవలంబింపబడిన విధానమితరరాష్ట్రముల కాదర్శముగ నుండునని నిస్సంశయముగ జెప్పవచ్చును.

పాకిస్థాన్: కాంగ్రెసు

ఆచార్యకృపాలినీ వివరణము

సాంఘికసమస్యపరిష్కారమార్గసూచన

బ్రిటిషు ప్రభుత్వబాధ్యత

నాగపూరు, మే 12:—

ముస్లింలీగువారి పాకిస్తాను స్కీమును గురించి కాంగ్రెసువారి అభిప్రాయమేమని మా విలేఖరి భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శియైన ఆచార్య కృపాలనీగారి నడుగగా కృపాలనీగారిలాగు చెప్పారు.

"ముస్లింలీగువారు పాకిస్తానును గురించి నిర్ధారణగా వకస్కీమును కాంగ్రెసువారికి పంపివుండలేదు. అది నిర్ధారణలేకుండావుంది; గనక దాని మీద అభిప్రాయమును తెలుపడానికి వీల్లేదు. ఇప్పుడు ఇండియాలో ప్రభుత్వాధికారమును బ్రిటిషువారు చెలాయిస్తున్నారు గాని కాంగ్రెసువారు చెలాయించడంలేదు. గనక పాకిస్తాను మొదలైన స్కీములను ఆమోదించవలసిన బ్రిటిషు దొరతనంవారినే ముస్లింలీగువారు కోరవలెను.

ఇది ఒక కొత్తసంస్థానం అవుతుంది

దానికి వారు అంగీకరిస్తే ఇప్పుడు యిండియాలో వున్న స్వదేశీ సంస్థానములతోపాటు పాకిస్తాను అనే మరివక కొత్త సంస్థానం కూడా యేర్పడుతుంది. ఇప్పుడు ఇండియాలో 650 స్వదేశీ సంస్థానాలున్నాయి ఇది 651 వ సంస్థానం అవుతుంది. ఇండియా దేశంలో అయికమత్యం కలగడానికి యీ యీ సంస్థానాలవల్ల ప్రతిబంధకం యేలాగు కలగడం లేదో ఆలాగే పాకిస్తానువల్ల కూడా కలగదు. జిన్నాగారి వుత్తరం సరియైన చిరునామాదారును వుద్దేశించి వ్రాయబడలేదు.

పాకిస్తాను విషయాలను ముస్లింలీగువారు ప్రకటించినట్టయితే రాజకీయంగాను, ఆర్థికంగాను, సాంఘికంగాను, మతవిషయంగాను కూడా అది ఆచరణసాధ్యమైనది కాదని అందరికి వెంటనే స్పష్టంగా తెలుస్తుంది. పాకిస్థానువల్ల యిప్పుడున్న వివాదలు మరింత అధికమవుతాయి గనకనే వివరాలను ప్రకటించవలసిందని రాజేంద్రప్రసాదుగారు చెప్పారు.

ఇప్పుడు ఇండియాలో నున్న పరిస్థితులలో చాలా చిక్కు కలిగాయని అమెరికాగన్నారు. ఇవన్నీ కల్పించబడినవే గాని స్వతస్సిద్ధమైనవికావు. వీటిని కలుగజేసినవారే వీటిని తొలగించగలరు. వాటిని తొలగించడం తమకు అనుకూలమని వారికి తోస్తే వారు వాటిని తొలగిస్తారు. అవసరం కలిగినపుడు బ్రిటిషువారితో కలియడానికి ఇంగ్లీషువారు అంగీకరించారు. ఈలాగు భిన్నదేశాల వారే కలియగలిగినపుడు భిన్న సంఘాలవారు కలియడానికేమీ అభ్యంతరం వుండదు. గాని ఆలాగు కలియడానికి పుడు యేర్పడిన అభ్యంతరాలన్నిటినిముందుగా తొలగించవలెను. ఇండియాలో వున్న వేరువేరు సంఘాలమధ్య యేర్పడిన విభేదాలను తొలగించడం అసంభవం అని అమెరికాగన్నారు. 150 యేళ్లనుంచి బ్రిటిషువారు యిండియాను పరిపాలిస్తూన్నారు. ఈ 150 యేళ్లను వారు ఇండియాలోని వివిధసంఘాలవారి వివాదలను పరిష్కరించజాలనప్పుడు యిండియాలో బ్రిటిషు ప్రభుత్వం వుండడానికి తగిన కారణం కూడా లేకుండా పోతుంది. వారు ప్రభుత్వాధికారమును వదిలేస్తే యీ విభేదాలను తొలగించడాని కితరులు ప్రయత్నించడానికి వీలు కలుగుతుంది.

బ్రిటిషువారి మరతుల కంగీకరించి కాంగ్రెసువారు యుద్ధములో బ్రిటిషువారికి సహాయం చేయుటవల్ల ఇండియాలో సాంఘిక సమస్యతొలగదుగాని ఈలాగు చేస్తే కాంగ్రెసు అంతరించి పోతుంది అని గాంధిమహాత్ముడే చెప్పాడు. ఇప్పుడు కాంగ్రెసువారవలంబిస్తూవున్న పద్ధతివల్ల అది సజీవంగా వుంది. సత్యాగ్రహంముగిసిన తరువాత కాంగ్రెసుకుబలం చాలా అధికమవుతుందని నెనుక జరిగిన సంగతులవల్లనే తెలుస్తూవుంది. సత్యాగ్రహం జరిగిన ప్రతిచోటను మొదటి కాంగ్రెసుకు బలంతగ్గినట్లే కనబడేదిగాని అది ముగిసేసరికి కాంగ్రెసుకు బలం చాలా అధికమవుతూనేవుంది. ఈసారికూడా ఆలాగే కాంగ్రెసుయొక్క బలమూ ప్రతిష్టాకూడా చాలా అధికమవుతాయి. అపుడు కాంగ్రెసువారు సాంఘిక సమస్యనుకూడా పరిష్కరించగలుగుతారు.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

హెర్ హెస్సుగారు జర్మనీనుండి పారిపోయి, ఆంగ్లదేశంలోవచ్చి దిగటం ప్రపంచానికంతా విస్మయరంగ వున్నదంటే ఆశ్చర్యంలేదు. హెస్సు 20 యేండ్లుగా హిట్లరుకు నమ్మినబంటుగా వుంటున్నాడు. హిట్లరు కష్టసుఖాలు అన్నిటిలోనూ పాల్గొన్నాడు; హిట్లరుకూడా అతనిని పరమ విశ్వాసంతో "తన నెయ్యము" "తనమిత్రుడు తనసఖుండు" అనేవిధంగానే పరిగణిస్తూ ఆదరిస్తున్నాడు.

* * *

ఒక్క హిట్లరుకేగాక, జర్మనీలో ప్రజలందరకూ గూడ, హెర్ హెస్సు అంటే అత్యంతమైన గౌరవం. చాల పెద్దమనిషి అని, నీతికోసం, నియమంకోసం ప్రాకులాడేవాడనీ, స్వపక్షంవారే గాక పరపక్షంవారు గూడా అంగీకరిస్తూ వుండేవారు. ఎక్కడైనా బహిరంగ సభలలో ఉపన్యాసాలు జరిగినప్పుడు హెర్ హెస్సు మాటలాడుతున్నాడంటే సభలో చెలరేగే హర్షధ్వనులకు మితియుండేదిగాదు. హిట్లరు తరువాత ప్రజలకు హెస్సు అంటే వుండే అభిమానం, ఇంకొరంటే లేదు.

* * *

తనకు విశ్వాసపాత్రుడు ప్రజలకు అభిమానపాత్రుడు అవటంవల్ల, హిట్లరు, అంతవరకు తన ఆంతరంగిక కార్యదర్శిగావుంటున్న హెస్సుగారిని, తనకు, గోరింగునకు తరువాత జర్మను సామ్రాజ్యానికి నియంతగా, యుద్ధారంభంలోనే ప్రకటించాడు. నాజీ జర్మనీకి మూలాధారమని చెప్పదగిన, అంతటి మహానాయకుడే, పారిపోయివచ్చి ఈ సమయంలో శత్రుదేశమగు ఇంగ్లండుకు చేరాడంటే,—నిజంగా ఇంతకంటె విస్మయం ఏముంటుంది.

* * *

అయితే హెర్ హెస్సు యెందుకిలా రావలసివచ్చిందనే విషయాన్నిగురించి పలువురు పలువిధాలుగా అంటున్నారు. హిట్లరుకు హెస్సుకూ కలహాలేర్పడ్డాయనీ, హెస్సును చంపివేయడానికి హిట్లరు వుత్తరువు చేయనున్నాడను భయంవలన, అతడు ఇంగ్లండుకు పారిపోయివచ్చాడని కొందరంటారు. అతనికి చిత్తచాంచల్యంగలిగి,ఉన్మాదస్థితిలో విమానమెక్కి బ్రిటనుకు వెళ్లాడని జర్మనులంటున్నారు. అదీగాదు ఇదీగాదు మంత్రి యుంగంధరుడు ఫిల్లీకివెళ్లినటుల హెర్ హెస్సు ఇపుడు ఇంగ్లాండులోదిగెననీ, ఇదిఅంతా నాజీల కపటకృత్యమనీ మరి కొందరంటున్నారు.

* * *

ఇదంతా నాజీల కుతంత్రంలో ఒకభాగమేననే వారి అభిప్రాయాలకు తెలుగు ప్రబంధాలలోను కావ్యాలలోను నాటకాలలోను, తప్ప నిత్యవ్యవహారాలలో యెక్కడా పోలికలు కనుపించవు. అంతేగాక నాజీ రహస్యాలన్నీ తెలిసిన హెర్. హెస్సువంటి వాడిని యేపని మీద నాపనే, ప్రస్తుతయుద్ధపరిస్థితులలో ఆంగ్లదేశానికి పంపటం యెంతప్రమాదకరమో నాజీలకు తెలియనిదిగాదు. అతని వద్దనున్న రహస్యాలు బ్రిటిషు అధికారులు తెలుసుకోగలిగితే జర్మనుల విజయాలన్నీ ఒక్కక్షణంలో పరాజయాలుగా మారవచ్చు. అందుచే, హెస్సు ఆ గమనాన్ని నాజీ తంత్రమని అనుకోడానికి సాక్ష్యం శూన్యమనియే చెప్పాలి.

* * *

హెర్ హెస్సుకు చిత్తచాంచల్యపు నిదర్శనా లేమీలేవని ఆంగ్లదేశంలో అతనిని చూచినవారు, మాట్లాడినవారు, వైద్యశాస్త్రజ్ఞులు గూడా అంటున్నారు. కావున, హెస్సుకు పిచ్చిపట్టిందనే నాజీ ఆరోపణను గూడ త్రోసివేయవలసే వుంటుంది. అయితే పిచ్చులలో అనేకవిధాలున్నాయి. పైకి బాగానే మాటలాడవచ్చు, అన్నిపనులు బాగానే చేసుకోవచ్చు, కాని కొన్నివిషయాలలో అతిధోరణిగలిగి పిచ్చిగా వ్యవహరించుచుండవచ్చు. హెర్ హెస్సుకు పిచ్చియెత్తి యుండవచ్చునని, నాజీలేగాదు—అమెరికాలో బ్రిటిషు రాయబారిగ నున్న హాలీఫాక్సు ప్రభువు గూడా అనడానికి బహుళా యిదియే కారణమై యుంటుంది.

* * *

ప్రస్తుత యుద్ధ పద్ధతులవలన ఆంగ్లదేశంలో గలుగుచున్న జననష్టం, సామ్రాజ్య విచ్ఛిత్తి చూసి హెస్సుగారి మనసు వ్యాకులమై, శాంతికొరకు పరితపిస్తున్నాడనీ, అదే అతి ధోరణిగా మారిందనీ జర్మనులు అధికారులంటున్నారు. నాజీ నాయకులకు అందులో మొదటి నుండీ స్వదేశంలోను, విదేశాలలోనూ నాజీ క్రౌర్యాల నన్నిటినీ చూస్తున్న హెస్సువంటి ప్రధాననాయకులు ఇప్పుడు యుద్ధంలో జరుగుచున్న దారుణ కృత్యాలు చూచి పశ్చాత్తాప పడుచున్నారంటే ఆదీ విస్మయంగానే ఉంటుంది.

* * *

వీనికంటె హెస్సుగారికి హిట్లరుకు వివాదాలు సంభవించియుంటాయనే ఆరోపణకు ఇటువంటి పూర్వపక్షాలేవీ లేవు. హిట్లరుతో వివాదం అంటే, మరణమని వేరేచెప్పనక్కర్లేదు. ఇదివరకు అనేకమార్లు, హిట్లరుకు ఆగ్రహం గలిగించిన నాజీనాయకు లనేకులు, అర్ధరాత్రివేళ, ఒక నిముషమన్నా వ్యవధియెసగకుండా, హిట్లరుయొక్క కింకరుల రివాల్వరు గుండ్లకు గురియయ్యారు. ఆతని పట్టలు హెస్సుగారికి దెలిసినట్లితరులకు తెలియవు. అందుచేతనే అతడు సకాలంలోనే సాహసించి విమానంయెక్కివచ్చి ఆంగ్లదేశంలోపడి ప్రాణాలురక్షించుకొనగల్గివుండాలి.

* * *

మదరాసు నగరంలో పేదవారికి చిన్నగుమాస్తాలకు ఋణాలిచ్చి, నెలనెలకు వారి యింటివద్దనో కచేరివద్దనో ధరణాకూర్చొని విపరీతమగు వడ్డీలు వసూలుచేయు ఋణదాతలసంఖ్య నానాటికి హెచ్చిపోతున్నది. కొన్ని సందర్భాలలో జబ్బుయివ్వలేని ఋణస్థులను వారి కుటుంబాలను ఋణదాతలు హింసించుచున్నట్లు గూడ ప్రభుత్వంవారికి ఫిర్యాదులు వచ్చినందున యీ దుర్నయమును తొలగించుటకు ఒక చట్టం చేయ ప్రకటించిరి. ఋణదాతలలో పఠానులు ఎక్కువగుటచే వారు మహమ్మదీయ 'మతస్థులయినందున క్రొత్తశాసనము మదరాసు ముస్లిములీగువారు దీనికాక్షేపించుచున్నారు. సంఘానికి అపచారం జరుగుచున్నపుడు దానినితొలగించుటకు తగుచర్య దీసికోడం ప్రభుత్వధర్మం.

* * *

ఈ ఋణదాతలు చేయుచున్న అన్యాయాలనరించి మదరాసు బహిరంగసభలలో చాలాఆందోళన జరిగింది. మైపాడు రెడ్లు కార్పొరేషను పాకీవారికి ఋణాలాసంగి, వారిజీతాలు మొత్తము ఋణంక్రింద తీసుకొని వారికేమీలేకుండా చేస్తున్నారని గగ్గోలుపుట్టింది. ఇన్వలేని వారిని ఒక రిద్దరిని హింసిస్తే,యితరులుత్వరగ యిచ్చేస్తారనుభావం ఋణదాతల కుంటుంది. ఆ హింసించడంలోపఠానులది పైచేయి. వారి పైసాక్ష్యం దొరకుట కూడా కష్టమే. అందుచేత అట్లా దౌర్జన్యం చేస్తారనే అనుమానం ఉన్నవారిని మదరాసునుండి పంపివేయుటకు కమిషనరుగారికి అధికారం యిస్తూ యీ చట్టం చేయదలచిరి. ఇందులో మదరాసు చెంగల్పట్టు, ఉత్తరార్కాడు, నెల్లూరు జిల్లాల నివాసులు కానివారినే యిట్లు తరిమివేయవచ్చునని గలదు. తమజాకీ ఎలాగైనా రాబట్టాలను స్వార్థంతో అసహాయులను పేదవారిని హింసించుటయందు పఠాను లెంతో,రెట్లూఅంతే. కాదూపోదూ అంటే వారు చేసేహింసలో ఒకడిగ్రీ వ్యత్యాసం ఉండవచ్చు. అందుచే, ప్రభుత్వంవారు యీనాల్గుజిల్లాలనివాసులను మినహాయించి తక్కిన వారికే చట్టం వర్తింపచేయుట కన్న యీమినహాయింపు తొలగించి, అన్యాయం చేయువారందరికి వర్తింపచేస్తే బాగుంటుంది. అపుడు పఠానులప్రతికూలంగా మాత్రమే యీచట్టం చేసేరను ముస్లిములీగు విమర్శకు తావుండదు.

* * *

ముస్లిములీగువారి ఆక్షేపణలో చట్టసూత్రములకే ఆక్షేపణతెల్పుచు ముద్దాయి నేరం రుజువయ్యేవరకు నేరస్థుడుగ ఎంచరాదని శ్రీరంగనీగులు చెప్పుచున్నారు. కేవలం అవమానంతో కమిషనరుగారు ముద్దాయిని మదరాసు విడచిపొమ్మని ఉత్తరువు చేయడం న్యాయం కాదంటున్నారు లీగువారు. ఈ అనుమానింపబడినవారు దౌర్జన్యానికి గడంగుచున్నారని కదా నేరం?. అట్టి వారిపై సాక్ష్యము చెప్పుటకు అందరు భయపడుతారు కనుక సాక్ష్యము దొరకదు. అందుచే, ముద్దాయి నిజముగా అట్టివాడు కాకున్నచో, సులభంగా తన కనుకూలమగు సాక్ష్యం సంపాదించుకో వచ్చును అందుకు ఆక్షేపణ ఏమి వుండనక్కరలేదు. ఈచట్టం మదరాసు, చంగల్పట్టు, ఉత్తరార్కాడు నెల్లూరుజిల్లా నివాసులు కానివారందరికి, వారు పఠానులైనా కాకపోయినా సరే, వర్తింపజేయాలని ముస్లిములీగువారు కోరుచున్నారు. చట్టంలో పఠానులను మాత్రమే శిక్షిస్తామనిలేదు. లీగువారు కోరిన ప్రకారమేయున్నది. అయితే యీ దుర్నయం చేస్తున్నవారు పఠానులే ఎక్కువమంది యున్నట్లు తెలియవచ్చినదని చట్టం కారణోద్దేశములలో తెలిపిరి. ఆమాట లీగువారు కాదనగలరా? దానా దీనా ముస్లిములీగువారు కోరేదేమిటంటే, చట్టంలో ముఖ్యమగు క్లాజేగో, దానినే తీసివేయమన్నారు. అంటే దౌర్జన్యానికి గడంగునని అనుమానంగల వారిని నగరంనుండి తరిమివేయుటకు కమిషనరుకి అధికారంయిచ్చు నిబంధనయే తీసివేయ మని లీగువారి సూచన. ఇంక చట్టం ఎందుకో. యీచట్టం ఎంతత్వరగా ఆమలు జరిపి సంఘానికి చీడపురుగులుగానున్న యీ ఋణదాతలను నగరంనుండి తొలగిస్తే అంతమంచిది.

రష్యాతో హిట్లరు సన్నిహితసంబంధము

హెస్సుపరారీకి కారణమా?

అమెరికాలో సూచనలు

చర్చిలు ప్రధాని మాట్లాడునా?

న్యూయార్కు, మే 14:—

సోమవారము మధ్యాహ్నము అలస్యముగా ప్రకటింపబడు వార్తాపత్రికలలో మొదట హెర్ హెస్సు పరారీవిషయమై పెద్ద అక్షరములతో ప్రకటింపబడెను. అప్పటినుండియు పత్రికలన్నియు హెస్సు విషయములతో నిండియున్నవి. రాత్రి యిందు విషయమై బ్రాడ్ కాస్టులో సంగబడెను. నేటి ఉదయము పత్రికలలో గూడ ఈ విషయముతోనే పత్రికలు నిండియున్నవి.

హెస్సు పరారీ విషయము వదంతులు, ఊహలు, జర్మనీ అధికారుల ప్రకటనలు ఊహాపోహలుచేయుచుండను, బర్లిను నుండి వచ్చినవార్తలతో ఉదయము పత్రికలు నిండియున్నవి.

పార్టీలో కలహములు కలుగుటవలన హెస్సు పోవలసినవాడయ్యెననియు, రష్యాతో హిట్లరు సన్నిహితసంబంధములు కలుగజేసికొనదలచుటచేత హెస్సుకు హిట్లరుకు విభేదము లుదయించెననియు ఒక సూచన గావింపబడినది.

ఇందువలన కలుగు ఫలితమునుగూర్చియు, నాజీపార్టీలో ఉదయించిన విభేదములను గూర్చియు పత్రికలుసంపాదకీయవ్యాసములు వ్రాసినవి. నాజీపార్టీలో చీలికకలిగినట్లు ఇది ప్రథమచిహ్నమని కొందరు చెప్పుచున్నను, విభేదము హెచ్చవలెనను కోర్కెలతోకూడిన ఊహలు చేయుట పనికిరాదని ముఖ్యముగా రేడియో వ్యాఖ్యాతలు చెప్పుచున్నారు.

చర్చిలు హెస్సుతో మాట్లాడవచ్చుననిన్యూయార్కుటైమ్సు ఒకవార్తను ముఖ్యస్థానములో ప్రచురించుచున్నది. హిట్లరు పార్టీ నాయకులతో సభ గావించుచున్నాడను వార్తను యితరపత్రికలు ప్రచురించుచున్నవి. హెస్ ఉదంతమువలన వాషింగ్టనందలి అధికారులు చికాకులై యున్నారని న్యూయార్కు టైమ్సు వ్రాయుచున్నది. హెస్ పరారీకిని, ప్రెసిడెంటు రూజ్వెల్టు పాన్ అమెరికను సభలో గావింపవలసిన ఉపన్యాసము రద్దయటకును యేదో సంబంధము కలదని హెరల్డు ట్రిబ్యూన్ వాషింగ్టన్ విలేఖరి వ్రాయుచున్నాడు.

హెస్సుగారేదో వ్రాస్తున్నారు

లండన్, మే 14.—

హెస్సుగారు లండనుదగ్గర ఒక రహస్యస్థలములో నుంచబడిరి. కలము, కాగితము చేత పుచ్చుకొనివ్రాయుటతోనే వారెక్కువ కాలము గడుపుచున్నారు. నాజీపార్టీకి తనకు ఎట్లు చీలిక యేర్పడెను విషయమే వారు వ్రాయుచున్నారో లేక వేరే ఏమైన వ్రాయుచున్నారో ప్రభుత్వం వారు బయట పెట్టుటలేదు.

అహమ్మదాబాదు కర్ఫ్యూ ఉత్తరువు

అహమ్మదాబాదు, మే 14:—

ఇచట కర్ఫ్యూ ఉత్తరువు యింకోవారం వరకు అమలునందుండునని ప్రకటించబడెను. (అ. ప్రె.)

మహాదేవదేశాయిగారు

వార్ధా, మే 14:—

మహాదేవదేశాయిగారును, బొంబాయి రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులగు ఠాకూరాయి దేశాయిగారును నేడు వచ్చిరి.

బజాజుగారి అనారోగ్యము

జమ్నాలాలుబజాజుగారు నాగపూరుజెయిలులో అనారోగ్యంగా ఉన్నారు. రోజు జ్వరంవస్తున్నది. 30 పౌనులు బరువు తగ్గిరి. సేవాగ్రాం ఆశ్రమంనైద్యులగు డా॥ దాసుగారు జెయిలు అధికారుల అనుమతిపై వారికి చికిత్సచేయుచున్నారు. (అ. ప్రె.)

హెలిగోలాండుపై బ్రిటిషుదాడి

లండను, మే 14:—

ఆ హెలిగోలాండు ద్వీపముపై బ్రిటిషు బాంబరు విమానాలు నిన్నరాత్రి దాడిసలిపి పెద్దరకం బాంబులు వేసినవని జర్మను రేడియో ప్రకటించెను.

కొద్దివందల అడుగుల ఎత్తునుండే చాల బాంబులు సురక్షితంగలుప్రేల్చి చాలనష్టం కలిగించినట్లు లండనుకు వార్త వచ్చెను.

హాలండు ప్రాంతములపైని బ్రిటానిలో సెంటునాలరి శిబిరంపైనికూడ పగలే బాంబులువేసి చాలస్థీనురులను ముంచిరి. మంగళవారంరాత్రి వాతావరణంబాగులేదు. అయినా ఓస్టెండు విమానాశ్రయముపై దాడి సలిపిరి.

హెర్ హెస్ కు హిట్లరుపై ద్వేషంకలిగింది

జర్మనీలో ఉంటే చంపివేస్తారని హెర్ హెస్ కు భయం

జర్మను ప్రభుత్వవర్గంలో కుళ్లుపుట్టింది

హెర్ హెస్ కు మతి ఏమిన్నీ చలించలేదు

కామన్సు సభలో ప్రశ్నలు

బ్రిటిషుప్రధాని హెస్ విషయమై మరొకప్రకటన చేయును

లండను, మే 13:—

హెర్ హెస్ ను డాక్టర్లు పరీక్షించారు. ఆయనకు మతి భ్రమణ మేమిన్నీ లేదు.

బ్రిటిషుప్రధాని చర్చిలుగారు యీవిషయమై కామన్సుసభలో ఇట్లు చెప్పిరి:— జర్మనీనుండి హెస్ హెస్ ఇంగ్లండుకు వచ్చిన సందర్భకారణములగూర్చి వేరొక ప్రకటన త్వరలోనే చేయబడును.

బ్రిటిషు ప్రచురణ శాఖామంత్రియగు డఫ్ కూపరుగారు లండనులో ఒక వోటింగులో ఉపన్యసిస్తు ఇట్లు చెప్పిరి.

హిట్లరుకు హెస్సుకు అభిప్రాయభేదాలు స్పష్టంగా కలిగినవి. హిట్లరుతో ఎదిరించిన వారినందరిని 30-6-33 సంll లో హిట్లరు చంపియున్నాడు. ఆ రీతిగానే తన్నుకూడా హిట్లరు ఇప్పుడు చంపివేస్తాడనే భయం పుట్టి హెర్ హెస్ ఇంగ్లండుకు పారిపోయి వచ్చినాడు.

హెర్ హెస్సుకు ఆస్పత్రిలో కాలక్షేపంకొరకై నవలలు ఇచ్చారు. భూగోళ శాస్త్రపత్రికలను చాలా చదువుతున్నాడు. వ్రాసికొనేటందుకు కాగితాలు కలాలు ఇచ్చారు - ఏవో చాలా కాగితాలు వ్రాసుకుంటున్నాడు. నిద్రపోనున్నాడు. అలసట నొందినట్లు ఉన్నాడు.

హెస్సుగూర్చి బ్రిటిషుప్రధాని ప్రకటన

లండను, మే 13:—

హిట్లరుయొక్క కుడిభుజ మైనట్టియు, జర్మనీలోని నాయక ప్రముఖు డైనట్టియు ఇంగ్లాండులో దిగి యుద్ధఖైదిగా యిప్పుడు పట్టుబడినట్టియు హెర్ హెస్ గారి విషయమై మరొక ప్రకటన చేసెదరా యని బ్రిటిషు ప్రధానియగు చర్చిల్లుగారిని అడుగగా గతరాత్రిచేసిన ప్రకటనకంటె కొత్త విషయాలు లేవన్నారు.

హెస్ గారు ఇంగ్లాండుకు విచ్చేసిన విషయమై మరొక ప్రకటన త్వరలోనే చేయబడును అని చర్చిల్లుగారు నేడు కామన్సు సభలో చెప్పిరి:—

కార్మికపక్ష సభ్యులను లెయిసన్ గారిట్లు అడిగిరి. హెర్ హెస్సు చిత్తచాంచల్యంతో ఉన్నాడని జర్మనురేడియోలో ప్రకటించిన మాట నిజమేనా! ఈ వార్తను గురించి నేర్పుతో కొంత ఊహాసామర్థ్యంతో పని చేయవలసియున్నది.

చర్చిల్లుగారిట్లు చెప్పిరి:—ఒకొక్కప్పుడు ప్రత్యక్షంగా కొన్ని విపరీతములు జరుగుచుండినప్పుడు మనిషియొక్క మనస్సు పరిభ్రమణ పొందుతూ ఉంటుంది. మనస్సు పరిపరి విధాలుగా పరుగెత్తుతుంది. ఈతని చిత్తవృత్తి ఆవిధంగాఉంది. (సభలోనవ్వు)

కొందరు సభ్యులు చర్చిల్లు నుద్దేశించి యిట్లు చెప్పిరి:—అయిరోపా ఖండమును నాశనంచేస్తున్న హిట్లరుకు యితడు కుడిభుజం అనేసంగతి మరువకండి.

ఇతడు గ్లాస్గోఆస్పత్రిలో మకాయుచేసి యున్నాడనే మాట ప్రకటించడం చాలా తప్పు. ఎందువల్లనగా, గ్లాస్గోనగరము మీదనే పగతీర్చుకొనుటకు జర్మనులు బాంబువేయగలరు.

చర్చిల్లుగారు:—అతడు గ్లాస్గోనగరములోనే స్థిరంగా ఉండడుగదా?

నాజీపార్టీలో స్పర్ధలే కారణం

లండనులోజరిగినఒకమీటింగులో బ్రిటిషు ప్రచురణశాఖామంత్రి యగు డఫ్ కూపరుగారు పన్యసించుచు ఇట్లు చెప్పిరి:—జర్మను ప్రముఖుడైన హెర్ హెస్సు ఇంగ్లాండుకు వచ్చినాడు. అతని తత్వం ఎటువంటిదైనప్పటికి, అతనికి యింగ్లండులో అతిథి సత్కారలోపములు జరుగవు.

ఇరవై జర్మనీని విడనాడి యిచటకు రావడం చూడగా నాజీపార్టీలో కలతలు విభేదాలు ఏర్పడినట్లు తెలియుచున్నది. 1933 జూనుసెల 30 తేదీని హిట్లరు తన పార్టీవారినే చాలామందిని ఒక్కరాత్రిలో సంహరించెను. అప్పటినుండియు నాజీపార్టీలో కలతలు ఏర్పడసాగెను. జర్మనీలోహిట్లరుకు ఇతడు విశ్వాసపాత్రుడై యుండెనను ఆపాడు జర్మనీ రాజ్యమును విడిచిపెట్టి స్వతంత్రరాజ్యమైన ఇంగ్లండుకు రావలెనని కోరి వచ్చినాడు. ఇది శుభవార్త.

ఖైదీగా ఉన్నాడు

హెస్సు యుద్ధఖైదీగా ఒకచోటకుచేర్చబడెను. ఆయన ఉండేచోటు అతిరహస్యంగా ఉంచబడును. ఆయనవద్దకు ఎవరినీ చూడకూడదు. అతడు ఏదైనా ఒక తటస్థ రాజ్యానికి వెళ్లిఉండినట్లయితే నాజీలు అతనిని చంపివేసేవారు. హెస్సు యీవిధంగా జర్మనీనుండి పారిపోయి వచ్చినప్పటికి, జర్మనురేడియోలు యీవిషయమై ఏమీ పస్తావించడంలేదు.

హెస్సుయొక్క కాలక్షేపము

ఆస్పత్రిలో హెస్సుపరుండియున్నాడు. ఖుషీగా ఉత్సాహంగానే వున్నాడు. సామాన్యంగా సైనికులకు యిచ్చే దుస్తులు యివ్వబడినవి. పండ్లుతోమే బ్రష్ యివ్వబడింది. విశ్రాంతితీసికోవడం, నిద్రపోవడం, భూగోళశాస్త్రపత్రికలను చదవడం ఇదేపని మంచి నవలలు ఆయనకు యిచ్చారు. వ్రాసికొనే కలాలు కాగితాలు యిచ్చారు. చాలా కాగితాలు వ్రాస్తున్నాడు. ఆస్పత్రిలో యిచ్చే ఆహారం అనగా కోడిపెట్టమాంసం, పరిఅన్నం భోంచేస్తున్నాడు. ఇదివరకు వలె హెస్సుగారు బయటకు షికారుపోవడం మానివేసినానన్నిన్ని, ఆఫీసు పనిలోనే ఎక్కువగా మునిగి ఉంటున్నాననిన్ని కిర్కు పాట్రికుగారితో అన్నారు. కిర్కుపాట్రికుగారు ఇదివరలో జర్మనీయందున్న బ్రిటిష్ రాయబారికార్యాలయంలో పనిచేసి యుండిరి.

900 మైళ్లు దూరం తానే నిమానాన్ని నడిపించుకొని వచ్చినందువల్ల అలసట జెంది యున్నాడు. చీకట్లో ఆకాశగోడుగుతో క్రిందికి దిగినారు. ఆకాశగోడుగుతో ఇదివర కెప్పుడూ క్రిందికి వారు దిగలేదు.

పట్టుపడినప్పటికథ

రుడాల్ఫు హెస్సుగారు మాక్లీను అను రైతుయొక్క పొలంలో దిగిన పిమ్మట ఆ రయితు ఇంట్లోనే ఉంచబడిరి. అప్పుడు ఆ రయితుయింటివద్ద (1) జాక్ పీటర్సను, (2) రాబర్టు గిబ్సను అనువారిద్దరు కాపలా వేయుచుండిరి. "నావిమానంలో బాంబులు లేవు" అని హెస్సుగారు ఆజవానులతో చెప్పిరట. జర్మనీలోని ఆస్బుబర్గునుండి స్కాట్లాండుకు విమానంమీద వచ్చుటకు త్రోవచూపించే పటముమీత్రము నీలంపెన్సలు గీతలతో వారి వద్దఉండెను. సేనిదివరకెన్నడు ఇంగ్లాండు వచ్చియుండలేదు కాని నాకిప్పుడేమీకష్టము లేదు" అని హెస్సు చెప్పెను.

ఆ జవానులలో ఒక డిట్లు చెప్పెను:— ఆయన చాలా నిదానస్తుడు. సిగరెట్లు కాలుస్తూరా అని చేతికివ్వబోతే, "నేను సిగరెట్లు కాల్చను" అని జవాబు చెప్పారు. పాలు సమృద్ధిగా యిక్కడలభిస్తున్నందుకు సంతోషించి ఒకగ్లాసు పాలు త్రాగెనాడు. ఆయన చాలా సేపు విమానంలో కూర్చుండుటవల్ల ఒళ్లంతా నొప్పులుగానున్నవన్నారు. కాలి మడిమవద్ద చాలా నొప్పిగాఉన్నదన్నారు. ఆయనమెడలో ఫోటోలు తీసే కెమెరా పెట్టి ఉంది. కాని నేను ఫోటోలు ఏమీ తీయలేదు అని అన్నారు.

మాక్లీనుగారింటినుంచి జల్లిపోవునప్పుడు ఒకగిన్నెలో పాలు తాగి ఆగిన్నెను వారికి బహుమానంగా, జ్ఞాపకార్థంగా యిచ్చివేశారు. మాత్రలు, గుళికలు వలె ఆహారపదార్థాతుపులు సంపుటిచేయబడినవి వారివద్ద కలవు. తన విమానంలో మరొక పెట్రోలు టాంకును యిందుకై నా మంచిదని అధికంగా ఉంచుకున్నాడు. కాని, దానిని అటుతర్వాత సముద్రంలో పారవేసినారు. తాను దిగదలంచిన చోట విమానమును వలయాకారంగా తిప్పిన పిమ్మట క్రిందకు దిగినాడు. అటుపిమ్మట కొన్నివేల అడుగుల యెత్తునుండి ఆకాశగొడుగుతో క్రిందికి దిగెను. దిగేటప్పుడు తానావిమానమును తలక్రిందుచేసి దిగినాడు. విమానపు ఇంజనుకు మర త్రిప్పి దిగగానే, ఆ విమానం గిరగిరతిరిగి నేలమీద పడ్డది. ఆయనమాత్రం ఆకాశగొడుగుతో భద్రంగా దిగినాడు.

హెస్సు పిచ్చివాడుకాడు

హెస్సుకు మతిచలించినదనే మాట మేము నమ్మము - అని ఇంగ్లాండులోని పత్రికలు వ్రాసినవి. ఈ యుద్ధచరిత్రలో హెస్సుకథ చాలా రసవంతమైన వింతకథగా ఉంది.

ఒకవేళ జర్మను రహస్యపోలీసుశాఖవారు హెస్సును చంపివేయుటకు తీర్మానించినారేమో! అందువల్లనే అతడు జర్మనీనుండి పారిపోయివచ్చినాడేమో! కాని అతనిని చంపివేయవలెనని నాజీలు ఎందుకు నిశ్చయించారు? ఇతనికి గోరింగవలె చాదస్తాలు లేవు, గోబెల్సువలె హృదయకఠినంకాలు కుబుద్ధులూ లేవు. నాజీతత్వం మొదటినుంచీ అవతరించి ఉంది నాజీతత్వంయొక్క ఘోరములను అతడిప్పుడు గ్రహించి ఇంగ్లాండుకు పారిపోయివచ్చినాడేమో!

ఇటువంటి హెస్సు, యీ విధంగా జర్మనీనుండి పారిపోతే, హిట్లరుకు చాలాచిక్కుసమస్యలు కలిగియుండాలి, హెస్సు బయలుదేరేటప్పుడు ఒకఉత్తరంవ్రాసి జర్మనీలో ఉంచివచ్చినాడు. ఆ ఉత్తరమునుబట్టి అతడు ఇంగ్లాండుకు వెళ్లినట్లుగా తెలియగలదు. కాని అతడు ఆకస్మికంగా మరణించెనని ముందుగా హిట్లరు అనుమానించి ప్రకటించెను. ఉత్తరం చూచినతర్వాత అతనికి మతి చలించిందని ఊహించాడు. కాని హెస్సుకు మతి చలించినట్లుగా ఇదివరకు జర్మనుల కేమిన్నీ సూచనలు కన్పించలేదు. హెస్సుకు మతి చలించినదని జర్మను రేడియోలో చెప్పగా జర్మనులు ఆశ్చర్యపోయి యుంటారు

హెస్సును డాక్టర్లు పరీక్షించుట

హెస్సును ఇంగ్లాండులో డాక్టర్లు పరీక్షించిరి. అతనికి చిత్తస్వాస్థ్యం చెడలేదు. ఆరోగ్యంగానే ఉన్నాడు. నాజీప్రభుత్వాధికారమును ఎదిరించి ధిక్కరించి జర్మనీనుండి ఇంగ్లాండుకువచ్చాడు. ఆయన సంధిమరతుల మాటలు ప్రస్తావించడానికి రాలేదు.

అయితేను కిర్కు పాట్రిక్కుగారు జర్మనీలో ఉండిన బ్రిటిషు రాయబారి కార్యాలయంలో 1933 సంll నుండి 1938 సంll వరకు పనిచేసి యుండిరి. కిర్కు పాట్రిక్కుగారు హెర్ హెస్సును బాగా గుర్తు పట్టినారు. తాను తటస్థ రాజ్యాలకు వచ్చినయెడల నాజీలు తన్ను చంపివేస్తారని హెస్సు భయపడినాడు. అందువల్ల ఇంగ్లండుకు పారిపోయివచ్చినాడేమో!

జపాను నూత్న విజృంభణం

చైనాలో 4 రాష్ట్రములలో యుద్ధము

రష్యా-జపాను ఒటంబడిక ఫలితము

టోకియో, మే 13:—

షాన్సీరాష్ట్ర దక్షిణభాగములోను హోనాను రాష్ట్ర ఉత్తరభాగములోను హుపాయిరాష్ట్ర ఉత్తరభాగములోను క్వాంటంగ రాష్ట్రములోను గొప్ప జపానుసేనలు విజృంభించినట్లు చైనీయులు ప్రకటనచేసిరి. మూడేళ్ళుగా నెన్నడు జపాను పాలింతపెద్ద యెత్తున యుద్ధము జరుపలేదు. షెన్సీరాష్ట్ర దక్షిణభాగములో సియాన్ హోంచంగ అను స్థలమును వశపరచుకొనుట జపానుయత్నమై యుండవచ్చును. వాయవ్యమునుండి తెకుయెనకుపోవు త్రోవలో పైరెండును ముఖ్యమగు స్థలములు.

రష్యా-జపాను ఒటంబడిక

రష్యాతో జపాను నిరాక్రమణపు తొడంబడికే గావించుకొనినప్పటినుండి మంచూరియా పై రష్యా దాడి వెడలుననుభయము జపానుకు తీరిపోయినది. అందువల్ల మంచూరియా నుండి తన సేనలను తరలించి వాటిని చైనాలోని ఈ రాష్ట్రములకు పంపి యుద్ధమును తీవ్రతర మొనరించుచున్నదని చైనాసైనికాధికారులు తెలిపిరి.

జపాను విజయము

టోకియో, మే 13:—

షాన్సీదక్షిణభాగములో టంగ్ ఫెంగను జవానువారు పట్టుకొనిరి. అందువల్ల 60 వేల మంది చైనాసైనికులు నలుప్రక్కల చుట్టివేయబడినవారైరి. క్వాంటంగరాష్ట్రములో చైనా నుండి పారిపోవుచున్న చైనా సైనికదళములను ముట్టడివేసితిమి" అని జపానువారి ప్రకటనలో గలదు.

చెంకియాంగ రాష్ట్రములో చుకీ దగ్గర నున్న రెండు చైనీయ సైనిక డివిజనులపై జపానువారు దాడివడలిరి.

చైనాతో యుద్ధమును ఎట్లయినను త్వరగా ఫర్తిచేయునని జపాను ప్రధాని కొనాయిగారు చెప్పిన మాటప్రకారము జరుగుచున్నట్లున్నది.

2 లక్షల చైనీయులను చుట్టుముట్టు యత్నము

షాన్సీ రాష్ట్ర దక్షిణభాగములోనున్న 2 లక్షల మంది చైనా సైనికులను జపానువారు నాలుగువైపులనుండి వలయాకారముగా చుట్టి వేయుచున్నారు.

ఇరాకు మరతులు

(రష్యా)

ఇంగ్లండుతో యుద్ధము మానుటకు

టర్కీకి మరతులు నచ్చలేదు

మధ్యవర్తిత్వము చేయదు

లండను, మే 12:—

ఇంగ్లండుతో యుద్ధము మానుకొనుటకు ఇరాకుప్రధానియగు రషీదాలీగారు పెట్టిన మరతులను ఇరాకురక్షణమంత్రియగు పాకత్ గారు టర్కీప్రభుత్వమునకు తెలియజేసిరి. ఆ మరతు లేవనగా:—

(1) బస్రాలోదిన బ్రిటిషుసేనలు ఇరాకు ద్వారా యితర దేశములకు పోవలెను. ఇరాకులోనే యుండరాదు.

(2) ఇరాకులోనిబ్రిటిషుసేనను హెచ్చించుట కభ్యంతరములేదు గాని, ఆహెచ్చింపు ఏపరిమితివరకు ఏవిధముగా కొనసాగవలెనను సంగతిని ఇరాకు ఇంగ్లండుప్రతినిధులు గల ఒక సమష్టిసంఘము ముందుగా నిర్ణయించవలెను.

ఇంగ్లండుతో ఇరాకు, చేసికొన్న ఒడంబడికకు ఈమరతులు విరుద్ధముగా నున్నదగనుక ఈమరతులపై రెండు దేశములకు మధ్యవర్తిత్వము జరుపుటకు టర్కీ ప్రభుత్వము నంగీకరించలేదని తెలియుచున్నది.

టర్కీలోనున్న ఇరాకు రాయబారి, టర్కీలో పాకత్ గారి పని ముగిసినదని మాత్రము ప్రకటించెను. ఆపని సానుకూలముగా ముగిసినదో అనుకూలముగా ముగిసినదో తెలుపలేదు.

ఇరాకుమంత్రి జర్మను రాయబారిని కలసికొనును

పాకత్ గారు టర్కీలోని జర్మను రాయబారి యగువాన్ పాపెన్ గారితో సూచ్చటించుటకై టర్కీలో మరికొన్ని రోజు లుండవచ్చును.

ఇరాకుకు స్వాతంత్ర్య మిప్పించినది, సాతంత్ర్యమును నిలవ బెట్టినది. ఇంగ్లండే అట్టి ఇంగ్లండుపై ఇరాకు తిరుగబడుట చాలా అసమర్థనీయ మని టర్కీ అభిప్రాయమై యున్నది.

ఇరాకు నుండి 60 మంది బ్రిటిషు స్త్రీలు పిల్లలు కరాచికి వచ్చిరి. కరాచిలో బ్రిటిషు సైనిక ఆసుపత్రియొక్క మైదానములో వీరికి నివాస మేర్పరుపబడినది.

రూజ్వెల్టుగారి ఉపన్యాసము

ఏమి చెప్పదురను విషయమై యూహాలు

ఇంగ్లండుకుపోవు నావలకు యుద్ధనావలు తోడుపంపుటతో తృప్తిపడరు

ఇరను గట్టిదర్యాప్తికొందురు

న్యూయార్కు, మే 13:—

రూజ్వెల్టుగారు బుధవారంరాత్రి గొప్ప ఉపన్యాసము గావింపనున్నారు. వారు తమ మంత్రులతో నేడు సంప్రతింపులు జరుపుచుండిరి. ఉపన్యాస విషయములను గురించి వారితో చర్చించియుండవచ్చును. ఈ ఉపన్యాసము వారి జీవితమును మహోజ్జ్వలమొనరించి వారికి నిరుపమానమగు ప్రపంచఖ్యాతిని సమకూర్చునదైయుండును.

అమెరికా సంయుక్తరాష్ట్రములను యుద్ధములో దింపునట్టి ఉపన్యాసము చేయుదురని కొందరు ఉత్సాహముతోను, కొందరు ఆదుర్దాతోను, కొందరు విచారముతోను అనుకొనుచున్నారు.

యుద్ధసామగ్రిని ఇంగ్లండుకు కొనిపోవు వర్తకనావలను జర్మను యుద్ధనావలు ముంచివేయకుండ అమెరికా సంయుక్తరాష్ట్రములు తన యుద్ధనావలను తోడుగా పంపునని మాత్రమే రూజ్వెల్టుగారు ప్రకటింతురా లేక ఇంగ్లండుకు అంతకన్న ఇంకను గొప్ప సహాయము చేయునట్లు వాగ్దాన మొనర్తురా? అంతకన్న ఎక్కువ సహాయము చేయుటకు సిద్ధముగా నున్నారనియేఅందరును తలచుచున్నారు. ఆ ఎక్కువసహాయము ఏవిధముగా నుండునన గా:— (1) అమెరికా సంయుక్తరాష్ట్రములకు బ్రిటిషుసామ్రాజ్యదేశములకు మధ్యనున్న సముద్రమార్గములను బ్రిటిషు యుద్ధనావలను, అమెరికా సంయుక్తరాష్ట్రముల యుద్ధనావలను కలసి సంరక్షించుట.

(2) హిట్లరు స్పెయినుమీదకు గాని, పోర్చుగలు మీదకుగాని పోవుచో, అజోర్స్ను కానరీ ద్వీపములను పట్టుకొనుట.

హిందూమహాసముద్రమునకు అమెరికా సంయుక్తరాష్ట్రములు ఇటీవల తన యుద్ధనావలను పంపుటకు రెండుకారణములున్నవి. ఎఱ్ఱసముద్రమునకు యుద్ధసామగ్రిని ఇతర సప్లయిలను కొనిపోవు బ్రిటిషు అమెరికను నావలను జర్మనులు ముంచకుండ తప్పించుటయే ఒకకారణము. సూయజ్ కాలువను ఒకవేళ జర్మనులు స్వాధీనము చేసికొనుచో జర్మను జపాను యుద్ధనావలు వర్తకనావలకలసి పనిచేయవచ్చును. ఆ విషయమును ఎక్కువ జాగ్రత్తగా గమనించు నుద్దేశ్యము రెండవకారణము. అమెరికను సేనలు ఆఫ్రికాలో డాకరును వశపరచుకొనుటకు యత్నించవచ్చును.

వాన్ పాపెన్ గారు

హిట్లరుతో సంప్రతించి టర్కీకి వచ్చిరి

అంకారా, మే 13:—

టర్కీలో జర్మను రాయబారియగు వాన్ పాపెన్ గారు నిన్నగూడ హిట్లరుతో సంప్రతించిరి. నేడు (మంగళవారము) సాయంత్రం జర్మనీనుండి టర్కీకివచ్చిరి.

ప్రభుత్వంలో ఏదో కుళ్లుపుట్టిందని అర్థమౌతోంది.

హెస్సు క్రిందపడగానే తన పేరు యథార్థంగా చెప్పకుండ దొంగపేరు చెప్పినాడు. ఆయన సైనికదుస్తులతోనే ఉన్నాడు. ఇంగ్లండుమీద జర్మను బాంబువిమానాలు ఆరాత్రివేళ తిరుగుతూ ఉంటాయి గనుక ఇంగ్లాండులో దిగడం శ్రేయస్కరంకాదని స్కాట్లాండులోనే హెస్సు దిగియుండవచ్చును.

హెస్సుగారి కుటుంబం జర్మనీలోనేఉన్నది

జర్మనులుచేసిన తంత్రమనుటకు వీలులేదు

జర్మను రేడియోలో హెర్ హెస్సును దూషిస్తునెప్పబడుచున్న తీర్మానాలను బట్టి చూస్తే జర్మనులే ఒకకుతంత్రంచేసి హెస్సును ఇట్లా పంపించారని తలంచుటకు అవకాశంలేదు.

కిర్కుపాట్రికుగారితో హెస్సు చాలా, ఖులాసాగా సంభాషించారు.

మాజీ బ్రిటిషు ప్రధానియగు చేంబర్లేను గారు మ్యూనిచ్ ఒడంబడిక కాలమందు హిట్లరుతో సంభాషించినప్పుడున్న అంతకు ముందుగా గోడెస్బర్గులోను బెర్చెసు గాడెను లోను సంభాషణలు, జరిగినప్పుడును కిర్కుపాట్రిక్కుగారు హాజరైయుండిరి. ఆయన హెస్సును బాగా ఎరుగుదురు.

కామన్సు సభ సమావేశం

క్రొత్తభవనములో జరుగుట

ఒక సభ్యుని ప్రశ్నకు చర్చిలుగారి సమాధానము

మరణసుంకముల విషయమున విచక్షణ

లండను, మే 13:—

పార్లమెంటు కామన్సుసభా భవనము మున్న జర్మనుల బాంబులవల్ల పాడైనది. అందువల్ల కామన్సుసభ నేడు క్రొత్త భవనములో జరిగినది. సభా కార్యక్రమమును ప్రారంభించుటకు ముందు అధ్యక్షులొక చిన్న ఉపన్యాసము చేసిరి. ప్రధాని చర్చిలుగారు చెప్పినప్రత్యుత్తరము:-

"కామన్సు సభయొక్క భవనము శీఘ్రముగా మరమ్మతు అగుట అసంభవము. అందువల్ల ఈ భవనములో మనము సమావేశమగుచున్నాము. ఈ భవనము పడిపోవునో మనము సమావేశమగుటకు మరియొక భవనములో ఏర్పాట్లు జరుగుచున్నవి. శత్రువు బాంబులు వేసినంతమాత్రమున పార్లమెంటు వ్యవహారము లాగిపోవు. ప్రభువుల సభా భవనమును మన కామన్సు సభవారు తీసికొనరాదాయని మాట్లనుగా రడుగుచున్నారు. కాని కామన్సుసభవలె అనాదిగను పూజ్యమునగు ప్రభువులసభయొక్క భవనమును వశపరచుకొనుట చౌర్యముతో సమానము !!

మరణసుంకముల విషయమున విచక్షణ

శత్రుదాడులవల్ల మరణించువారి ఆస్తులకు మరణసుంకము తక్కువగా విధింపబడుననియు, సైన్యములో చేరినవారి ఆస్తులకు విధించునంత మరణసుంకము మాత్రమే వీరికి విధింపబడుననియు కోశాగార మంత్రి తెలిపెను.

మంత్రివర్గముయొక్క దేశరక్షణ కమిటీలో రెండుభాగము లుండుననియు, ఒకభాగం సప్లయిలను సంరక్షించును ఇంకొకభాగము యుద్ధమును సంరక్షించియు, చర్చించుననియు ఒక భాగమునకు అట్లీగారును ఇంకొకభాగమునకు బీవరుబ్రూక్ ప్రభువుగారును అధ్యక్షులు గాను ఉండుననియు చర్చిలుగారు బీవరుబ్రూక్ గారు చేయవలసినపనులను వివరించిరి.

క్రొత్తభవనము ప్రాతభవనమున్నంత వైభవముగా లేదు. సభ్యులు తమ తమ స్థలములను పరిచయపరచుకొని కూర్చొనిరి. ప్రాతభవనములో నాశనము కాని వెండికప్పును చేతబట్టుకొని సభాధ్యక్షులు ప్రార్థనస్థలమునకుపోయి ఆతరువాత తమ స్థానమునలంకరించిరి.

ప్రాతభవనము రూపులేకుండ పాడైనది

ప్రాతభవనములో అధ్యక్షుస్థానమున, రిక్కాస్టు కాగితముల కట్టలుంచు పెట్టెలును, ఓక్సు కొయ్యతో తయారైన పెద్ద తెలుఫలును, శిథిలమై కుప్పగా పడియున్నవి. ప్రభువుల సభనుండి ఏదైన సందేశము వచ్చునపుడు అది తమకిష్టముగాని సందేశమైనచో, ఆ సందేశమును లోనికి రానియ్యకుండ తలుపులు దిభాలుమని సభ్యులు మూసిన సందర్భము లనేకములవు.

వినూనదాడుల సమయమున సభ్యులు తలదాచుకొనుటకు కట్టియుంచిన రక్షణాశ్రయము పాడుగాలేదుగాని మంత్రుల రక్షణార్థము కట్టిన ఆశ్రయము పూర్తిగా డెడిపోయినది. కామన్సు సభాభవనము వెలుపలనున్న బిగ్ బెన్ గడియారము వలెనే లోపలనున్న గడియారములు గూడ పెక్కు చెదరకుండ గంటలు కొట్టుచున్నవి. ఏ హాలులో జరిగిన చర్చలవల్ల ఇంగ్లండు చరిత్ర ఇంతవరకు నిర్ణయముచుండెనో, ఆహాలు కప్పు కూలిపోయి ఆ కప్పుమీక్కు ఇనుపదూలములు వంగి వంకరతిరిగియున్నవి లాంటీలుగూడు కనబడుటలేదు.

ఇంగ్లండులో నాశనమైన భవనమును పునర్నిర్మించు బాధ్యతవహించిన మంత్రియగు గ్రీవ్వుడ్ గారు ఈ భవనము పాడై తమ అధికారము క్రిందకువచ్చినందు కెంతయు వగచిరి. కూలిన ఈ భవనమును నీరు పరిశీలించుటకు కరదీపికా సహాయము అవసరమయ్యెను. పైనుండి నీరిమీద నల్లని నీరు పడుచుండెను. ప్రేక్షకుల గ్యాలరీలు, స్త్రీల గ్యాలరీలు, సభ్యుల స్థానములు కనబడుటకు బదులు 50 అడుగుల ఎత్తున పేరుకొనియున్న శిథిలములు మాత్రమే ఇప్పుడు కనబడుచున్నవి.

చర్చిలుగారు రాజుగారినిచూచుట

లండను, మే 13:—

నేను చర్చిలుగారు రాజుగారిని చూచితి.

రాత్రిశత్రుదాడులు తగ్గినవి

ఇంతవరకు 137 జర్మను విమానములు కూల్చబడినవి

రాయల్ ఎంపయిరు సొసైటీ భవనమునకు అపాయము

సభాప్రభువు మరి ఆర్గురితో సహా హతుడయ్యెను

లండను, మే 14:—

క్షీణించుచునికితోపాటు బ్రిటనుపై రాత్రి శత్రు విమానదాడులు గూడ తగ్గుచున్నట్లున్నది. సోమవారం రాత్రి నెమ్మదిగానే ఉండినది. ఇవాళ (బుధవారం) వేకువ వరకు కూడ శత్రుదాడులు జరిగినట్లులేదు. కోస్తాలో కొన్నిచోట్లపై శత్రు విమానములు తిరిగినవి కాని బాంబులు వేసినట్లు వార్త రాలేదు.

పగలు ఒక శత్రువిమానం కూల్చబడెను

లండను, మే 13:—

"నేడు శత్రువిమాన సంచలనము అత్యల్పముగ నుండెను. బాంబులుపడిన వార్తలేమీ రాలేదు" అని విమాన మంత్రివర్గ ప్రకటన తెలిపినది.

శత్రువిమానములు ముఖ్యముగా నైఋతి కోస్తాప్రాంతమున తిరిగినవి. ఒక శత్రువిమానమును బ్రిటిషు పోరాటవిమానములు సముద్రంలోనికి కూల్చినవి.

గురువారం, మే 8 పగలు కూల్చబడిన శత్రు విమానములు 15 అని ఇప్పుడు తేలినది. ఎక్కువలెక్కవచ్చిన ఒక్క విమానమును భూరక్షణ ఫిరంగులు ఒక శోధన దీపముల స్థానము వద్ద కూల్చినవి.

మే 11 రాత్రి మరియాడు శత్రువిమానములను కూల్చిన సంగతి ఇప్పుడు ధృవపడినది. ఆ రాత్రి మొత్తం 12 శత్రువిమానములు కూల్చబడినవి.

మే 12 రాత్రులలో 137 శత్రువిమానములు కూల్చబడినవి

మే నెల మొదటి 12 రాత్రులలో కూల్చబడిన శత్రువిమానముల సంఖ్య 137 అని ఇప్పుడు తేలినది.

వివరములు

మే 1-2 రాత్రి, 1 శత్రువిమానం కూల్చబడినది. మే 2-3 రాత్రి 6 కూల్చబడినవి, 3-4 రాత్రి 16; 4-5 రాత్రి 9; 5-6 రాత్రి 9, 6-7 రాత్రి 9, 7-8 రాత్రి 24, 8-9 రాత్రి 15, 9-10 రాత్రి 3, 10-11 రాత్రి 38, 11-12 రాత్రి 12. మొత్తం 137.

రాయల్ ఎంపయిర్ సొసైటీభవనమునకు నష్టం

లండను, మే 13:—

లండనుకు యావత్ప్రపంచాన్నుండి వచ్చే యాత్రీకులకు బాగా తెలిసియున్న రాయల్ ఎంపయిర్ సొసైటీభవనము ఇటీవల ఒక బాంబులో అమితంగా పాడయినది. 12-15 వేల గ్రంథములున్న న్యాయశాస్త్రగ్రంథాలయము ఇంచుమించు నాశనమైనట్టే. పైగా, పత్రికా మందిరములో మండిన 10-12 గ్రంథములు నాశనమైనవి. బ్రిటిషుల సామ్రాజ్యానికి సంబంధించిన గ్రంథములన్నీ దగ్ధమైనవి విదేశవలస సంబంధమైన భాగమంతా నష్టమైనది. మళ్ళీ తెప్పించ కీలులేని విదేశ పత్రికలు, పూర్వపు జర్మను, ఇతర వలస రాజ్యాలకు సంబంధించిన అధికారపత్రికలు నాశనమైనవి. తూర్పుఆఫ్రికా, జిబ్రాల్టరు, మాల్టాకు సంబంధించిన అన్ని పుస్తకములు నాశనమైనవి. ఆఫీసుగదులు, ఇండియాగది, న్యాయశాస్త్రగది, విశ్రాంతిగదులు అన్నీ తగలబడిపోయినవి.

సఫక్ ప్రభువు, మరి ఐదుగురు సాతులైరి

సోమవారంరాత్రి దాడిలో ఒకబాంబు తగిలి, సఫక్, బెక్కుమైరు ప్రభువు, అతని కార్యదర్శి, మరి ఐదుమంది హతులైరి. ఈ ప్రభువు జీవితం వింతయినది. అతడు 11 ఏండ్లప్పుడు ప్రభువుకూడా వచ్చెను. ఆ తర్వాత గార్డ్సుఉద్యోగిగా, వర్తకనౌకాదళమున పనిచేస్తుకొనువాడుగా, ఆస్ట్రేలియాలో పొలంలో పనివాడుగా పనిచేసెను. యుద్ధం ప్రారంభమయిన తర్వాత, సరఫరా మంత్రివర్గం శాస్త్రీయశాఖకు ఫ్రాన్సులో పరిశీలనోద్యోగిగ పనిచేసెను.

అన్నినిర్వాసకదళములు

లండను, మే 13:—

ఇటీవల జరిగిన వ్యవహారముల దృష్టినిబట్టి దేశంలోని అన్నినిర్వాసకదళ నిర్మాణమును పరిశీలించి, యూదుస్తు వైట్ బ్రెడు బలమును తనశాఖక్రింద నుంచుటకు దేశమంత్రి నిశ్చయించెను. ఇప్పటిదళములు పరిపాలన, అధికారకార్యముల నిమిత్తము పెద్దదళములుగా కలుపబడును.

లండను, మే 14:—

నిన్న (మంగళవారం) రాత్రి బ్రిటనుపై శత్రువిమాన సంచలనము తక్కువ యేయదగినది. గాగు. కోస్తాలో కొన్నిచోట్లనిమాత్రి శత్రు విమానములు వచ్చినవి గాని దేశం మధ్యకాస మొదలు ఆకోసవరకు ఎక్కడనూ బాంబులు వేసినట్లు వార్తలగానేలేదు.

లండను వరకుగా మూడోరాత్రి ప్రశాంతంగా గడిచెను. ఈరాత్రి విమానదాడి హెచ్చరిక కూడా త్రోగలేదు.

మాల్టాలో పెద్దమంటలు

—(:)—

కలోను, కాబ్లెంజు, ఆన్టెండు, డంకర్కుపై దాడులు

సోమవారంరాత్రి బ్రిటిషు విమానచర్యలు

లండను, మే 13:—

నిన్న (సోమవారం) రాత్రి బ్రిటిషు బాంబర్లు జైమలాండుపై మళ్లీ దాడి ప్రారంభించినవి. అని నేడు నిమాన మంత్రివర్గం వారు ప్రకటించిరి. పరిశ్రమలకు రాకపోకలకు కేంద్రమైన మాన్హైంపై ప్రధానంగా దాడి జరిగినది. అనేక పెద్దమంటలు లేగినవి. విస్తారమైన నష్టము కలిగింప బడినది.

కలోను, కోబ్లెంజులో కొన్నిచోట్లపై కూడ బాంబులు వేయబడినవి.

మరికొన్ని బ్రిటిషు విమానములు ఆన్టెండు, డంకర్కులోని డాకులపై దాడి సాగించినవి.

ఈ చర్యలకు వెళ్లిన బ్రిటిషు విమానాలలో ఒక్కటికూడా నష్టంకాలేదు.

కోస్తానిమానములు నెయింటునజైరు డాకులపై దాడి జరిపినవి. ఒక్క విమానము కనబడుటలేదు. అని ఆ ప్రకటన తెలిపినది.

100 మంది హతులైరి

బ్రిటిషు విమానములు ముందు హాంబర్గు, బర్లిను, మొదలగు నగరములపై జరిపినదాడులలో, నగరమధ్యమున 100 మంది హతులైరని జర్మను వైపైపు తెలిపెను.

లండెనులో నివసించువారు ఏమనుకొంటారో ముందుగానే భావిస్తూ, నిమానదాడులలో నివిలియను ప్రజలు మరణించుటం తప్పనిసరియని ఆ వ్యాఖ్యాతి చెప్పి, ఈ దుఃఖకరమైన సంగతినుంచి జర్మను వైపైపు కనీసం కన్నీళ్లు కార్చుతున్నారని కనికరంగా పలికెను.

ఇటీవలదాడుల విశేషము

ఇటీవల రాత్రికాలము తక్కువగానున్నా, దాడుల తీవ్రత హెచ్చుడం వింతయిన సంగతి. మే 9 నేపవతో అంతమయిన వారంలో బ్రిటిషు విమానములు జరిపిన దాడులు మరి తీవ్రంగా నుండినవి. మే 8,9 రాత్రిన్ 800, 400 విమానములు పంపబడినవి. ఇవి ఇంతవరకు పంపినవాటి అన్నిటికంటె ఎక్కువ. ఆరాత్రి హాంబర్గు, బర్లిను, బ్రెమెన్, ఎండెనులో డాకులు, నూనె డిపోలు, రెండుకేవుల డాకులు నాశనంచేయబడినవి. అనేకమంటలు లేగినవి.

కొత్తరకం బ్రిటిషుబాంబులు కలోనులో మే 3, 4 రాత్రి వేయబడినవి. తైలయంత్రములకు, తైలశుద్ధి కర్మాగారములకు చాలా నష్టం కలిగించబడినది. మే 5 రాత్రి మాన్హైంపై తీవ్రమైన దాడి జరుపబడినది. రాటర్డాం నూనె డిపోలపై వరుసగా మూడు రాత్రులు దెబ్బతీయబడెను. డాంగెన్, ల్వారునది ముఖప్రాంతమున నూనె నిలువలపై దెబ్బ తీయబడెను.

నావలపై అనేక దాడులు జరుపబడినవి. మొత్తము 8500 టన్నుల సరఫరా నావలు, ఒక గస్తీ నావ ముంచబడినవి. ఇంకా అనేక సరఫరా, రక్షణ, గస్తీ నావలపై సూటిగా బాంబులు తగిలించ బడినవి.

అట్లాంటిక్ యుద్ధము

ఇవన్నీ చేస్తూనే, బ్రిటిషు విమానముల అట్లాంటిక్ యుద్ధములో జయప్రదముగా పాల్గొన్నవి. నెయింటు నజైరులోని జలాంతర్గామి స్థానమైన, బ్రెస్టులో నున్న రెండు జర్మను యుద్ధ నావలపైన నాలుగేసి మార్గు దాడిజరుపబడినవి. మే 7-8 రాత్రులు చాలా జయప్రదంగానుండినది. ఆ రెండు నావలపై ఉక్కు కవచములలో చొరబడు అతి శక్తివంతమైన బాంబులు వేయబడినవి. నౌకాస్థానమునకు చాలా నష్టము కలిగించబడినది.

ఈ వారములో శత్రు విమానాశ్రయములపైకి పోరాట విమానములు వెళ్లి, అనేక విమానములను హాంగర్లను మరఫిరంగుల ప్రేల్చి పాడు చేసినవి.

డార్లను హిట్లరుతో మాట్లాడి వచ్చుట

డార్లను - వెటెయిను సమావేశము

మంత్రివర్గసమావేశము జరుగును

విచీ, మే 13:—

అనాక్రమితఫ్రాన్స (విచీ) మంత్రియగు డార్లనుగారు హిట్లరు, రిబ్బెంట్రాపులతో మాట్లాడి తిరిగివచ్చిరి. ఆ సంభాషణల సారాంశమును పెటెయినుగారి కెరిగించిరి. హిట్లరు తెలిపిన సంగతులను గురించి చర్చించుటకు విచీ మంత్రివర్గము బుధవారం ఉదయము సమావేశమగును.

సోలుంవద్ద వింతయుద్ధం

అయిదువేర్వేరుశకటశ్రేణులను శత్రువు పంపెను

దక్షిణమున, పడమట జర్మనులు లేకుండ తరుమబడిరి

లండను, మే 13:—

పడమటిమెడారాలలో సంచార గస్తీదళము కోసుకున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు తెలుపుచున్నాడు:—

నిన్న టి (సోమవారం) పోటులో శత్రువు 200 మోటార్లను వినియోగించి నట్లుండినది. ఇవి సరఫరా పంక్తులు లేకుండ స్వతంత్రంగా వేర్వేరు శ్రేణులుగా నడిచినవి. దూరం తొలగబడి, అవసరమైతే, సరఫరా పంక్తులను జర్మనులు ఏర్పాటు చేయదలచిరి.

సూర్యోదయంతో బయలుదేరి, ఈజిప్టు వైపునకు శత్రువు విదుశ్రేణులను దూకించెను. అన్నిటిని బ్రిటిష్ సైన్యము ఎదిరించెను. సోలుం, బకబక మధ్యసముద్రమునుండి మెడారిలో 50 మైళ్లవరకు యుద్ధములు జరిగినవి. సీద్దిబరానికి వెళ్లేకొద్దా రస్తా వెంట నెట్లుచూ, మొదట ఒక జర్మనుదళము బ్రిటిష్ ముందర రక్షణస్థానముల నెదుర్కొన్నది. దెబ్బలమీదనుండి వచ్చిన రెండోదళము దక్షిణముగా తిరిగి, కోస్తా సమభూమి వైపునకువెళ్లి యత్నించినది. కొంచెమట్టున, రెండుదళములు సోలుం పడమటగా ఈజిప్టు సరిహద్దును దాటినవి. అయిదవది బ్రిటిషు సైన్యములకు దక్షిణముగా చుట్టగా ప్రయత్నించినది.

దిబ్బమీద యుద్ధము యిటూఅటూ జరిగింది. ఆ ఎడారిలో ఎంతైనా తిరగడానికి వీలుంది. నేను వెంటనున్న గస్తీదళము మెరుపులాగ పనిచేసి, సోలుంకు పడమట, దక్షిణమున ఈజిప్టునుండి జర్మనులను తరిమివేసినది. లిబియా సరిహద్దు చేరిన తర్వాత, పని ముగిసందున, ఆ దళము వెనకకు వచ్చినది. ఈ కాలంలో పారిపోవుచుండిన జర్మనుటాంకుల జట్లు, 300 లారీలు కనపడినవి. శత్రువుకు విస్తారంగా జననష్టం కలిగింది.

శత్రువు వెనకకు వెళ్లెను

కెయిరో, మే 13:—

శత్రువు పంచముఖంగా జరిపిన పోటు—వెనక బలంలేకుండా జరిపిన వింతప్రక్రియ—ఉదయం మందుచున్న ఎండలో, ఇసుమారంలో జరిగింది, అని బ్రిటిషు సైనిక ప్రతినిధి తెలిపెను. అడ్డంతగలగానే, శత్రుదళములు సోలుందగ్గరనున్న మొదటి శ్రేణికి పారిపోయెను. నీళ్లు, ఆహారం, మందుసామగ్రి విషయంలో జర్మనులు చాలా చిక్కులు పడుచున్నట్లు రుజువగుచున్నది అని అతడనెను.

అధికారప్రకటన

టోబ్రూకు పరిస్థితిలో మార్పులేదు సోలుంప్రాంతమున శత్రువు అయిదు చిన్న శ్రేణులనుపంపి, పరిశీలన జరిపెను. సోఫాఫీ వద్దర బ్రిటిషు సామ్రాజ్యయంత్రసైన్యములు ముందరిజట్లు అటకాయించగానే, శత్రువు వెనకకుమరలెను, అని అధికార ప్రకటన తెలిపెను.

బ్లామీసేనానివేదిక

సిడ్నీ, మే 13:—

గత కొద్దిదినములలో, లిబియాలో, ముఖ్యంగా టోబ్రూకువద్ద పరిస్థితి చాలా బాగుపడినదని సర్ థామస్ బ్లామీసేనాని ఆస్ట్రేలియా సైన్యమంత్రి స్పెండరుగారికి పంపిన నివేదికలో తెలిపెను. ఇందుకు కారణములు రెండు:—(1) గ్రీసు నుండి ఉపసంహరించి నందువల్ల నౌకాదళము మరింత స్వేచ్ఛగా సహాయపడ గలుగుచున్నది. పనిచేయగలుగుచున్నది., (2) ఇంక దుమారములు తీవ్రముగా నుండుటవల్ల శత్రువు సరఫరాలు తెప్పించుకొనుటకు ఎక్కువ చిక్కుపడుచున్నాడు., అని బ్లామీసేనాని తెలిపినట్లు స్పెండరుగారు చెప్పిరి.

మాల్టాకు చాలా నష్టము

ఇప్పుడు 600 పైగా దాడిహెచ్చరికలు జరిగినవి

మాల్టా, మే 12:—

ఆదివారం రాత్రి శత్రు విమానములు మూడు తరంగములుగా మాల్టాపై దాడి జరిపినవి. సివిలియను ఆస్తి చాలానష్టమైనది. సివిలియను జననష్టం స్వల్పం. నేడు నాలుగు మార్లు విమానదాడిహెచ్చరిక ప్రయోగించి. విమానములు ఈప్రాంతానికి వచ్చినవి.

ఇటలీ యుద్ధంలో చేరిన తర్వాత ఈ 11 మాసాలలో మాల్టాలో 600కుపైగా విమానదాడిహెచ్చరికలు ప్రయోగినవి. గత మాసంమాత్రం నూటికిపైగా హెచ్చరికలు చేయబడినవి.

అంబా అలాగీ యుద్ధము

భారతీయ సైనికుల శౌర్య సాహసములు

వ్యవహారములు తృప్తికరంగా జరుగుచున్నవి

కెయిరో, మే 13:—

అబిసీనియాలో అంబా అలాగీ ప్రాంతమున యుద్ధ ప్రక్రియలు తృప్తికరంగా కొనసాగుచున్నవి. ఆ పట్టణము మీఖికి నడుచుచున్న బ్రిటిషు సైనికులు మరి 200 మంది ఇటాలియనులను పట్టుకొనిరి, అని సైన్య ప్రధానస్థానమువారు ప్రకటించిరి.

దక్షిణమున, వానలు విపరీతంగా పరియుచున్నా, అన్ని ప్రాంతాలలో సామ్రాజ్య సైన్యములు ముందుకు నడవగలుగుచున్నవి. అడిస్ అబాబాకు దక్షిణమున సరస్సులున్న జిల్లాలో, సామ్రాజ్య సైనికులు జయప్రదంగా శత్రుస్థానంపై దూకి, విశేషనష్టం కలిగించి, 13 మంది ఇటాలియనులు, 143 మంది ఆఫ్రికావారిని ఖైదీలుగా పట్టుకొనిరి.

రెండు సైన్యాలమధ్య 20 మైళ్లే ఉన్నవి

లండను, మే 13:—

అబిసీనియాలో అంబా అలాగీచుట్టు వ్యవహరించుచున్న రెండు సైన్యములు భారతీయులు—దక్షిణాఫ్రికావారు—మధ్య ఇప్పుడు 20 మైళ్లకంటె తక్కువేఉన్నవి. దక్షిణసైన్యము మైక్యూచేరి ముందుకు సాగుచున్నదని తెలియనది. దక్షిణ అబిసీనియాలోని బ్రిటిషు సైన్యములుకూడ హుడారా ప్రాంతమున ముందుకు సాగుచున్నవి. అక్కడ ఆఖరు శత్రుస్థానం ఆక్రమింపబడినవి. సియసియమన్నా ఉత్తరమున శత్రువును తాకడమయినది.

భారతీయ సైనికుల శౌర్య సాహసములు

సిడ్నీ, మే 13:—

ఇటాలియను పర్వత దుర్గమైన అంబా అలాగీ ఉత్తరమునుండి నడచి వచ్చుచున్న భారతీయ సైనికులవల్ల ముప్పులోనుండగానే రక్షణమునుండి సమీపించుచున్న అబిసీనియను దేశభక్త, దక్షిణాఫ్రికా సైన్యములరాకతో మరింత ప్రమాదానికిలోనై యున్నది: అని అబిసీనియాలో భారతీయ సైనికోద్యోగిగా నున్న ప్రత్యక్ష సాక్షి తెలుపుచున్నాడని, ఇండియా ప్రభుత్వ పత్రికా ప్రకటన చెప్పుచున్నది.

ఈ ప్రాంతమున ముఖ్యమైన మెట్టలను ఒక వరసగా పట్టుకొని, భారతీయులు తమ స్థానములను బలపరుచుకొనుచూ, శత్రువు దిట్టంగా ప్రతిఘటించుచున్నా విడవకుండా ముందుకు సాగుచున్నారు. కొండపైన నల్లని మేఘాల మధ్య తరుచుగా పోరాటం జరుగుచుండి. తుపాకి, బాంబులతో ముష్టాముష్టి యుద్ధము కనబడదు. ముళ్ళ కంచెల ఉపద్రవముండనే ఉన్నది.

ఈ కొండ పోరాటములలో భారతీయులు చూపిన ధైర్యం అద్భుతము" అని ఆగ్రేప్ త్యుపక్షసాక్షి వ్రాయుచున్నాడు. భారతీయ సైనికులు అతి పట్టుదలను ప్రకటించుచుండిరి. నిర్ణీత సమయమున తుపాకులు పట్టుకొని ఫిరంగి గోళముల మధ్యన దూకిరి. ముళ్లకంచెలను త్రోసికొని వెళ్లిరి. చొక్కాలు, లాగులు చినిగినా లెక్కచేయక ముష్టా ముష్టి యుద్ధంచేసి, శత్రుస్థానములను ఆఖరుకు ఆక్రమించిరి.

జలందరునుండి వచ్చిన ఒక సిపాయి ప్రశస్తమైన ఘనకార్యము చేసాడు. శత్రు మరఫిరంగులు చాటుననుండి మనసైన్యమునకు పక్కవాటుగా చాలా నష్టం కలిగించునట్లుండెను. బాంబుసు ఫిరంగుల అగ్ని కురుస్తున్నా, మూడుచోట్ల గాయపడినా ఆ సిపాయి తనమర ఫిరంగి కాల్చుచూ యుండుకుండూకి ఆ శత్రు ఫిరంగులనోరు మూయించెను. మన విమానములు, ఫిరంగులు శత్రువు తన ప్రధాన బలమును కేంద్రీకరించిన చోటిపై నిరంతరము బెబ్బ తీయుచున్నవి. అనేక మంది శత్రు సైనికులు ఖయిదు చేయబడిరి, అని అతడు తెలిపెను.

నావలుపోగూడని మార్గములు

జర్మను రేడియో హెచ్చరిక

లండను, మే 13:—

ఈ క్రింది ప్రాంతములలో నావలు ప్రయాణం చేయగూడదని హెచ్చరిస్తూ చేసిన అధికార ప్రకటనను జర్మను రేడియో తెలిపినది:—ఎర్రసముద్రం ఉత్తరభాగము (సూయజు అఖాతముతోసహా) అకాబా అఖాతము కాన్సర్ ట్రానిక్ సరకు (సౌదీ అరేబియాతీర సముద్రము మినహాయించి).

ప్రత్యేకంగా గుర్తుగల యాత్రికుల నావలు ఈ ప్రాంతములో నెట్లుట గురించిన ఏర్పాటు ఆలోచనలో నున్నదట.

"ఈ యుద్ధము మీ యుద్ధము"

అమెరికనులకు ఆస్ట్రేలియా ప్రధాని ప్రబోధం

అమెరికా సహాయముయొక్క ఆవశ్యకత

న్యూయార్కు, మే 13:—

ఆస్ట్రేలియాప్రధాని యగు మెన్జీస్ గారు అమెరికా సంయుక్తరాష్ట్ర విలేకరాంగ వ్యవహార కాన్సిలు తమ గౌరవార్థము చేసిన విందులో ఇట్లుపన్యసించిరి:—

"ఈయుద్ధము మీ యుద్ధమని అమెరికనులు గ్రహించవలెను. బ్రిటిషువారు అత్యుత్తమమగు ఆదర్శమును సాధించుటకై ఈ యుద్ధములో దిగిరి. ఒక్క యూరోపులోనేగాక ప్రపంచములో సంతటా నాగరికతనుధ్వంసము చేయుటజర్మనీ సంకల్పము. ఈ యుద్ధము ప్రపంచమంతటికి సంబంధించిన సమస్యగాని ఒక్క యూరోపుఖండమునకు మాత్రము సంబంధించినసమస్య కాదు. కాబట్టి యూరోపు ఖండవాసులు కాకపోయిననుగూడ ఆస్ట్రేలియనులు యుద్ధములో పాల్గొనిరి.

బ్రిటిషు సామ్రాజ్యము మీదేశముకుండి ఏవిధమగు దానమును కోరుటలేదు. బ్రిటిషు సామ్రాజ్యము చాలా బలమునగలది. ఐనన అమెరికా సంయుక్తరాష్ట్రముల సహాయమున్నా నే త్వరలో జర్మనీనిఓడించగలుగును. వాటిని ఓడించుట ఆలస్యమగునో, ప్రపంచమునకు అవి ఎక్కువ అపకారము చేయగలవు. ఆ అపకార ఫలితములను ప్రపంచము చాలాకాల మనుభవించవచ్చును. అట్లు జరుగకుండునిమిత్తం శీఘ్ర విజయము కొరకు ఇంగ్లండు మీ దేశముయొక్క సహాయమును కోరుచున్నది."

ప్రజాస్వామికమునకు అర్పణము

అమెరికనులకు రూజ్వాల్టు సతి ప్రబోధము

న్యూయార్కు, మే 14:—

ప్రజాస్వామ్యమునకుజీవమున్నది, బలమున్నది, ప్రజాస్వామ్యమును నమ్మేవారు అవసరమైతే అందుకొరకు యుద్ధంచేసి ప్రాణం అర్పించడానికి సిద్ధంగా నున్నారు. పైగా ఎల్లప్పుడు తాము నమ్మినదానికొరకు జీవించడానికి సిద్ధంగానున్నారు, అని ప్రపంచానికి దృష్టాంతంగా నుండుటకు అమెరికనులు యోగ్యత సంపాదించుకొనవలెను, అని రూజ్వాల్టుసతి మిత్రమండలికి సహాయము ద్వారా అమెరికాను రక్షించవలెనని పూనుకొన్నకమిటి ఆధ్వర్యమున చేడియాలో ఉపన్యసించుచూ, ప్రబోధించెను.

వెద్ద అమెరికా ఆయుధ కర్మాగారంలో సమ్మె

హార్టఫర్డు (కనెక్టికట్) మే 14:—

కలిసి పేరంచేసుకొనే ఒప్పందికి కాదాలంటూ, కోట్సు పేటెంటు ఫైర్ ఆర్మ్సుమానుఫాక్టరీలోని 5600 మంది కార్మికులలో ఎక్కువమంది సమ్మెకట్టిరని తెలుస్తున్నది. దీనివల్ల అమెరికాలో పెద్ద ఆయుధకర్మాగారములలో ఒకటి పనిచేయకుండా ఉన్నది.

ఉభయ ఫ్రాన్సులకు సామగ్రి రవాణా

విచీ - జర్మను అధికారుల మధ్య ఒప్పందము

విచీ, మే 13:—

ఇటీవల సామగ్రి, ధనం రవాణాగురించి జరిగిన కొత్త ఒప్పందం ప్రకారం, ఆక్రమిత, అనాక్రమిత ఫ్రాన్సులమధ్య కొన్ని ముడివస్తువులు తప్ప తక్కిన అన్ని సామానులు ధారాళంగా రవాణా జరగవచ్చును.

ఫ్రాంకులయాపంగా చెల్లించుటకు ఏమీ ఆటంకము లుండవు, కాని, బంగారం, విదేశనాణెములను పంపుట నిషేధింపబడును. ఈఒప్పందమున గతవారం పారిసులో విచీ జర్మను అధికారులు సంతకంచేసారు. బహుశా నెలాఖరున అమలుకువచ్చును.

స్వీడెనువై జర్మను విమానములు

వెనుకకు తరుమబడినవి

స్టాకుహోం, మే 13:—

రెండు జర్మను విమానములు దక్షిణ స్వీడెనులో స్కాన్సేంట్రీమున లింహోమ్‌పై పునకు యివాళ ఉదయం యెగురుచుండగా స్వీడిషు విమానమ్ము శతఘ్నులు వాటిపై గుండ్లు నుప్పించి, వెనకకుపోవునట్లు చేసినవి.

న్యూసౌతువేల్సు ఎన్నికలు

కార్మికపక్ష విజయము

ఆస్ట్రేలియా ఫెడరల్ ప్రభుత్వమున మార్పులు జరగవచ్చును

సిడ్నీ, మే 13:—

న్యూసౌతు వేల్సు స్టేటు ఎన్నికలలో కార్మికపక్షమునకు ఎక్కువ స్థానములు వచ్చుటవల్ల యుద్ధసలహా కౌన్సిలులో కార్మిక సభ్యుడు గానున్న డా॥ హెర్బర్టు ఇవాటు యొక్క స్థితి ఫెడరల్ రాజకీయాలలో మరింత బలపడినదని అతనిపక్షంవారు అనుకొంటున్నారు.

దక్షిణ ఆస్ట్రేలియాలో భూమ్బ నియోజక వర్గమునుండి ఫెడరల్ ఉప-ఎన్నికఫలితముపై ముందుసంగతులు చాలావరకు ఆధారపడి యుండును. అక్కడ కార్మికపక్షపు అభ్యర్థి గెలిస్తే కామన్వెల్తు, ప్రభుత్వం రాజీనామా యివ్వవలెనని తక్షణమే కోరుతారు. "అక్కడ విజయంకలిగితే ప్రతినిధులసభలో సగం స్థానములు కార్మికపక్షమునకు ఇవ్వవలెనని కోరినమాట రుజువవుతుంది" అని కర్టిసుగారన్నారు. ప్రభుత్వం బుత్బీస్థానమును నిలబెట్టుకొన్నయెడల, జాతీయ ప్రభుత్వమును ఏర్పరచవలెనని డా॥ ఇవాటుగారి అనుచరులు ఒత్తిడితెస్తారు. కర్టిన్‌గారి బదులు ఇవాట్‌గారిని నియమించవలెనని వారు ఇప్పుడే కోరుతున్నారు.

మాల్టాపై వరుసగా శత్రువిమానములు వచ్చినవి

నష్టం అత్యల్పం

మాల్టా, మే 13:—

సోమవారంరాత్రి ఆక్సిసు రాజ్యాల విమానములు ఒకవరసన అనేకదాడులు మాల్టాపై జరిపినవి. అనేక బాంబులను వేసినా, సివిలియను సైనికజననష్టం కలుగలేదు. సివిలియను వస్తువునష్టం లెక్కింపదగినదికాదు. నేటిఉదయం (మంగళవారం) దాడుల తర్వాత పరిశీలన విమానములు వచ్చినవి. మధ్యాహ్నం ఒకచిన్న బాంబరు జట్టు అనేకపోరాటవిమానముల రక్షణక్రిందవచ్చి బాంబులువేసెను, కాని నష్టం ఎక్కువకలిగించలేదు.

గస్తీ తిరుగుచుండిన బ్రిటిషు విమానములు శత్రుపోరాట విమానములను యెదుర్కొన్నవి. అవి కొన్ని చెడిపోయిన ట్లుండెను. సివిలియను జననష్టం కొద్దిగానే ఉండెను. కొందరికి మాత్రం ప్రమాదకరంగా గాయములయ్యెను. సివిలు ప్రభుత్వం ఆస్తికి సివిలియను ఆస్తికి కొంతనష్టము కలిగెను. ఒక ప్రార్థనామందిరమునకు, ఒక స్కూలుకు బాంబులు తగిలినవి.

నాజీపార్టీ నాయకుల సమావేశం

హిట్లరు యాజమాన్యమున జరుగుట

బర్లిను, మే 13:—

జర్మనీలో నాజీపార్టీ నాయకులను, ఉపనాయకులను హిట్లరునేడు సమావేశపరచెను.

ఈజిప్టులో గ్రీకుపటాలము

కెయిరో, మే 13:—

ఈజిప్టులోని గ్రీకులు ఒక పటాలముగా ఏర్పడిరి. ఇదేవిధముగా ఉత్తర దక్షిణ అమెరికాలలోను దక్షిణాఫ్రికాలోను ఆస్ట్రేలియాలోను కొన్ని గ్రీకుపటాలములు ఏర్పడెను. ఈ పటాలములకు అమెరికను ఆయుధములు సప్లయి యగును.

జేమ్సు రూజ్వాల్టు

గ్రీకురాజుకు తండ్రిసందేశము నందజేసెను

కెయిరో, మే 13:—

కెప్టను జేమ్సురూజ్వాల్టు క్రీటుకు వెళ్లి, తన తండ్రి యునైటెడు స్టేట్సు అధ్యక్షుడు, యిచ్చిన ఉత్తరమును గ్రీకురాజుకు అందజేసి తిరిగి వచ్చెను.

పోలిషు ప్రధాని

అమెరికా బాంబర్లలో ఇంగ్లాండుకు వచ్చుట

లండను, మే 11:—

పోలిషు ప్రధాని సికోర్స్కి సేనాని నిన్న ఈ దేశానికి అట్లాంటిక్ దాటివచ్చిన అమెరికాబాంబర్లలో ఒకదానిలో యునైటెడుస్టేట్సునుండి తిరిగివచ్చెనని నేటిరాత్రి తెలుపబడినది.

అత్యుత్తమమైన

వజ్రములకు

నవనాగరక ఆభరణములకు

నమ్మకమైన స్థలము.

'బావలాల్'

"రామకోటి" బిల్డింగ్

రత్తన్ బజారు

పార్కుటౌన్, మదరాసు.

మా పాపు ఆదివారములలో మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.

వాతావరణస్థితి

1941-వ సం॥ మేనెల 14-న తేది బుధవారము ఉదయము 8 గంటలకు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	నైరుతి 1-వ తేదినుండి వర్షము	సూర్యుడు కన్నా ఎత్తు, తేడా
గోపాలపూరు	89	76	0.8	0.9	—0.7
విశాఖపట్టణము	91	77	0.1	0 1	—1.1
కాకినాడ	98	76	—	0.3	—0.9
మచిలీపట్టణము	96	81	0	0	—1.0
కర్నూలు	105	74	0	0.7	0.4
బళ్లారి	103	77	1.1	3.4	+2.0
కడప	106	86	0	2.0	+1.2
నెల్లూరు	102	82	0	0	—0.7
కడలూరు	98	80	0	1.2	+0.8
వెల్లూరు	101	81	0	2.5	+0 4
సేలము	0	0	0	0	+ 0
కోయంబత్తూరు	95	76	0	2.9	+0.5
తిరుచినాపల్లి	101	82	0	1.5	—1.4
నాగపట్టణము	91	84	0	0 9	—0.8
మధుర	96	81	0	8.1	+ 0
పాంబన్	93	81	0.1	0.7	—1.2
పాలంకోట	0	0	0	5.8	+ 0
తిరువేండ్రము	91	73	0	4.4	—2.8
కొచ్చిన్	87	79	0.1	3.8	—3.8
మంగళూరు	91	80	0	2.2	—0.1
మెర్కారా	82	66	0	5.0	+0.8
మద్రాసు	94	82	0	0.2	—0.6
బెంగుళూరు	90	72	0	6.8	+3.4
కూనూరు	0		0	0	0
కోడైకెనాల్	69	5	—	5 3	—2.6
కాలికట్టు	92	80	0	5.8	—0.9
కొలంబో	89	75	0.3	11.2	—3.8
బొంబాయి	83	3	0	0	—0.1
కలకత్తా	94	77	0	3.3	—1.1
కాన్పూరు	98	74	0	0.3	— 0
ఢిల్లీ	91	76	0	0.7	+0.1
కరాచీ	0	0	0	0	— 0
లాహోరు	0	0	0	0	— 0
లక్నో	91	78	0	0.6	— 0
మైసూరు	85	78	0	9.3	+4.6
నాగపూర్	11	84	0	0.1	—0 6
పెషావర్	75	61	0.1	1.0	—1.4
రంగూన్	0	0	0	0	— 0
సిమ్లా	68	58	—	2.5	—0.4
అనంతపూరు	0	0	0	0.9	— 0
ముర్రి	58	46	0.5	3.3	—2.1
ఊటకమండల్	74	55	0	5.0	—0.9
హైదరాబాదు	96	77	0	0.7	—0.8
పూనా	104	72	0	0.2	—0.5
అహమ్మదబాదు	102	80	0	0	—0.2
గ్వాలియర్	0	0	0	0	— 0

పూన, మే 14:—

అస్సాం, ఒరిస్సా ఉత్తర దేశములందు, ఉత్తర హైదరాబాదునందు కొద్దిగ వర్షించెను. మదరాసు ఉత్తరతీరము, మైసూరులందు ఉరుములతో వర్షించెను. కటకం, గోపాలపురం, శ్రీనగరులందు ½ అం. కురిసెను.

వేడిమి సామాన్యము 14 వ తేదీ సాయంకాలంవరకు ఉత్తర దేశమునందు, మదరాసు ఉత్తరతీరమునందు, హైదరాబాదునందు, దక్షిణమున వర్షించును. (అ. ప్రె.)

రాకపోకలు

మదరాసు, మే 14:—

సర్ జార్జిబోసుగారు, టి. ఆప్టిగారు, హెచ్. ఎం. హుడుగారు, గవర్నరు అయ్యెదరులు నిన్నరాత్రి ఉదకమండలం పోయిరి.

ఎస్. బ్రిగ్సుగారు నిన్నరాత్రి కొలిగుపోయిరి.

ఎస్. పున్నయ్యగారు, హెచ్. క్రాసుగారు (ఎస్. ఐ. ఆర్.) చీఫు సూపర్నెంటు నేడు తిరుచునాపల్లినుండి వచ్చిరి.

స్థానిక వార్తలు

మదరాసు గవర్నరువారి యుద్ధనిధి

మదరాసు, మే 13:—

పై యుద్ధనిధికి యీరోజువరకు అందిన చందాల నికరమొత్తం రూ 1098[illegible]280-4-6 నేటి వసూళ్ళమొత్తం రూ 6010-12-0.

శ్రీ యస్. శ్రీనివాసఅయ్యంగారు

మదరాసు, మే 13:—

కొడైకనాలులో 10 రోజుల క్రిందట జ్వరముతో జబ్బుపడిన శ్రీ యస్. శ్రీనివాస అయ్యంగారు నిన్నవారము చెన్నపురికి తిరిగి వచ్చిరి. ఇక్కడ వచ్చినప్పటినుండి వారు చికిత్సపొందుచూ యిపుడు నయము గాంచుచున్నారు. పూర్తిగా విశ్రాంతి గైకొనవలసిందని వారికి వైద్యులు చెప్పియున్నారు. (యు. ప్రె.)

ఎగ్మూరుకోర్టు:

ముగ్గురు సత్యాగ్రహులకు శిక్ష

(అబ్బాస్ ఆలీగారి ఎదుట)

చెన్నపురి, మే 14:—

నేటి ఉదయం నగరమందలి వివిధ ప్రాంతముల సత్యాగ్రహజేసిన ముగ్గురు సత్యాగ్రహులకు చీఫు ప్రెసిడెన్సీ మేజస్ట్రీటు భారతరక్షణ నిబంధనలక్రింద మూడేసి నెలలు కఠినశిక్షయు, 'ఎ' క్లాసును విధించిరి.

వ్యాయామక్రీడలు

విల్లింగ్డన్ గిన్నెహాకీ

మదరాసు, మే 13:—

యస్. ఐ. ఏ. ఏ. వారి యాజమాన్యమున జరుగు విల్లింగ్డన్ గిన్నెహాకీ పందెములు మే 16 వ తేదీనుండి ప్రారంభముకానున్నవి. బయటనుండి జట్టుకు రెండుస్థానములు వచ్చుబడియున్నవు ఏ విషయంతో తెలియగు. స్థానికజట్లు 14 పోటీచేసియున్నవి. యం. యస్. యం. రైల్వే, యం. యు. స్, యం. స్. సి. ముస్లిములు, ఆంగ్లో హైందవుల మున్నగుజట్లు పోటీచేసియున్న కారణమున పందెములు ఆకర్షణీయముగా నుండునని ఎంచవచ్చును.

కార్పొరేషను కాంగ్రెసు కౌన్సిలర్లు

చెన్నపురి, మే 14:—

కాంగ్రెసు పేరిట యెన్నుకోబడిన శ్రీ సత్యమూర్తి, గద్దెరంగయ్య నాయుడుగారలు కమిషనరు పుల్లారెడ్డిగారు యిచ్చిన నోటీసుపై తమ సభ్యత్వస్థానములను గోల్పోవలేదని సమాధానములు పంపిరి. ఎం. ఆదికేశవులు నాయకర్, కె. వెంకటస్వామినాయుడు గారలకు నోటీసులు అందినవి. వీరిరువురు సమాధానములు పంపుటతోనే కార్పొరేషను కమిషనరుగారు మద్రాసు స్మాలుకాజెస్ కోర్టులో సభ్యత్వ నిర్ణయముపొందుటకు దావాదాఖలు చేయగలరని తెలియుచున్నది.

తంతి ప్రకటన

మదరాసు, మే 14:—

క్రీటు ద్వీపమునకు ప్రభుత్వపు తంతి వార్తలు లేవు. యితర సాధారణ తంతి వార్తలు విశేష రోజులు ఆలస్య మగును. (అ. ప్రె)

శ్రీ దిగువర్తి రామస్వామిగారి విడుదల

చెన్నపురి, మే 14:—

శ్రీ దిగువర్తి రామస్వామి యం. యల్. ఏ. గారు మొన్న తిరుచునాపల్లి నుండి విడుదలయి నిన్న మద్రాసునకు వచ్చిరి.

ఉరుగ్వే ప్రభుత్వం

ఇటాలియను నావలను ఇటాలియనులు కిచ్చివేయలేదు

బ్యూనస్ ఎయిర్స్, మే 14:—

ఉరుగ్వే ప్రభుత్వము తాను వశపరుచుకొనిన ఇటాలియను నావలను ఇటాలియనులకు ఇచ్చివేయలే దనియు, ఆ నావలకు సంబంధించిన ఇటాలియను నాబికులను నావలలో ఉండుటకు మాత్రమే అనుమతించిరనియు, ఆ నావలు ఉరుగ్వే ప్రభుత్వాధికారుల కాపాలాలో ఉన్నవనియు నమ్మకముగా తెలియుచున్నది. ఆ నావలను ఇచ్చివేసెనని విచీనుండి వచ్చినవార్త అబద్ధము.

ఇంగ్లండువై స్వల్పవిమానదాడి

లండను, మే 14:—

ఇంగ్లండుపైన మంగళవారంరాత్రి శత్రు విమాన సంరంభం చాలా తక్కువ. కోస్తాప్రదేశములో కొద్దిగా బాంబులు పడినవి. ఆస్తికి, ప్రాణమునకు కలిగిన నష్టము చాలా స్వల్పము. మే 10 వ తేదీ రాత్రి కూలిన 33 జర్మనువిమానములలో హెర్ హెస్ గారి విమానములను లె

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, మే 13:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు స్థిరముగా నుండి వ్యాపారం ఉత్సాహముగా జరిగెను. కాఫర్సుకు గిరాకి కల్గెను. మాంగనీటాలకు స్థిరముగా నుండెను. గిల్టెడ్జీలు పైలు పట్టాల వాటాలు మార్పులేకుండెను. విదేశ బాండ్లలో జపాను పైనా బాండ్లనెల పెరిగెను. వాల్ స్ట్రీటు వ్యాపారం మందముగా నుండెను.

విదేశధరలు

(యూటరు ప్రత్యేకస్వీన్)

లండను వెండి బంగారు

లండను, మే 13:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-7/16
వాయిదా	23-1/2	23-1/2
కొన్నబార్ బంగారు హా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, మే 13:—

	కడపటిధర	నేటిధర
యూబాయిపత్రములు 3½% పా	69½	69½
కాన్సోల్సు 2½% పా	78⅝	78⅝
కన్వర్షనులోను 4½% 1961	104½	104½
యుద్ధపత్రములు 4½ 1952 పా	103⅞	103⅞
ఫండింగులోన్ 4% 1960/90	113⅛	113⅛
విక్టరీబాండ్లు 4% పా	111⅞	111⅞
బార్క్లేబ్యాంకి ఐ. ఎ. అండ్. సి.	8-3/4	8-3/4
ఈస్టరను బ్యాంకు పా	4¾	4¾
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	72/-	72/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	3½	30½

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 13 —

	కడపటిధర	నేటిధర
మే	12.29	12.80
జూలయి	12.30	12.85
అక్టోబరు	12.46	12.96
డిసంబరు	12.51	13.02
మధ్యరకము హాజరు	12.54	13.26

July (Highest) 12.85 at 2.59 P. M.
,, (Lowest) 12.53 at 10.23 A. M.

న్యూయార్కు మారకం

న్యూయార్కు, మే 13:—

వెనుకటి ముగింపు నేటి ముగింపు

జి. టి. న్యూయార్కు లండను మీద 4.03¼ 4.03½

బొంబాయి షేరు మార్కెట్టు

బొంబాయి, మే 13:—

మారకము

తంతిద్వారా (తయారు)	షి 1/5-15/16
డిమాండు బ్యాంకి బిల్లు	షి 1/5-15/16
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	332¾

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ ¼%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 13:—

టంకశాలబంగారు తయారు తు 1-కి	42-2-8
మొదటి వాయిదా (న్యూటితో)	42-2-9
రెండవ వాయిదా ,,	42-3-6
వెండి 100 తులములకు తయారు	62-10-0
మొదటి వాయిదా (న్యూటితో)	62-10-0
రెండవ వాయిదా ,,	62-11-0
పవరను 1-కి	28-8-6

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 13:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ (ఏప్రిల్-మే 1941)	271-8-0
,, (జూలై-ఆగస్టు)	288-4-0
,, (క్రొత్త ఏప్రిల్-మే 1942)	215-8-0
ఉప్రా మే	164-12-0
,, జూలై	166-8-0
,, (డిసంబరు-జనవరి)	171-0-0
బెంగాల్ మే	127-12-0
,, జూలై	130-0-0
,, (డిసంబరు-జనవరి)	135-8-0
బ్రోచ్ (జూలై-ఆగస్టు) అత్యధికధర	233-8-0
,, (జూలై-ఆగస్టు) అత్యల్ప ధర	228-8-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై తరువాత అభివృద్ధిగాంచి మరల మందగించి ముగింపువేళకు స్థిరపడెను.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మే 13:—

మార్కెటులో వ్యాపారస్థితి నిలుకడగానే యుండెను. వారమరలు, జూట్లు, తేయాకులు, దూది, గవర్నమెంటు సెక్యూరిటీల వెలలు నిలుకడతోనుండెను. వ్యాపారము కూడా సామాన్యముగా జరిగెను. ఇంజనీరింగు, పారిశ్రామిక వాటాల వెలలు మార్పు లేకుండెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 13:—

మార్కెటులో ధరలు నిలుకడతో ప్రారంభమై వ్యాపారం జరిగే కొద్ది అభివృద్ధి గాంచెను. కాటా డిఫర్డువెల రూ 25 తో ఎక్కువయ్యెను. మిల్లు వాటాలు గవర్నమెంటు చేపరు నిలుకడతో నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% ,,	1948/52	97-7-0
3% ,, ఋణము	1941	100-6-0
3% ,,	1951/54	99-11-0
3% ,,	1963/65	94-6-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు		95-4-0
3½% ఋణము	1947/50	102-9-0
4% ,,	1943	104-6-0
4% ఋణపత్రము	1960-70	108-5-0
4½% ,,	1955-60	112-12-0
5% ,,	1945-55	110-14-0
3% ,,	1946	101-8-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	278-8-0
బొంబాయి కలంకారి	1023-12-0
సెంట్రల్ ఇండియా	285-8-0
సెంచరీ	390-0-0
కొలాబా	166-8-0
గోకాక్	193-8-0
ఇండియన్ స్లీపింగ్	128-0-0
కోహినూర్	395-8-0
ఫోనిక్సు	266-4-0
సోలాపూరు	2910-0-0
సింప్లెక్సు	97-4-0
స్వదేశి	285-8-0
విష్ణుమిల్లు దూది	1207-8-0

మిశ్రమములు

ఆలోకాక్	550-0-0
బిలాపూర్ షుగర్	202-8-0
బొంబాయి, బర్మా	441-4-0
బొంబాయి, బర్మా (కొత్తది)	150-0-0
బొంబాయి స్టీం	308-0-0
బొంబాయి టెలిఫోన్	84-0-0
బొంబాయిటూవ్	132-8-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	3-1-6
సింధియా స్టీం	19-6-0
కిర్లాస్ పూరు	80-0-0
ఆంధ్రవల్లి	1807-8-0
తాతాపవర్	1555-0-0
తాతా హైడ్రో	175-0-0
తాతా స్టీల్ (డిఫర్డు)	1797-8-0
తాతా ,, (ఆర్డినరి)	357-0-0
ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్	85-8-0
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్	28-4-0
బర్మా కార్పొరేషన్	4-5-0
ఇండియన్ కాపర్	1-15-6
ఎలెక్ట్రిక్ అజ్మీరు	12-1-0
బొంబాయి సుబర్బను	185-0-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని	137-0-0
న్యూ ఇండియా ఇన్షురెన్సు	41-14-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	214-0-0
7½% 2-వ ఋణము	146-8-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి	41-12-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది	1547-8-0
,, సగము చెల్లించినది	379-6-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	188-8-0
రిజర్వుబ్యాంకు	102-0-0

బొంబాయిపంటలు

బొంబాయి, మే 13:—

గోధుమలు	(సెప్టెం)	రూ. 4-0 9
అవిసెగింజలు	(సెప్టెం)	5.5.0
తేరుసెనగలు	(ఆగస్టు)	29 5 6

(అ. ప్రె.)

తేరుసెనగలు

చెన్నపురి, మే 14:—

(351 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెక్సికోపప్పు ఆఫీసురకం	23-0-0	23-8-0
స్థానిక రకం		
గ్రాపుకొనుగోలు	21-0-0	21-8-0

తేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు కలది 1-కి) వెల

చెక్కురకం	46-8-0
ఎక్స్‌పెల్లర్	48-0-0

బెంగాయనూనె కొండి పెనాంగ్ 500 పౌనులు కలది వెల

కొలంబో	62-0-0
అమదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు	

ధర ఇంగ్లీషు కొండి 500 పౌనులు కలది

1-వ రకం	66-0-0
2-వ రకం	57-0-0
3-వ రకం	49-0-0

పత్తిధరలు

చెన్నపురి, మే 14:—

పొన్నరి	27-4-9
మాండీరకం	బస్తా 1-కి స్టాకులేదు
తిరువాయూరు చక్కెర కి పుణుగులు	26-14-9
కొయంబత్తూరు	27-2-9

బొంబాయి

బొంబాయి, మే 14:—

మూరకము

టి. సి. రేటు తంతి పై	17-7/8
టి. సి. రేటు దర్శనము	17-7/8
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు డిటా డిటా	18-3/32
బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసముల సాయిదా 18¼ పెన్నీలు	
స్టెర్లింగ్ డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు	
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు	
షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 20¼ లు 100 డాలరులకు	
జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి, రు 61¼ లు ఎన్నులు (నామకము) 100	
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55¼ గిల్డర్సు 100 రూపాయలకు	
లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు	
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 3%	
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%	

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

	రు. అ. పై
2½% ఋణము	1948-52	97-7-0
3% ,,	1941	100-6-0
3% ,,	1951-54	99-10-0
3% ,,	1963-65	94-6-0
3½% జి. పి.		95-4-0
3½% ఋణము	1947-50	102-9-0
4% ,,	1943	104-4-0
4% ,,	1960-70	108-5-0
4½% ,,	1955-60	112-10-0
5% ,,	1945-55	110-14-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము	1952	98-2-0
3% ,,	1953	98-0-0
3% ,,	1959	95-11-0

మైసూరు ప్రభుత్వము

3½% ఋణము	1956-61	104-2-0
3½% ,,	1951-53	107-12-0
4% ,,	1953-63	115-5-0
5% ,,	1965	125-12-0
3½% ,,	1941-51	102-0-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము	1956-61	104-0-0
5% ,,	1948-53	105-8-0
3½% ,,	1956	104-0-0

మదరాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, మే 14:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	8-14-6
84/2 నిప్పాన్ చలవరకం	11-13-0

జపాను బూడిదెవర్ణం ప్రత్తినూలు

(10 పౌనులకట్ట) పెగోడా	14-0-0
ఫూజి	స్టాకులేదు

జపాను లెయాన్ నూలు (సింగిల్సు)

(10 పౌనుల కట్ట) 150 (ఏ) ఫూజి	12-6-0
(150 నెం. 1) జోటి	11-15-0
300 (ఏ) ఫూజి	12-4-0

జపాను లెయాన్ నూలు (డబుల్సు)

(10 పౌనులకట్ట) 2/150 స్టార్ ఎలిఫెంటు	
మగురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	5-12-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	4-6-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	7-1-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

40 నెం (10 పౌ) రంగవిలాస్	8-0-6
40 నెం (10 పౌ) కామధేను	8-0-6
40 నెం (10 పౌ) కోయంబత్తూరు	
60 ఊడమాలపేట యితర రకాలు	8-2-0
60 నెం పయనీరు (5 పౌనులు)	7-1-0
కొలారి (5 పౌనులు)	7-0-6
60 నెం యితర మిల్లులు (5 పౌనులు)	6-12-0
,, ,,	6-15-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

షీట్లో మెటల్‌షీట్స్ ఎ. సి. సి.	20 × 40
,, ,, (బారువ)	312-0-0 315-0-0
రాగిరేకులు	20 × 40 (బారువ) 390-0-0
,, ,,	400-0-0

పదునుచేసిన తోళ్ల ధరలు

పదునుచేసినతోళ్లు (పౌను 1-కి ధర) రమారమిగానున్న ధరలు దిగువ తెలుపబడియున్నవి.

పదునుచేసిన ఆవుతోలు పైర్సు బెంగ్లూరు (5-5½ పౌ)	రు 0-12-6 టు 0-13-0
డిటో (6-6½) ,,	రు 0-11-9 టు 0-12-3
డిటో (7½-8)	రు 0-11-3 టు 0-11-9
పదునుచేసిన ఆవు దూడతోలు	రు 1-0-9 టు 1-2-3
పదునుచేసిన గేదెదూడతోలు	0-10-3 టు 0-10-6
,, ,,	0-7-6 టు 0-8-0

మదరాసు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, మే 14:—

పవరను 1-కి (టోకుధర)	28-10-0
పవరను 1-కి (చిల్లరధర)	28-10-6
బిస్కుటార్ గోల్డు తంగి 1-కి (కొడి)	41-15-6
,, ,, (వా)	42 2.0
గోల్డుమూసా తులము 1-కి	41.8 6
వీరుసెండి తులము 100-కి (కొడి)	63 8-0
వెండి ,, (వా)	62-11-0
ఇండియాలుమము 1-కి	0 10 6

విమానదాడి రక్షణ

ప్రభుత్వోద్యోగులకు శిక్షణ

ఎ. ఆర్. పి. కమిటీ తీర్మానము

మదరాసు, మే 13:—

విమానదాడి రక్షణసంఘము నేడు సర్ జి. టి. బోసుగారి అధ్యక్షతను కోటలో సమావేశమయినపుడు, నగరంలో రక్షణవిధానము వివరములన్ని చర్చించిరి. ఎ. ఆర్. పి. ఇన్స్పెక్టరుల శిక్షణగూర్చి గూడ తీర్మానించిరి. తగిన శిక్షణపొందినవారు లేనందున మదరాసులో రక్షణకార్యక్రమము జరుగకపడుచున్నవి. కావున కొందరు ఇన్స్పెక్టరులకు శిక్షణ యొసంగుటకు నిశ్చయించి, ప్రభుత్వ కార్యాలయంలో ప్రతిశాఖయందు కొందరిని ఏర్చి పంపవలసినదిగా ఉత్తరువుచేయ నిశ్చయించిరి.

శిక్షణపొందినవారు తమ కార్యాలయముల రక్షణ కార్యక్రమములుతక్కినవారికి నేర్పగలరు. ప్రైవేటుకంపెనీలు ప్రజోపయుక్తమగు సర్వీసు కంపెనీలుగూడ శిక్షణకు అభ్యర్థులనుపంప కోరెదరు.

త్వరలో మదరాసు నగరమునందు విమానదాడిరక్షణ హెచ్చరికలు గావింపబడును. ముందుగ ప్రజలకు తెలుపబడును. అపుడు వీధులలో బండ్లరాకి పోకలు అన్నిపనులు నిలచిపోవును. తరువాత రాత్రులందుగూడ హెచ్చరికలు గావించబడును. మరినాల్గు బాకాగొట్టాలు నగరంలో అమర్చబడి, నగరమంతా హెచ్చరిక అందునట్లు చేయుటకు నిశ్చయించబడెను.

మదరాసు పరీక్షల ఫలితాలు

మదరాసు విశ్వవిద్యాలయం ప్రకటించిన ఫలితాలు యీడిగల డిగ్రీలని 15 వ తేదీ సాయంకాలము 4 గం. ప్రకటించబడును:—

బి. ఎ. 3 వ భాగం, బి. ఎస్. సి. 2 వ భాగం బి. ఎస్. సి. ఆనర్సు 2 వ భాగం, బి. వి. ఎస్. సి. ఓరియంటలు పైటిక్స్, బి. ఒ. ఎల్. 3 వ పార్టు, గ్రంథాలయ పరీక్ష.

శ్రీకాకుళం కాంగ్రెస్ కౌన్సిలర్ల రాజీనామా

శ్రీకాకుళం, మే 11:—

శ్రీకాకుళం మ్యునిసిపాలిటీలోని కాంగ్రెసు కౌన్సిలర్లు కాంగ్రెసుమాటను పత్రము యొద దస్కతులు చేయకలేక, తమ కౌన్సిలరు పదవులకు రాజీనామా యివ్వవలెనని రాష్ట్రీ కాంగ్రెస్ సంఘమువారిచే జారీ యబడ్డ యుత్తర్వు ప్రకారము ఇరువుగు సభ్యులు తమ రాజీనామాలను పార్టీ లీడరుగారికి అందజేసిరనియు, మరియొక స్త్రీ కౌన్సిలరు శ్రీమతి దినవర్తి సుభద్రాబాయి గారు ప్రమాణపత్రముపై దస్కతు చేసినదనియు, మిగత కాంగ్రెసు కౌన్సిలు కూడా నిర్ణీతకాలములో తమతమ రాజీనామాలను పంపుదురనియు తెలియుచున్నది.

(స్వ. వి)

టర్కి యుద్ధవ్యయము

135 లక్షల పౌనులు

విచీ, మే 13:—

యుద్ధవ్యయము నిమిత్తమై టర్కీలోని గ్రాండు సేమనలు అసెంబ్లీవారు 135 లక్షల పౌనులను సప్లిమెంటరీ మొత్తముగా మంజూరు చేసిరి.

కొలంబో రబ్బరు

కొలంబో, మే 13:—

పేడు రబ్బరు వెల చాప, క్రేప్ రెండూ 61 సెంట్లు.

నిన్నటి ముగింపు ధర అదే

పింహళపు పంటలు

కొబ్బెర (బాదవ 1-కి) రూ. 26/50

కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఎం. బి. టన్ను 1-కి) రూ 190 00 (నామకం)

(అ. ప్రె.)

● స్వాతంత్ర్యవాదులకు
● సామ్రాజ్యవాదులకు

అనేక విషయాలల్లో అభిప్రాయభేదాలు రానూవచ్చు పోనూవచ్చు కాని

చరఖామార్కు సబ్బులు

వాడటం విషయంలో మాత్రం సర్వేసర్వత్రా ఒకే ఒక అభిప్రాయం పాతుకుపోయివుంది

చరఖాసబ్బులు

చేతితోతయారు
కాబట్టాయి
సువాసనను నెదజల్లుతూ
సుందరంగా సున్నితంగా,
చౌకగా వుంటాయి
కొనండి—వాడండి—సుఖించండి,

నిర్మాతలు:

సౌత్ ఇండియన్ సోప్ వర్కు

మదరాసు.

సోల్ ఏజంట్లు: ఆంధ్ర దత్తమండలాలకు తటవర్తి నారాయణమూర్తి & సన్స్

| భీమవరం |

వయోజన విద్యాలయం

బాపట్ల విద్యార్థుల ప్రచారము

(స్వకీయ విలేఖరి)

బాపట్ల, మే 12:—

బాపట్ల విద్యార్థుల యాజమాన్యమున యేర్పడిన వయోజనవిద్యా ప్రచారసంఘమువారు కొల్లూరు శిక్షణశిబిరమునకు వెళ్లి శిక్షణబడసిరి. మేనెల ఒకటితేదీన బాపట్లలో రెండు విద్యాలయములు ప్రారంభించిరి.

బాపట్లలో భీమావారివీధిలో శ్రీ కొమరవోలు రాజయ్యగారి ఆధిపత్యముక్రింద బహిరంగసభ జరుపబడినది. శ్రీ బెండపూడి నారాయణరావుగారు అడ్వకేటు ప్రారంభోపన్యాసము చేయుచు ప్రస్తుతము మన నిస్సహాయ స్థితిని చూపుటకు యిదియే చేయతగ్గ పని యనియు మార్గమనియు చెప్పిరి.

క్రిందటి సంవత్సరపు నివేదికను క్రిందటి వయోజన విద్యా ప్రచారక సంఘ కార్యదర్శి చదివిరి. అప్పుడు సాయపడిన శ్రీరాజులపు యువకులకు వందనములు అర్పించిరి.

శ్రీ నాళం రామచంద్రరావుగారు, చివుకుల వెంకటేశ్వర్లుగారు, అవ్వారి సుబ్రహ్మణ్యంగారు, విద్యావశ్యకతను యితరదేశ పరిస్థితులను వివరించిరి.

సదరురోజుననే కంభంపాటి సూర్యనారాయణగారు కొత్తపాలెములో ప్రారంభించిరి.

కుక్కలవారిపాలెములో సుబ్రహ్మణ్యంగారు చివుకుల వెంకటేశ్వర్లుగారు మరితొక పాఠశాల ప్రారంభించిరి.

కాకినాడ గాంధీలైబ్రరీ

కాకినాడ, మే 12:—

కాకినాడ గాంధీ పుస్తకభాండార సభ్యసాధారణ సమావేశము నిన్న సాయంకాలము గం. 4-30 లకు జరిగినది. మ్యూనిసిపల్ (హరిజన్) కౌన్సిలరు శ్రీ పచ్చిపాల నరసింహంగారు రగ్గయ్యకులుగానుండి సభ నడిపించిరి. యువకులు, విద్యార్థులు యీ గ్రంథాలయమును శీఘ్రకాలములో నభివృద్ధికి దెచ్చినందులకు సంతోషమును తెలిపి మ్యూనిసిపాలిటీవారు తప్పక ఈ యుత్సాహధరిత గ్రంథాలయమువారిని ప్రోత్సహింతురనియు ధనసహాయము చేయుదురనియు నిరి.

కార్యదర్శి: శ్రీ చక్రపాణిగారు సంఘాభివృద్ధిని గురించి తెలిపిరి. పెక్కుమంది సభ్యులు కార్యసందర్శనముగా ఉపన్యసించిరి.

సమీపవీధుల నిరక్షరాస్యులసంఖ్య మొదలను వివరముల సమకూర్చబడిన వెంటనే గ్రంథాలయమువారు వయోజనుల నక్షరాస్యులనుచేయుటకు ప్రపంచ విజ్ఞానమిచ్చి వయోజనవిద్య అమలులో పెట్టుటకు తీర్మానింపబడెను.

వీధిపేరు కవర్డ్రడ్రైయిన్ అనునది సభ్యుముగలేరు గావున గ్రంథాలయవీధియని గాని, గాంధీ వీధియని గాని ఆ వీధికి పేరుపెట్టవలెనని మ్యూనిసిపల్ సంఘమును కోరుటకు తీర్మానింపబడెను. మటియు గ్రంథాలయమునకు విరివిగ ధనసహాయము చేయుటకును మ్యూనిసిపల్ సంఘమును కోరుచు తీర్మానించిరి.

(స్వ. వి.)

శాస్త్ర ప్రపంచమును దిగ్భ్రమపరచిన అద్భుత పరిశోధన

బంగారము తులము రూ. 2/—లు

"మినర్వాగోల్డు"ను గురించి అందరు చెప్పుకొనుచున్నారు. ప్రతి పరీక్షవల్లను మంచి బంగారము బదులు శ్రేష్ఠమైనదని విశదమైనది. ఇది గీటురాయిమీద పైతము మంచి బంగారు వన్నెయే యుండునే. బంగారమువలె కరిగి పోయవచ్చును.

ఏమాత్రము మాసిపోదు. బంగారమువలె పచ్చగా నుండును.

దేశీయమైన సుప్రసిద్ధ వార్తాపత్రికలు దీనిని గురించి గొప్ప విమర్శనలు ప్రకటించినవి. ఒక పర్యాయము కొని పరీక్షించినవారు, మరల, మరల కొనిరి.

సయ్యద్ అహమ్మద్ హుస్సేన్, మేజస్ట్రేట్, అల్‌మోరా. 5-12-40 తేదిన ఈ విధముగా వ్రాసెను:— "మినర్వాగోల్డు" పార్సిలు చేరినది. దీనితో రు. 50/-లకు ఒక చెక్కు పంపుచుంటిని, దయయుంచి ఆ మొత్తమునకు సరిపోవు ఆభరణములను పంపవలయును."

నచ్చనిచో పైకము గ్యారంటీగా వాపసుచేయబడును.

ఒక్కతులము ఖరీదు రు.2/- 3 తులాలు రు. 5-8/- 6 తులాలు రు. 10/- 40 తులాలు రు.50/- (పోస్టేజి అణాలు 8/- అధికము) 6 తులాలపైన ఆర్డరు యిచ్చిన పోస్టేజి ఉచితము. రెడీమేడ్ ఆభరణములు, గాజులు జత రు. 2/- చెవులపోగులు జత రు. 3/- ఉంగరములు (బొంబాయి ఫ్యాషన్) ఒక్కొక్కటి రు. 2/- ఉంగరములు (జూయలీడు) ఒక్కొక్కటి రు. 3/- గొలుసులు ఒక్కొక్కటి రు. 12/-లు యెల్లప్పుడును స్టాకులో నుండును. ఇతర యిమిటేషన్ లున్నవి జాగ్రత. చౌకధరలకు ఆకర్షణీయమైన బహుమతులకు మోసపోకుడు. "మినర్వా గోల్డు" ఒక్కటి మాత్రమే యిప్పుడున్న యిమిటేషన్ బంగారము. అది నిజమైన బంగారమునకు బదులు వాడవచ్చును.

అన్నిచోట్లను యేజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Write to:—AMERICAN MINERVA GOLD HOUSE,
Post Box No. 46 (A. P. M.) AMRITSAR.





(15 5-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. "స్వాగతం" (రికార్డులు), 7-35 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ టి. ఆర్. రత్నవేలు మొదల్యారు (స్టీడేలు) 8-20 గం. ఫిలింసాటల రికార్డులు. 8-50గం. ఆంగ్లమునవార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.85 మీటర్లు.) మధ్యాహ్నము: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ టి. ఆర్. రత్నవేలుమొదల్యారు (స్టీడేలు) 2-0 గం. తమిళవార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. యూరోపియను కార్యక్రమం. 2-40 గం. టాకీ రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం (తమిళము) 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీ యస్. నాగరాజన్ (గాత్రం) 5-45గం. జంత్రసమ్మేళనం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుల వాద్యసంగీతం. 6-30 గం. క్రొత్తఆల్బుడు (తమిళనాటిక) 7-0 గం. తెలుగులో ప్రపంచ వార్తల విమర్శ - (శ్రీ నాగ్ల వేంకటేశ్వరరావు) 7-15 గం. వాణిజ్య వార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ దేశమంగళం సుబ్రహ్మణ్యయ్యరు (వీణ) 8-50 గం. బర్లిన్ వార్తలగూర్చి ఆంగ్లమున సంభాషణ (లాహోరునుండి ప్రసారం) 8-45 గం. శ్రీ యస్. నాగరాజన్ (గాత్రం) 9-15 గం స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. వర్తమాన విశేషాలు తదనంతరం 60.98 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-30 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీ దేశమంగళం సుబ్రహ్మణ్యయ్యరు (వీణ) 10-0 గం. చిత్తూరు సుబ్రహ్మణ్యం పిల్లై, శ్రీమతి యస్. సి. వసంతకోకిలం రికార్డులు. 10-30 ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయము: 7-30 గం. సంగీతం. 7-45 గం తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ కే. ఏ. రాధాకృష్ణపిళ్లై (గాత్రం) 8-30 గం. పల్లవం సంజీవరావు మురళి రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా: 1-0 గం. గ్రామాఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి రాజలక్ష్మి సంతానం (గాత్రం). 2-0 గం. తమిళమునవార్తలు. 2-5 గం. వేణుగాన పాఠశాల. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. వాద్యసంగీతం. 5-15 గం. కంజీవరం వి. గంగాధరపిళ్లై (నాగస్వరం). 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. నాసీం బాణోబృందం రికార్డులు. 6-15 గం. సంగీతపాఠం. 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. వార్తా విమర్శ. 7-15 గం. నోటీగానం 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. కంజీవరం వి. గంగాధరేశ్వరంపిళ్లై (నాగస్వరం). 8-30 గం. మాటపాపెట్టి. 8-40 గం. శ్రీ కే. ఏ. రాధాకృష్ణపిళ్ళై (గాత్రం). 9-20 గం. ఆంగ్లమునవార్తలు: 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

మైసూరు జెయిలుసంస్కరణ సూచనలు

ఆంధ్రపత్రిక

1941 సం. మే 13 తేదీ మంగళవారము

ఎండ వానలలో ఎల్లప్పుడు
సూర్యుడుమార్కు గొడుగులు
వాడుడు.
సేట్ నాగజీ పురుషోత్తం & కో. మద్రాస్.

రుడాల్ఫు హెస్సు పరారీ

(౧)

జర్మనురేడియో అంగీకరించుట

మతిభ్రమణమో లేక బ్రిటిషువారి కృత్రిమమో కారణమనుట

లండను, మే 13:—

రూడాల్ఫు హెస్ హెస్సు పారిపోయినట్లు నేడు నాజీరేడియో జర్మను ప్రజలకు కీర్తించెను. గ్లాస్గోవద్ద తన విమానమునుండి దూకిన తరువాత హెస్సు గాయపడెను. తన ఆంగ్ల మిత్రులద్వారా ఇంగ్లండుతో ఒడంబడిక చేసుకొనుట సాధ్యమని హెస్సుతలచినట్లు ఆయన వదలిపెట్టి పోయిన కాగితముల వలన తెలియుచున్నది. హెస్సుమతి భ్రమణమువల్ల బాధపడుచుండెను. అని రేడియో ఉపన్యాసకుడు చెప్పెను.

హిట్లరుతరువాత జర్మనీ నియంతకాదగిన హెర్ హెస్సు స్కాట్లాండులో దిగినట్లు మొదటిసారి నేడు జర్మనురేడియో అంగీకరించెను కాని మతిభ్రమణపు లక్షణములు చూపుచుండిన వానిని తన తరువాత రాజ్యాధిపత్యమున కేల హిట్లరు నియమించెనో రేడియో ఉపన్యాసకుడు తెలుపలేదు. ఆంగ్లేయులు కృత్రిమము చేసి ఆయనను తీసికొనిపోయిరని, లేక బ్రిటిష్ సామ్రాజ్యము సంపూర్ణముగా నాశము కాకుండుటకు హెస్సు ఆత్మత్యాగము గావింపదలచెననియు రేడియో సూచించెను.

నాజీపార్టీవారి ప్రకటనము

లండను, మే 13:—

హెర్ హెస్సు స్కాట్లాండు వెళ్లిపోయినవిషయమై నాజీపార్టీవారు దీర్ఘమగు ప్రకటన గావించుచు ఈ క్రింది విషయములు తెలుపుచున్నారు:—

తనకు తెలిసిన ఆంగ్లేయులతో స్వయముగా తాను మాట్లాడుచో జర్మనీకిన్, బ్రిటెనుకను ఒడంబడిక కుదురునను భ్రమ అతని నావరించెను. లండనువార్త నృపపరిచినట్లు ఆయన ఆకాశగోడును నుండి స్కాట్లాండులో దిగెను. తాను చూడదలచిన ప్రదేశమునద్ద ఆయన దిగెను. గాయపడి పడియుండగా అతడు బ్రిటిష్‌వారినే పట్టుకొనబడియుండును. పార్టీకి చిరపరిచితుడగు రుడాల్ఫు హెస్సు చాల సంవత్సరముల నుండియు శారీరకరోగముల వల్ల బాధపడుచు, జ్యోతిషము, కనుకట్టువిద్య మున్నగు తంత్రముల నశ్యసించుచుండెను. హిట్లరుకు మతిభ్రమణకలిగించి, ఆయన ఈవిధముగా చేయుటకు యితర ప్రజలెంతవరకు బాధ్యులో విచారింపబడుచున్నది. హెస్సు తుట్టతుదకు బ్రిటిష్‌వారి బోనులోని కాకర్షింపబడెననికూడ తలపవచ్చును. ఐనను, ఆయనచేసిన పనివలన మొదటిప్రకటనలో తెలుపబడినట్లు ఆయన మతిభ్రమణమునకు లోనై యిట్లు చేసియుండునని నిశ్చయమగుచున్నది హిట్లరు హృదయపూర్వకముగా శాంతికై చేసిన ప్రయత్నము లన్నియు నితరులకంటె యెక్కువగా హెస్సుకు తెలిసియుండెను యుద్ధము యిక మీద గూడ సాగినచో బ్రిటిష్ సామ్రాజ్యము సంపూర్ణముగా నాశమగునని ఆయన తలచుటచే తన్ను ఆహుతిచేసియైనను బ్రిటిష్‌సామ్రాజ్య వినాశము తప్పింపవలెనను భ్రమకు ఆయనలోనైనట్లు స్పష్టమగుచున్నది. నాజీపార్టీ నిర్వహణ మొక్కటే హెస్ పని యైయుండెను. ఇతర పనులేమియు ఆయనకు లేవు. ఈవిషయము అందరికిని తెలిసియేయున్నది. తాను చేయుచున్న పనియొక్క అర్థముగాని, దానివలన కలుగు ఫలితములు గాని హెస్సు ఆలోచించినట్లు కనబడదు. ఆయన వదలిపోయిన కాగితములవలన ఈ విషయము స్పష్టమగుచున్నది. అనర్థదాయకములగు నీభ్రమలకు ఈఆవేశపరుడు, లోనైనందుకు నేమన లిష్టు సోషలిస్టు పార్టీవారు దుఃఖించుచున్నారు. బ్రిటనుపైయుద్ధముచేయుట జర్మనీకి తప్పనిసరియయ్యెను. బలవంతముపై జర్మనీప్రజలు బ్రిటెనుపై యుద్ధముకొనసాగింపవలసిన వారైరి. బ్రిటిషు నాయకులు పదభ్రష్టులగువరకు లేదా సంధికి సిద్ధముగా నుండువరకు యుద్ధము కొనసాగింపబడును. అని నాజీపార్టీ ప్రకటన తెలుపుచున్నది.

బర్లినులో అధికారుల అభిప్రాయము

బర్లిను, మే 13:—

హెస్సు ఆనారోగ్యముగానుండెను. నరముల బలహీనతవలన ఆయనబాధపడుచుండెను, రాత్రిపూట నిద్రలో నడుచురోగమువలన గూడ బాధపడుచుండెను అని అధికారులు చెప్పుచున్నారు. బ్రిటిష్‌వారు బుద్ధిపూర్వకముగా హెర్ హెస్సును తమవలలోని కాకర్షించి యుండిచ్చునని గూడ వారనుచున్నారు.

హెస్సుకు పిచ్చిపట్టలేదు-నాజీలలో చీలికకలిగినది

హెస్ దాది అభిప్రాయము

కైరో, మే 13:—

రూడీకి (రూడాల్ఫు హెస్ ముద్దుపేరు) పిచ్చిపట్టిన దను మాట నేను నమ్మజాలను. నాజీలలో గొప్ప చీలికయైన కలిగియుండవచ్చును, లేదా యేదోగొప్పప్లానువేసుకొని ఈపని చేయుండవచ్చును అని రూడాల్ఫు హెస్సుకు బాదిగా నుండిన ముసలమ్మ ఫ్రౌపాలా అనునామె చెప్పెను. మరియు ఆమె యిట్లు చెప్పెను:— "అతడు పెరిగి పెద్దవాడైనదాక నేను ఆతని సాకితిని. చిన్నప్పటినుండియు ఆతడు విశాల బుద్ధికలిగియుండెను. అతడు ఉదాత్తగుణములు కలవాడైయుండెను. అతనివద్ద కృత్రిమమనునదిలేదు. జర్మనులు అజేయులని ఆయన డంభములు పలుకుచుండెను. పాఠశాలలోగాని, యితరత్రగాని అందరికన్న మిన్నగానుండవలెనని ఆయన ప్రయత్నించుచుండెను. తనతండ్రితో ఆతడు ముఖ్య రాజకీయ సమస్యలను చర్చించుచుండెను." అని ఆమె చెప్పెను. హెస్సు ఈ విధముగా లోపుట్టెను. చిన్నతనమున ఈ విధముగానే విద్య నభ్యసించెను.

హిట్లరు స్థానే నియమింపబడిన బోర్‌మెను గారు

బర్లిను, మే 13:—

బోర్‌మెన్‌గారిని హెస్సు స్థానే నియమించుచు హిట్లరు గావించిన ప్రత్యేక శాసనములో ఈవిధముగానున్నది:—"బోర్‌మెనకు "హిట్లరు డిప్యూటీ" అను బిరుదము కలదు. హెర్ హెస్‌గారి కుండిన బిరుదము యిప్పుడు రద్దుచేయబడినది. బోర్‌మెన వ్యక్తిపరముగా హిట్లరుకు బాధ్యుడై యుండును."

హెస్సు అన్నకుమారుడు అమెరికా కొలువులోనున్నాడు

బ్రిస్టల్, (టెన్నెసీ) మే 13:—

రూడాల్ఫు హెస్సు అన్నకుమారుడు గుస్టావ్ అడాల్ఫు హెస్సు పెనామా కాలువ ప్రాంతమున అమెరికా సం॥ రా॥ విమాన నిర్వహణక శత్రుస్థానకాదళములో పనిచేయుచున్నాడు. రూడాల్ఫు సోదరుడు గుస్టావ్ 1920 సం॥లో అమెరికా సం॥ రా॥ లకు మరణించెను.

ఇండియాలో పత్రికలవ్యాఖ్యలు

లాహోరు, మే 13:—

ట్రిబ్యూనుపత్రిక యిట్లు వ్రాసెను:—

నాజీ ప్రభుత్వవర్గములోనే విభేదాలు ఏర్పడినవి. ఇటువంటి సందర్భంలో తాను జర్మనీలోఉంటే తన్ను హిట్లరు చంపివేస్తాడనే భయంతో హెస్సుకు కలిగి పారిపోయివచ్చాడు. హిట్లరు యిదివరకు 1938 సం॥లో స్వయంగా చాలామంది జర్మనుప్రముఖులను ఒక్కరాత్రిలో చంపివేసిన సంగతి హెస్సుకు జ్ఞాపకముంది. మొత్తంమీద హిట్లరుకు ఇది చాలామనస్సంతాపంకలిగించే దైపరీత్యమనుటకు సందేహములేదు.

పయోనీరు పత్రిక

నాజీపార్టీలో అద్భుతమైన క్రమశిక్షణ కట్టడి ఉన్నదనే గర్వం ఆపార్టీవారికి కలదు కాని హెస్సు పారిపోయిరావడం వారి కిప్పుడు మింగజాలని చేదు కషాయంగా ఉంది. హిట్లరుకు కుడిభుజంవంటివాడే హిట్లరును ద్వేషించివచ్చాడు.

నేషనలు హెరాల్డు

లక్నో, మే 13:—

జర్మనీనుండి పారిపోవలెనని గతమాసమే హెస్సు ప్రయత్నించినట్లున్నది ఆయన జాగ్రత్తగా ప్లాను వేసికొని పారిపోయి వచ్చాడు గాని, మతిభ్రష్టుడుకాడు.

లీడరు పత్రిక

అలహాబాదు, మే 13:—

హిట్లరుతో సరిపడక హెస్సు తన ప్రాణరక్షణార్థం పారిపోయిరావడం చూస్తే జర్మను ప్రభుత్వంలో చాలా కుట్లు పుట్టినదని తెలుస్తుంది.

సివిలు అండు మిలిటరీ గెజెట్టు

లాహోరు, మే మే 13:—

హెస్సును చంపవలెననే ప్రయత్నం జర్మనీలో జరుపుతూ ఉండడంవల్లనే అతడు ఇంగ్లాండుకు పారిపోయివచ్చాడు హిట్లరు అంటే హెస్సుకు రోతపుట్టింది.

హిట్లరు విజయపరంపరలతో జర్మను ప్రతాపమును ఉచ్చస్థితిలోకి తెచ్చిన యీ సమయంలో హిట్లరుయెడల నాజీపార్టీవారందరికి గౌరవభావం హెచ్చవలసిన యీసమయంలో హిట్లరుయొక్క కుడిభుజమైన హెర్ హెస్సు గారే యీరీతిగా హిట్లరును ద్వేషించిఇంగ్లాండుకు రావడం వింతగా ఉంది.

జర్మనీ ప్రతిష్ఠకుతీరని భంగము

నాజీపార్టీలో కలతలు

హెస్సుపరారీ విషయమై ప్రపంచాభిప్రాయము

వాషింగ్టన్, మే 13:—

రష్యా, రష్యా-జర్మనీ సంబంధముల విషయమై హిట్లరుకును, హెస్సుకును తగాదా వచ్చెనని యిచ్చట చాలమంది అధికారులు చెప్పుచున్నారు. హెస్సు విషయమై అధికారికత్యా నేమియు తెలుపబడలేదని నేడు ఉదయము కార్డెల్ హల్లుగారు ప్రకటించిరి.

నాజీ ప్రతిష్ఠకు భంగము

న్యూయార్కు, మే 13:—

బాల్కనులలో నాజీల విజయముల వలన జర్మనీకి కలిగిన ప్రతిష్ఠకంటె నసేకరెట్లు అప్రతిష్ఠ హెస్సు పరారీ వలన జర్మనీకి కలిగినదని వాషింగ్టనులో విదేశరాయబారవర్గములవారు తలచుచున్నారు. అని న్యూయార్కుటైమ్సు వాషింగ్టను విలేఖరి వ్రాయుచున్నాడు. జర్మనీలో నంతఃకలహము లేకపోయున్నవని తలచి, జర్మనీతో దాగుడుమూతలాడుచున్న రాజ్యములవారు వారితో చేరుటమానివేతురని విలేఖరి చెప్పుచున్నాడు.

హెస్ పరారీ యగుట జర్మను ప్రజల ఉత్సాహమును చాలవరకు తగ్గించునని న్యూయార్కు వార్తలు తెలుపుచున్నవి. హెస్ విషయమై జర్మనీలో వెలువడిన ప్రకటనలు బ్రిటిషు ప్రకటనలు జర్మనీలో సామాన్యులకు ధైర్యము కొలుపునవిగా లేవు 18 సంవత్సరములనుండి హెస్సు హిట్లరు కుడిభుజముగానుండి నాజీపార్టీకిని జర్మనీకిని చేసిన అపారసేవ జర్మను బ్రాడ్‌కాస్టులో తెలుపబడకుండుట గమనింపదగిన విషయమని ఒక వ్యాఖ్యాత బ్రాడ్‌కాస్టులో చెప్పెను.

మతిభ్రమణము మాట వాస్తవముకాదు

న్యూయార్కు, మే 13:—

హెస్సు మతిభ్రమణమువలన బాధపడుచుండెననియు, ప్రమాదవశమున హెస్సు విమానము కూలెననియు జర్మనులు గావించిన సూచన అసత్యమని బాల్టిమోరుసన్ పత్రిక వ్రాయుచున్నది. తమవారి చర్యలు యిట్టివి లేనప్పుడు నాజీలు వారిదివరకు నాశము చేయదలచిన దేశములోనికే పారిపోవుట యిప్పుడు గమనింపదగిన విషయము. ఇట్లుచేయుట బ్రిటిషువారివిషయమై యెక్కువైన వింటిమా? అని పత్రిక యడుగుచున్నది.

స్విట్జర్లాండులో అభిప్రాయము

జూరిచ్, మే 13:—

హెర్ హెస్ పరారీ చిత్తగించినట్లు యిచ్చట తలంపబడుచున్నది. నాజీలబ్రతిడి భరింపలేక హంగేరీ ప్రధాని కౌంటు టెలెకీ, గ్రీసు ప్రధాని కొరిజీజుగారలు ఆత్మహత్యగావించుకొన్న విషయము న్యూజూరిచర్ నాక్రిచ్టెన్ పత్రిక ఈసందర్భమున జ్ఞాపకముచేయుచున్నది.

నాజీలలో అంతః కలహములు

ఆస్ట్రేలియా ఆక్టింగ్ ప్రధాని ప్రకటన

సిడ్నీ, మే 13:—

నాగరికతతో సలుపుచున్న పోరులో జర్మనీ గెలువజాలకున్నదని నాజీపార్టీలో కొందరు గ్రహించుచున్నట్లు హెస్ పరారీ వలన స్పష్టమగుచున్నది అని నేడు ఆక్టింగ్ ప్రధాని ఫాడెనుగారు ప్రకటించిరి. ఆయన యిట్లు చెప్పెను: "జర్మను రేడియో చెప్పిన మాట నిజమే. హెస్సుకు ఈ రోగమిప్పుడు పుట్టలేదు. ఈ రోగము పుట్టి అనేక సంవత్సరములైనది. ఈ రోగము నాజీ తత్వమే. చరిత్రలో సంభవించిన ఉత్పాతము లన్నిటి వలన కలిగిన నష్టము కంటె 10 సంవత్సరములలో నాజీ తత్వమువలన ప్రపంచమున కెక్కువ ఉపద్రవము కలిగినది." యుద్ధము విషయమై హెస్సుగారి విధముగా తలచుచోమ్మనుకొనవలెను' అని హిట్లరు వాగ్దానములచే మోసపోయిన కోటానుకోట్ల నాజీలు ఆలోచించుకొను చుందురు. అని ఆక్టింగు ప్రధాని చెప్పెను.

నాజీ పార్టియను అభేద్యమగు నల్లరాతి గోడలో మొదటి పగులు పొడసూపినట్లు హెర్ హెస్ పరారీవలన సూచింపబడుచున్నది. అని నౌకాశాఖ మంత్రి హ్యూజస్‌గారు చెప్పిరి.

హెస్ విమానములో తుపాకిగుండ్లు

లండన్, మే 14:—

తాను స్కాట్లాండులో దిగిన మెసర్ స్మిట్ విమానములో మరియొక పెట్రోలు టాంకున్నదనుడాల్ఫు హెస్సుఅనుకొనెనని యిప్పుడు తెలియుచున్నది.

హెస్ విమానముయొక్క చాయాపటము చూడగా, విమానముయొక్క తోకలో తుపాకి గుండ్లున్నట్లు తెలియుచున్నది. ఇందుకు కారణమేమై యుండునాయని పలువురు ఊహించుచున్నారు. హెస్‌గారి విమానమును బ్రిటిష్ విమానములైనను యెదిరించియుండవలెను. లేదా అతడు ఇంగ్లండు రాకుండ చేయుటకు జర్మను ఫైటర్లు ప్రయత్నించియుండవలెను- అని ఊహింపబడుచున్నది.

ఇంక హత్యలు జరుగునా?

స్టాక్‌హోముకు తెలియవచ్చిన విషయములు

స్టాక్‌హోము, మే 13:—

బ్రిటిష్ అధికారులకు హెర్ హెస్ యేమి చెప్పనో తెలిసికొనుటకు బర్లినునందలి అధికారులు ఆరుద్దాగా నున్నారు. అని తటస్థ దేశ పత్రికలనుండి వచ్చినవార్తలు తెలుపుచున్నవి. హెస్సుబాధ్యతలు క్రమేపి తగ్గింపబడెనని అధికారులనుచున్నారు. హెస్ చరిత్ర ఒక విషాదాంత నాటకమువలె నున్నదని వారనుచున్నారు. ఆయన పారిపోవుటవలన దేశీయంగాగాని, అంతర్జాతీయముగా గాని ప్రాముఖ్యత మేమియులేదని జర్మను అధికారులనుచున్నారు. ఇకమీద ఊరీయుటలు జరుగవచ్చును. కాని కొందరిని చెరసాలలలో వేసి యూరకుండుచో ఈ ఉదంతమంతయు నాజీల కృత్రిమముగా కనబడును. వెళ్లిపోవుచు హెస్సు విడిచిపోయిన జాబు బహిరంగపరుపబడదని తలపబడుచున్నది కాని త్వరలో అధికారరీత్యా ప్రకటన వెలువడవచ్చును.

హెస్ భార్యా పిల్లలు జర్మనీలో నున్నారు

రోము, మే 13:—

హెస్ భార్యాపిల్లలు జర్మనీలో నున్నారు. అంకారాలో లేరు. అని బర్లిను నుండి వచ్చినవార్త తెలుపుచున్నవి.

నాజీపార్టీలో చీలికలు

ఆంగ్లపత్రికల అభిప్రాయములు

లండన్, మే 14:—

హెస్సు బ్రిటనుకు పారిపోయి వచ్చుట వలన ప్రపంచమంతటికి కలిగిన ఆశ్చర్యము ఉదయపు పత్రికలలో ప్రతిఫలింపజేయబడినది. ఈతడెందుకువచ్చెను అని ప్రపంచమంతయు వేయిప్రశ్నలనే పత్రిక లడుగుచున్నవి. ఆ ప్రశ్నకు ప్రత్యుత్తరము మొసంగ ప్రయత్నించుటలేదు. నాజీలలో ప్రథమగణ్యులగువారిలో అంతఃకలహములు పుట్టినవని పత్రికలు ఊహించుచున్నవి. హెస్సు వచ్చి వేయుటవలన జర్మను ప్రజల యభిప్రాయములలో నెంత గొప్పమార్పుకలిగినను, జర్మనుఅధికారవర్గమునందు గొప్ప చీలిక కలిగినట్లుమాత్రము తలపరాదని పత్రికలు వ్రాయుచున్నవి.

టైమ్సుపత్రిక

టైమ్సుపత్రిక యిట్లు వ్రాయుచున్నది:- పైవారిలో చీలికకలుగుటవలన పార్టీ అంతటియందును స్థితిగతులు అధ్వాన్నముగా నున్నవని అరసుకొందు. కాని యెంతహెచ్చరికతో వ్యవహరించు వారికైనను ఈలక్షణము ఉత్సాహము కలిగింపక మానదు. పార్టీ సభ్యులడుగు ప్రశ్నలకుజబాబుచెప్పి, వారిని సంతృప్తి పరచుటగాని, జర్మను ప్రజల ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగి వారి నోరు మూయుటగాని యికముందు సులభముకాదు. హఠాత్తుగా హెస్సు తిరుగుబాటు చేయుటవలన ఒక విషయము స్పష్టమగుచున్నది అదియేదన, హిట్లరు బలవంతముగా తమ నెత్తిపైబెట్టిన కార్యము యెంత అవమానకరమైనదో గ్రహించిన జర్మనుల పక్షమున హెస్సు మాట్లాడుచున్నట్లు స్పష్టముగుచున్నది. పశుబలమువలన ప్రపంచము నంతటిని జయించుటకు హిట్లరు పూనుకొన్న కార్యము ఫలప్రదము కాదని తలచు జర్మనుల సందేహము లిప్పుడు హెస్సుగారుచేసిన పనివలన గ్రువమగును. జర్మనుల ఐకమత్యము చెడుటకిది మొదటి చిహ్నమని యుద్ధచరిత్ర వ్రాయు సమయమున చరిత్రకారులు దీనిని పేర్కొనగలరు. హిట్లరుపై నమ్మకము పూర్తిగా చెడుటకు గూడ యిది చిహ్నమని చరిత్రకారులు వ్రాయగలరు. తనతోటివాడు తిరుగబడుటవలన తనకు, తనపార్టీకి, తన కార్యపద్ధతులకు భంగమైన ప్రతిష్ఠను తిరిగి నెలకొల్పుటకు హిట్లరేదో యుద్ధను ప్రారంభించి జయము పొందజూడ వచ్చును. అని హెస్సు వ్రాయుచున్నది.

డెయిలీ టెలిగ్రాఫు

జర్మనీలో చీలిక యేర్పడినదనియు, కాలక్రమేణ అది పెరుగుననియు హెస్ మనదేశము వచ్చుటవలననిశ్చయమైనదిజర్మనీ వారు పూనుకొన్నకార్యము అపజయము పొందినట్లు హెస్సు చేసినఊహ సరియైనదని అనేకమంది జర్మనులు యిప్పుడేగ్రహింతురు. కాలము గడచినకొలది యిట్లు తలచువారి సంఖ్య హెచ్చును అని డెయిలీ టెలిగ్రాఫు పత్రిక వ్రాయుచున్నది.

డెయిలీ మెయిలు

జర్మనీకి జయము సంప్రాప్తమగు నవకాశము లేదని హెస్‌గారికి తెలిసియుండవలెను. ఇట్లు కానిచో, 'ఓడిపోయిన ఇంగ్లండుకు' అతడెన్నడు వచ్చియుండెడివాడు కాడు. అని డెయిలీమెయిలు వ్రాయుచున్నది.



గడియారము మోటుగా ఉపయోగించువారికి తయారుచేయబడినది

గడియారము డయల్‌మీద "శాండో" అనుపేరును చూడుడు. అప్పుడు బలిష్టముగా పూర్తిచేయబడినకేసు లోపలియంత్రమును ప్రవీణులగు స్విస్‌పనివారలచే సరియైనకాలమును చూపునట్లు తయారుచేయబడినదని మీరే తెలుసుకొనగలరు. ఎంత మోటుగా వాడినప్పటికి చెక్కుచెదరదు. గడియారమును మోటుగా వుపయోగించువారికి "శాండో" తప్ప వేరొకటి లేదు. ఎన్నియో ఖరీదైన గడియారములు చెడిపోయినవారివద్ద సైతము "శాండో" పనిచేయును. మీరు గడియారమును కొనునప్పుడు "శాండో"ను కొనుడు.

శాండో గడియారములు

See the complete range at FAVRE-LEUBA AND COMPANY LTD

బొంబాయి ★ కలకత్తా ★ రంగూన్

ఫేవర్‌లూబాలో మరమ్మతులు స్విస్‌ప్రవీణుల తనిఖీక్రింద చేయబడును.

10½" స్క్వేర్ 3051 రోల్డుగోల్డు రు 42
3057 18 క్యా॥ రు 116
8¾/12" అడ్జాంక్యాలక్ 3121 రోల్డుగోల్డు 42
3122 డ్యూ-సెబుల్ (రోల్డుగోల్డు ఫ్రంటు, స్టెర్లింగ్ బ్యాక్) రు 36
3123 స్టెర్లింగ్ రు 36
ఇ "న్యూ-కిన" 3110 స్టెర్లింగ్ కేండి రు 40
3111 రోల్డుగోల్డు రు 54
3115 9 క్యా॥ రు 92

రా॥ బ॥ కె. సీతారామయ్యగారు

మదరాసు ప్రావిన్షియలుబ్యాంకు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.



త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.

చర్మవ్యాధులను రూపుమాపుడు

ఐ. యం. యస్.

సిఫిలోసన్

సేవించిన

ఎల్విగ్రమయిన చర్మవ్యాధులనైనను నివారించునని మేము గ్యారంటీ చేయుదుము. సర్వసవాయిలకు, మూలవ్యాధులకు, కొన్నిస్థితులలో కష్టముకు విరివిగా నుపయోగింపబడుచున్నది.

వివరములకు:—ఇండియన్ మెడిసిన్ సిండికేట్, మధుర.

ఆయుర్వేద శాస్త్రముప్రకారం తయారుచేయబడిన అరిష్టములు, ఆసవములకు సుప్రసిద్ధ ఔషధశాల.

ఇటలీ ఖైదీలు

క్రొత్తజట్టు బొంబాయిలో దిగుట

బొంబాయి, మే 14:—

ఆఫ్రికా యుద్ధమునందు వివిధ రంగములలో ఖైదు చేయబడిన ఇటలీ సైనికోద్యోగులు, సైనికులు మొత్తము 450మంది నేడు బొంబాయి రేవులో దిగిరి. వారిలో యిద్దరు జనరల్సు, ఒకడుఅడ్మిరలు. కొందరు యింకను తమ గౌరవచిహ్నములను రంగుల బాజీలు ధరించియున్నారు. గత అక్టోబరియా యుద్ధములో గొప్ప బిరుదులు బడసినవారు, విమానాలు సబుమెరైనులు నడపినవారు గూడ వీరిలో గలరు.

వారు జెయిలుకి పోకమునుపు విలేఖరి సందర్శింపగ, ఒక జనరలు, ప్రయాణంలో తమను చాల గౌరవంగా చూచిరని తెలిపెను.

సింధులో సమష్టి నియోజకవర్గాలు

ముస్లిములు కూడా అంగీకరించుట

కరాచీ, మే 13:—

సింధులో సుక్కూరు మ్యునిసిపలు సంఘ సభ్యులను సమష్టి నియోజకవర్గంవారే యెన్నుకోవలెనని దొరతనంవారు నిశ్చయించినందున అభ్యర్థులుగా నిలిచిన ముస్లిములు కొందరు తమ అభ్యర్థిత్వము నిదివరకు వదులుకున్నారు. ఇప్పుడు వారి అభిప్రాయాలు మారాయి. వారిప్పుడు మళ్లీ నామినేషను పేపరులను దాఖలుచేశారు. తామిదివరకు వాటిని రద్దుచేసినందుకు క్షమాపణ తెలిపారు. వాటిని అంగీకరించవలెనని కోరారు.

నైజాం ప్రభుత్వ ఋణము

దక్కనుహైదరాబాదు, మే 13:—

నైజాం దొరతనంవారిప్పుడు 100కి సాలుకు 3 రూపాయిల వడ్డీమీద బదులు పుచ్చుకుంటున్నారు. 1961 ఆగస్టు 8వ తేదీని అసలు మొత్తమును పూర్తిగా యిస్తారు. ఇప్పుడు 99-8-0 యిచ్చినవారికి ఆ తేదీవరకు సాలుకు 100కి 3 చొప్పున వడ్డీ యిస్తారు. ఆ తేదీని 100 రూపాయలు పూర్తిగా యిచ్చేస్తారు. 7-7-1941 మొదలు 6-8-1941వ తేదీలోగా బదులియ్యగోరేవారు దొరతనానికి నగదుగాగాని, పాత బదులు పత్రాలరూపంగాగాని చెల్లించవలెను. నైజాంనాణాలను యియ్యవలెను. అని లేకపోతే బ్రిటిషు యిండియా నాణాలను రూపాయిలను కూడా యియ్యవచ్చును. 100 కి బ్రిటిషు రూపాయలు 116-10-8 నైజాం రూపాయిలకు సమానంగా అంగీకరించబడును. 6-8-1941 వ తేదీలను కోటిరూపాయలు నగదు లభించినట్లయితే అటు తరువాత నగదు పూనాకు కోరు 100 కి 6 వడ్డీ 1352 వ ఫసలీ ఋణపత్రాలను, 1351/61 ఫసలీ ఋణపత్రాలను, 100 కి 5 వడ్డీ 1352/62 ఫసలీ ఋణపత్రాలను బదులు మొత్తంకింద పుచ్చుకుంటారు అని నైజాం దొరతనంవారు ప్రకటించారు.

(అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.